www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 247 సోమవారం, జూన్ 01, 2026 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

# తీవ్ర విషాదం..

## - మంజీరా నదిలో మునిగి బావ, బావమరిది మృతి



**హైదరాబాద్ మే 31:** నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండలంలో ఆదివారం ఉదయం ఒక తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ప్రమాదవశాత్తు మంజీరా నదిలో మునిగి బావ, బావమరిది ఇద్దరూ ప్రాణాలు కోల్పోయారు. మండల కేంద్రానికి చెందిన గంగొండ (43), ఆయన బావ అయిన రెంజల్ మండలం బోర్గం గ్రామానికి చెందిన గంగారం (50), గంగొండ చిన్న కుమారుడు సంతోష్‌తో మిగతా2లో...

# తుంగభద్ర తీరం.. కన్నీటి సంద్రం

**బాలుడిని రక్షించబోయి ప్రవాహంలో నలుగురు గల్లంతు**
**నదిలో గాలింపు.. మరో నాలుగు మృతదేహాలు వెలికితీత**
**ఎమ్మిగనూర్ దవాఖానలో మృతదేహాలకు పోస్టుమార్టం పూర్తి**
**భౌతికకాయాలు కుటుంబసభ్యులకు అప్పగింత**



**అయిజ,మే 31:** ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూల్ జిల్లా మంత్రాలయంలో సత్యనారాయణస్వామి వ్రతానికి వచ్చి సమీపంలోని తుంగభద్రా నదిలో స్నానానికి వెళ్లి ఐదుగురు గల్లంతయిన ఘటన శనివారం చోటుచేసుకొన్నది. ఐదేళ్ల బాలుడిని రక్షించబోయి నదీ ప్రవాహంలో మరో నలుగురు మిగతా2లో...



# రాష్ట్ర రాజకీయాలు, పార్టీ తీరు తెన్నులపై చర్చ

## - ఖర్గేతో సీఎం రేవంత్, కాంగ్రెస్ నేతల భేటీ

**హైదరాబాద్, మే 31:** రాష్ట్రంలో పాలన ఎలా సాగుతుందని కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరా తీశారు. హైదరాబాద్ మీదుగా గుల్బర్గా వెళ్తూ .. శంషాబాద్ విమానాశ్రయానికి వచ్చిన ఖర్గే రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కలిశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీహరి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మిగతా2లో...

# జావీద్ కుటుంబానికి అండగా ఉంటాం

**సంతాప సభలో మంత్రులు తుమ్మల, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, అజహరుద్దీన్,**
**పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, ఎంపీ రఘురాం రెడ్డి**



**ఖమ్మం, మే 31:** కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్ జావీద్ అందించిన సేవలు ఎప్పటికీ మర్చిపోలేమని మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, ఎంపీ రఘురాం రెడ్డి అన్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన ఖమ్మం నగర కమిటీ మాజీ అధ్యక్షులు మహమ్మద్ జావీద్ సంతాప సభను ఖమ్మం వైఎస్సార్ నగర్ సమీపంలోని రెడ్ హిల్స్ లోని జావీద్ స్వగృహంలో నిర్వహించారు. ఈ సభకు వారంతా హాజరై నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. రాజకీయాల్లో నైతిక విలువలు పాటించిన మిగతా2లో...




# అది రైతుల మెడకు ఉరిపెట్టే డిస్కం : కేటీఆర్

**హైదరాబాద్ , మే 31:** రైతు డిస్కం పేరుతో సిఎం రేవంత్‌రెడ్డి కొత్త నాటకం ఆడుతున్నారని, అది రైతుల మెడకు ఉరిపెట్టే డిస్కం అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఆదివారం జరిగిన సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గ బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఆయన మాట్లాడారు. రేవంత్‌రెడ్డి గతంలో సాగుకు రోజుకు 3 గంటల మిగతా2లో...

# చాంపియన్ వన్స్‌మోర్

**● వరుసగా రెండో టైటిల్ సొంతం ● ఫైనల్లో గుజరాత్‌పై ఘనవిజయం ● అదరగొట్టిన విరాట్ కోహ్లీ**



2లో



అహో.. బెంగళూరు. సుదీర్ఘ నిరీక్షణకు తెర దించి గతేడాది తొలి ఐపీఎల్ కప్‌ను ముద్దాడిన రాయల్ చాలెంజర్స్ బెంగళూరు నుంచి మరో అ'ద్వితీయ' షో. గుజరాత్ టైటాన్స్‌తో ఫైనల్‌కు ముందు సమవుజ్జీల పోరుగా భావించినా.. తాము బరిలోకి దిగితే వార్ వన్‌సైడే అని రజత్ సేన నిరూపించింది. ఆర్‌సీబీ బౌలర్ల ధాటికి అతికష్టంగా 150 పరుగులు దాటిన టైటాన్స్‌కు ఫలితమేంటో ముందే తెలిసొచ్చింది. అనంతరం ఛేజింగ్ రారాజు విరాట్ కోహ్లీ అజేయ హాఫ్ సెంచరీతో కడదాకా నిలిచి, బెంగళూరు వరుసగా రెండోసారీ కప్‌ను ముద్దాడేలా చేశాడు. అటు బెంగళూరు ఫ్యాన్స్ 'ఈ సాలనూ కప్ నమ్దే' అంటూ విజయ సంబరాలతో మైమరిచి పోయారు. ఇక క్వాలిఫయర్2లో చూపిన పోరాట పటిమను సొంత గడ్డపై పునరావృతం చేయలేక గిల్ సేన నిరాశలో మునిగింది.



# బస్ డిపో పనులను వేగవంతం చేసి త్వరలోనే ప్రారంభిస్తాం

**● ఉచిత బస్సు ప్రయాణంతో గ్రామీణ ప్రాంతాల్లో బస్సులకు డిమాండ్ ● ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది : మంత్రి పొన్నం ప్రభాకర్ ● మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి పెద్దపల్లి బస్‌డిపో స్థల పరిశీలన**

**పెద్దపల్లి,మన జనప్రగతి మే 31:** పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయనున్న ఆర్టీసీ బస్ డిపో పనులను వేగవంతం చేసి త్వరలోనే ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రతిపాదిత బస్‌డిపో మిగతా2లో...

# సంక్షేమంలో సింగరేణి సరికొత్త అధ్యాయం

**కార్మిక కుటుంబాలకు రక్షణ కవచం రూ. కోటి ప్రమాద బీమా**
**సహజ మరణానికి రూ.10 నుంచి రూ.15 లక్షలు**
**ఇప్పటి వరకు 45 కుటుంబాలకు రూ.41 కోట్ల సొమ్ము చెల్లింపు**




**హైదరాబాద్ , మే 31:** సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెట్ (ఎస్‌సీసీఎల్) కార్మికుల సంక్షేమం కోసం ప్రమాద బీమా పథకాలను అమలు చేస్తోంది. కార్మికులు ప్రమాదవశాత్తూ మరణిస్తే వారి కుటుంబాలకు రూ. 1.25 కోట్ల వరకు బీమా అందుతోంది. అలాగే సహజ మరణం పొందిన కార్మికుల కుటుంబాలకు ఎలాంటి ప్రీమియం లేకుండా రూ.10 నుంచి రూ.15 లక్షల ఉచిత బీమాను కూడా కల్పిస్తున్నారు. ఈ సదుపాయం కోసం కార్మికులు ఎలాంటి ప్రీమియం చెల్లించాల్సిన అవసరం లేదు. కాంట్రాక్ట్ ఉద్యోగులు, వారి కుటుంబాలకు సైతం రూ. 30 లక్షల ఉచిత ప్రమాద బీమా సౌకర్యాన్ని సంస్థ అమలు చేస్తోం ది. ప్రమాదాల వల్ల కుటుంబ మిగతా2లో...

# టార్గెట్ తెలంగాణ!

**2029 అసెంబ్లీ ఎన్నికల కోసం పార్టీల కసరత్తు**
**టీడీపీ, జనసేనకు రాష్ట్రంలో చోటు కల్పించేందుకు బీజేపీ యత్నం**
**టీడీపీ కేడర్ తనవెంటే ఉండేలా సీఎం రేవంత్‌రెడ్డి వ్యూహాలు**
**దానిలో భాగమే అమీర్‌పేటలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ**
**రేపు హైదరాబాద్‌లో పవన్‌కళ్యాణ్ జనసాదక్ సమ్మేళనం**
**జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో పోటీకోసం సన్నద్ధం**




**హైదరాబాద్ మే 31:**రాష్ట్రంలో 2029 ఎన్నికల కోసం రాజకీయ వ్యూహాలు ఇప్పటి నుంచే ప్రారంభమయ్యాయి. తెలంగాణలో వచ్చే ఎన్నికల్లో ఎలాగైనా అధికారంలోకి రావాలని బీజేపీ తీవ్రంగానే ప్రయత్నాలు ప్రారంభించింది. అయితే ఒంటరిగా తాము అధికారంలోకి రాలేమనే విషయం ఆపార్టీ అధినేతలకు స్పష్టంగా తెలుసు. పొరుగు రాష్ట్రం మిగతా2లో...




2లో

# అమెరికాతో రాజీ పడే ప్రసక్తే లేదు

**● ఇరాన్ స్పష్టీకరణ ● ప్రముఖ మేథోసంస్థ ఐసీడబ్ల్యూ సీటీపీ వెల్లడి ● ఒప్పందానికి చేరువగా ఉన్నాం.. చర్చలు విఫలమైతే సైనిక చర్య తప్పదు : ట్రంప్**

## చాంపియన్ వన్స్‌మోర్

**అహ్మదాబాద్ మే 31:** ఐపీఎల్-19వ సీజన్‌లోనూ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు విజేతగా నిలిచింది. ఆదివారం గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన ఏకపక్ష ఫైనల్లో ఆర్‌సీబీ 5 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. విరాట్ కోహ్లీ (42 బంతుల్లో 9 ఫోర్లు, 3 సిక్సర్లతో 75 నాటౌట్) అజేయ హాఫ్ సెంచరీతో ఆకట్టుకున్నాడు. ఆర్‌సీబీకిది వరుసగా రెండో టైటిల్ కాగా.. అటు 2022లో తొలిసారి విజేతగా నిలిచిన గుజరాత్ ఫైనల్లో ఓడడం ఇది రెండోసారి. ఆదివారం జరిగిన ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్ 20 ఓవర్లలో 8 వికెట్లకు 155 పరుగులు చేసింది. సుందర్ (37 బంతుల్లో 5 ఫోర్లతో 50 నాటౌట్), నిశాంత్ (18 బంతుల్లో 3 ఫోర్లతో 20), బట్లర్ (23 బంతుల్లో 1 ఫోర్‌తో 19) మాత్రమే రాణించారు. రసిఖ్‌కు మూడు.. భువనేశ్వర్, హాజెల్‌వుడ్‌లకు రెండేసి వికెట్లు దక్కాయి. ఆ తర్వాత ఛేదనలో బెంగళూరు 18 ఓవర్లలో 5 వికెట్లకు 161 పరుగులు చేసి గెలిచింది. వెంకటేశ్ అయ్యర్ (16 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సర్లతో 32), దేవిడ్ (17 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్‌తో 24) వేగం చూపారు. రషీద్‌కు రెండు వికెట్లు దక్కాయి. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా విరాట్ కోహ్లీ, 'ప్లేయర్ ఆఫ్ ద టోర్నీ'గా వైభవ్ సూర్యవంశీ నిలిచారు.

## సంక్షేమంలో సింగరేణి సరికొత్త అధ్యాయం

(మొదటి పేజీ తరువాయి)

పెద్దను కోల్పోయి ఆర్థికంగా కుంగిపోయి ఛిన్నాభిన్నం అయ్యే పరిస్థితుల్లో చిక్కుకున్న జీవితాలకు సంస్థ అందిస్తున్న బీమా భరోసాగా నిలుస్తోంది. 2024లో ప్రారంభమైన ఈ పథకం నేడు దేశవ్యాప్తంగా బీమా రంగంలో ఒక విప్లవాత్మక చేయూతగా మారింది. **పలు బ్యాంకులతో ఒప్పందం** కార్మికుల ప్రమాద బీమా అమలుకు సింగరేణి సంస్థ పలు బ్యాంకులతో ఒప్పందం చేసుకుంది. కార్పొరేట్ శాలరీ అకౌంట్స్ కలిగి ఉన్న కార్మికులకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకులు ప్రమాద బీమా పథకం కింద 1.25 కోట్ల రూపాయలను చెల్లించడానికి సింగరేణితో ఒప్పందం చేసుకొని అమలు చేస్తున్నాయి. సంస్థలో పనిచేస్తున్న 40,275 మంది ఉద్యోగులకు ఈ బీమా వర్తిస్తోంది. సింగరేణి ఉద్యోగులు వ్యక్తిగతంగా పలు ప్రమాద బీమా పథకాలలో సభ్యులుగా ఉన్నప్పటికీ ఆ పథకాల కింద నిబంధనల ప్రకారం ఎంతో కొంత సొమ్మును ఇన్సూరెన్స్ కింద చెల్లిస్తున్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో సింగరేణిలో పలు బ్యాంకులు అమలు జరుపుతున్న ప్రమాద బీమా పథకానికి ఎవరూ ఒక్క రూపాయి కూడా చెల్లించాల్సిన అవసరం లేకుండా ఒప్పందం జరిగింది. దీనిపై కార్మికులు, కార్మిక సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. **బాధిత కుటుంబాలకు ఆర్థిక భరోసా..** సింగరేణి ఉద్యోగులు ఎవరైనా అనుకోని ప్రమాదాల లో మృతి చెంది నప్పుడు వారి కుటుం బాలు తీవ్రమైన మానసిక వేదనతో పాటు, ఆర్థిక ఇబ్బందు లను కూడా ఎదుర్కో వాల్సి వస్తుంది. ఇటువంటి సమయంలో ప్రమాద బీమా పథకం వారికి అండగా ఉంటోంది. ఉచిత ప్రమాద బీమా పథకం కింద రెండేండ్ల కాలంలో వివిధ ప్రమాదాల్లో మృతి చెందిన సింగరేణి ఉద్యోగుల కుటుంబాలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 32 మందికి రూ.28 కోట్లు చెల్లించడం జరిగింది. అలాగే యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండి యా 13 మందికి రూ.13 కోట్లను చెల్లించడం జరిగింది. సాధారణం గా ఇటువంటి బీమా పథకంలో చేరాలంటే ప్రీమియం అమౌంట్ గా ఎంతో కొంత చెల్లించాల్సి ఉంటుంది. కొన్ని సందర్భాల్లో పని చేస్తున్న ప్రదేశాలు, వయస్సును బట్టి పెద్ద మొత్తంలో ప్రీమియం కూడా చెల్లించాల్సి ఉంటుంది. కానీ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చొరవ ఫలితంగా ఎటువంటి ప్రీమియం చెల్లింపు లేకుండానే ఉచితంగా ఈ 10 లక్షల రూపాయల సహజ మరణ బీమా పథకాన్ని కూడా బ్యాంకులు అమలు జరుపుతున్నాయి. పొరుగు సేవల సిబ్బందికీ రూ.40 లక్షల ప్రమాద బీమా అంద జేస్తున్నారు. సింగరేణిలో దాదాపు 30 వేల మంది పొరుగు సేవల సిబ్బంది పనిచేస్తు న్నారు. అలాగే విశ్రాంత సింగరేణి ఉద్యోగు లకూ కూడా ఉచిత ప్రమాద బీమా అందిస్తున్నారు. **రెండు కుటుంబాలకు చెక్కుల అందజేత** ప్రమాదంలో మృతి చెందిన సింగరేణికి చెందిన రెండు కుటుంబాలకు ఉచిత ప్రమాద బీమా పథకం కింద రూ.1.25 కోట్ల చెక్కులను ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అదివారం అందజేశారు. కారుణ్య నియామకం ద్వారా ఉద్యోగంలో చేరిన 18 నెలలకే రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సంతోష్, అలాగే ప్రమాద వశాత్తు మృతి చెందిన రంజిత్ కుమార్ కుటుంబాలు లబ్ది పొందాయి. సంపాదించే ఇంటి పెద్దలు మరణించడంతో దిక్కులేని స్థితిలో ఉన్న తమకు సంస్థ ప్రారంభించిన ఉచిత బీమా ఎంతగానో ఉపయోగ పడిందని వారు పేర్కొన్నారు.

## బస్ డిపో పనులను వేగవంతం చేసి త్వరలోనే ప్రారంభిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

స్థలాన్ని ఐటీ, పరిశ్రమలు శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్ విజయరమణారావుతో కలిసి ఆదివారం మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ విజయరమణారావు, సీనియర్ మంత్రి శ్రీధర్‌బాబు విజ్ఞప్తి మేరకు ముఖ్యమంత్రి పెద్దపల్లికి ఆర్టీసీ బస్ డిపోను మంజూరు చేశారని తెలిపారు. బస్ డిపో పనులు కొంత ఆలస్యమైనప్పటికీ ప్రస్తుతం వాటిని వేగవంతం చేసి త్వరలో ప్రారంభించేందుకు చర్యలు చేపట్టామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాలకు బస్సు కనెక్టివిటీని మరింత మెరుగుపరిచే దిశగా చర్యలు తీసుకుంటున్నామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం అమల్లోకి వచ్చిన తర్వాత గ్రామాలకు ఆర్టీసీ బస్సులు నడపాలనే డిమాండ్ పెరిగిందని అన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా కొత్త ఆర్టీసీ బస్సుల కొనుగోలు ప్రక్రియ కూడా కొనసాగుతోందని తెలిపారు. ప్రజా రవాణా వ్యవస్థలో ఆర్టీసనె మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఆర్టీసీ కార్మికులకు సంబంధించిన అన్ని సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. కార్మికులకు ఉన్న అపోహలను తొలగించుకోవాలని సూచించారు. ఉప ముఖ్యమంత్రి నాయకత్వంలో ఐదుగురు మంత్రులు, సీనియర్ అధికారులు, 40 మంది ఆర్టీసీ ప్రతినిధులతో చర్చలు జరిపి కార్మికులకు 11 శాతం పీఆర్సీ మంజూరు చేసినట్టు తెలిపారు. ఆర్టీసీ గుర్తింపు కార్మిక సంఘ ఎన్నికలు త్వరలో నిర్వహించనున్నామని, ఎన్నికైన ప్రతినిధులతో చర్చించి భవిష్యత్తులో ఆర్టీసీ విలీన ప్రక్రియను చేపట్టనున్నట్టు స్పష్టం చేశారు. విలీన ప్రక్రియలో ఎలాంటి వివాదాలు, అడ్డంకులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని కార్మికులు అనవసర ఆందోళన చెందొద్దని తెలిపారు.

## అమెరికాతో రాజీ పడే ప్రసక్తే లేదు




**టెహ్రాన్/వాషింగ్టన్ మే 31:** శాంతి ఒప్పందానికి ముందు ఎంఓయూ (అవగాహనా ఒప్పందం) కుదుర్చుకునేందు కు ఇరాన్, అమెరికా తీవ్రంగా కృషి చేస్తున్నాయి. అయితే ఎంఓయూను ఖరారు చేయడానికే చాలా కాలం పడుతోంది. దీనికి కారణం దానిలోని ప్రతి పదాన్ని విశ్లేషించి, చర్చించాల్సి వస్తోంది. ఒక అంశానికి, మరో అంశానికి మధ్య ఉన్న సంబంధాన్ని నిశితంగా పరిశీలి స్తున్నారు. ఉదాహరణకు ఎంఓయూ కుదిరిన తర్వాత 60 రోజులలోగా తుది ఒప్పందం కుదుర్చుకోవాలని నిర్ణయించారు. అయితే ఈ 60 రోజుల ప్రక్రియను వారాల తరబడి కొనసాగుతున్న కాల్పుల విరమ ణకు పొడిగింపుగా భావిస్తారా లేదా శత్రుత్వానికి ముగింపుగా భావిస్తారా అనేది తెలియడం లేదు. ఎంఓయూను కేవలం ఒకే పేజీలో పొందుపరిచారు. దీనిలో దాదాపు డజను అంశాలు మాత్రమే ఉన్నాయి. అయినప్పటికీ అది అంత తేలికగా తేలే విషయంగా కన్పించడం లేదు. **ట్రంప్ తాజా డిమాండ్లతో పరిస్థితి జటిలం** 'వారు ఏయే అంశాలపై చర్చకు సిద్ధంగా ఉన్నారో, తొలి దశలో ఏ మేరకు రాయితీలు ఇవ్వడానికి సుము ఖంగా ఉన్నారో స్పష్టంగా తెలియాల్సి ఉంది. అప్పుడే దౌత్య పరి ష్కారం సాధ్యపడుతుంది' అని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో ఇటీవల చెప్పారు. ప్రస్తుతం అమలులో ఉన్న కాల్పుల విరమణను దీర్ఘకాలిక పరిష్కారంగా మార్చే విష యంపై ఇరుపక్షాలు తాత్కాలికంగా ఒప్పందానికి వచ్చాయని అమెరికా అధికారులు తెలిపారు. అయితే రెండు రోజుల క్రితం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనేక డిమాండ్లను తెర పైకి తీసుకురావడంతో పరిస్థితి జటిలంగా మారింది. హోర్ముజ్ జలసంధిని తెరవాలని, ఇరాన్ తన అణు కార్యక్రమాన్ని నిలిపివేయాలని ఆయన కోరుతున్నారు. దీనికి ఇరాన్‌లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. విదేశాలలో స్తంభింపజే సిన తన ఆస్తులను తక్షణమే విడుదల చేయాలని ఇరాన్ పట్టుబడుతుండగా ట్రంప్ దానిపై పెదవి విప్పడం లేదు. అమెరికా డిమాండ్లు వాస్తవానికి అభ్యర్థనలేనని ఇరాన్ విదేశాంగ ప్రతినిధి ఇస్మాయిల్ బాఘై వ్యాఖ్యానించారు. ఏదేమైనా ఎంఓయూపై చర్చలు మాత్రం ఇంకా పురోగతిలోనే ఉన్నాయని తెలుస్తోంది. **హోర్ముజ్‌పై...** హోర్ముజ్ జలసంధిలో మూడు నెలలుగా వాణిజ్య నౌకల రాకపోకలు స్తంభించిపోవడంతో ముడి చమురు, నిత్యావసరాల ధరలు పెరిగిపోయాయి. ఈ నేపథ్యంలో ముందుగా నౌకాయానంపై ఒప్పందానికి రావాలని ఇరు పక్షాలు భావిస్తున్నాయి. జలసంధిని వెంటనే తెరవాలని, ఎలాంటి సుంకాలు-నియంత్రణలు లేకుండా నౌకాయానాన్ని అనుమతించాలని ట్రంప్ డిమాండ్ చేస్తున్నారు. జలసంధిలో అమర్చిన మందుపాతరలను తొలగించాల్సిన బాధ్యత ఇరాన్‌దేనని కూడా ఆయన అంటున్నారు. అదే సమయంలో ఇరాన్ ఓడరేవుల దిగ్బంధాన్ని ఎత్తివేస్తామని చెప్పారు. అయితే ఒమన్‌తో కలిసి అంతర్జాతీయ జలమార్గం మీదుగా నౌకల రాకపోకలను పర్యవేక్షించే హక్కు తనకు ఉన్నదని ఇరాన్ అంటోంది. హోర్ముజ్‌లో ఒమన్ ప్రమేయాన్ని వ్యతిరేకించడంతో పాటు దానికి ట్రంప్ హెచ్చరికలు కూడా జారీ చేస్తున్నారు. హోర్ముజ్‌లో ఇరాన్ నియంత్రణలు, ఏర్పాట్లు స్వభావరీత్యా శాశ్వతమైననవి, అవి తాత్కాలికమైనవేమీ కావని పార్లమెంటుకు చెందిన జాతీయ భద్రతా కమిషన్ అధిపతి ఇబ్రహిం అజిజి స్పష్టం చేశారు. **హోర్ముజ్‌ను తెరిస్తేనే ఆర్థిక డిమాండ్ల పరిష్కారం** విదేశాలలోని బ్యాంకులలో ఉన్న అనేక బిలియన్ డాలర్ల ఇరాన్ ఆస్తులను అమెరికా స్తంభింపజేసిందని, వాటిని వెంటనే విడుదల చేయాలని టెహ్రాన్ డిమాండ్ చేస్తోంది. అయితే హోర్ముజ్‌ను ఇరాన్ తిరిగి తెరిచినప్పుడే ఇది జరుగుతుందని అమెరికా సీనియర్ అధికారి ఒకరు చెప్పారు. 'తదుపరి నోటీసు జారీ అయ్యే వరకూ నగదు బదిలీ జరగదు' అని ట్రంప్ కూడా తెలిపారు. ఎంఓయూకు రెండు దేశాలు అంగీకరిస్తే 24 బిలియన్ డాలర్ల విలువ కలిగిన ఇరాన్ ఆస్తులను అమెరికా విడుదల చేయాల్సి ఉంటుంది. తుది ఒప్పందం కుదిరిన తర్వాత ఇరాన్ పునర్నిర్మాణానికి అవసరమైన పెట్టుబడి నిధిపై కూడా చర్చలు జరుగు తున్నాయి. అమెరికా, ఇజ్రాయిల్ దాడుల కారణంగా 270 బిలియన్ డాలర్ల మేర నష్టం జరిగిందని ఇరాన్ అధికారులు అంచనా వేశారు. కాగా హోర్ముజ్‌ను తిరిగి తెరిచినప్పుడే ఇరాన్‌పై విధించిన ఆంక్షల ఎత్తివేత జరుగుతుందని కూడా అమెరికా చెబుతోంది. తద్వారా టెహ్రాన్ ఆర్థిక డిమాండ్లను హోర్ముజ్‌తో ముడిపెట్టేందుకు అమెరికా ప్రయత్నిస్తోంది. **లెబనాన్‌పై...** ఇరాన్‘అమెరికా మధ్య జరుగుతున్న చర్చలలో లెబనాన్ అంశం కూడా ముందుకు వస్తోంది. లెబనాన్‌పై ఇజ్రాయిల్ చేస్తున్న దాడులు సహా అన్ని వైపుల నుంచి యుద్ధం ఆగిపోవాల్సిందేనని ఇరాన్ పట్టుబడుతోంది. అయితే ఇజ్రాయిల్ దళాలు మాత్రం దక్షిణ లెబనాన్‌లోకి చొచ్చుకుపోతూ విధ్వంసాన్ని సృష్టిస్తున్నాయి. అదే సమయంలో హిజ్బొల్లా కూడా ఇజ్రాయిల్ దళాలపై రాకెట్లు, డ్రోన్ల ప్రయోగిస్తోంది.

## తీవ్ర విషాదం..

(మొదటి పేజీ తరువాయి)

కలిసి ఆదివారం ఉదయం గొర్రెలను కడిగేందుకు మంజీరా నదికి వెళ్లారు. అక్కడ నదిలో గొర్రెలను శుభ్రం చేస్తున్న సమయంలో గంగారం ప్రమాదవశాత్తు లోతులోకి వెళ్లి నీటిలో మునిగిపోయారు. గమనించిన గంగొండ తన బావను కాపాడేందుకు తక్షణమే రంగంలోకి దిగి ప్రయత్నించినప్పటికీ, దురదృష్టవశాత్తు ఆయన కూడా నీట మునిగి మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలికి చేరుకుని మృతదేహాలను వెలికితీశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు. ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు వ్యక్తులు మరణించడంతో గ్రామంలో తీవ్ర శోకసంద్రం నెలకొంది.

## తుంగభద్ర తీరం.. కన్నీటి సంద్రం

(మొదటి పేజీ తరువాయి)

కొట్టుకుపోగా, ఒకరు సురక్షితంగా బయటపడ్డారు. శనివారం ధనుశ్ మృతదేహం లభ్యంకాగా, ఆదివారం ఏపీ ఎన్డీఆర్ఎఫ్ బృందాలు గాలింపు చేపట్టి సతీశ్ (35), యవన్‌చంద్ర (5), సంధ్య (22), రాఘవేంద్ర (25) భౌతికకాయాలను వెలికితీశారు. తహసీల్దార్ రమాదేవి, సీఐ దస్తగిరి పర్యవేక్షించారు. మృతదేహాలను ఎమ్మిగనూర్ దవాఖానకు తరలించి పోస్ట్‌మార్టం నిర్వహించి, కుటుంబసభ్యులకు భౌతికకాయాలను అప్పగించారు. సతీశ్, యవన్‌చంద్ర తండ్రీకొడుకులుకాగా.. కుమారుడిని రక్షించేందుకు వెళ్లిన తండ్రితోపాటు మరో ముగ్గురు నీటి ప్రవాహంలో మునిగి ప్రాణాలు కోల్పోవడం ఆయా కుటుంబాల్లో తీవ్ర విషాదం నింపింది.

## రాష్ట్ర రాజకీయాలు, పార్టీ తీరు తెన్నులపై చర్చ

(మొదటి పేజీ తరువాయి)

వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ తదితరులు.. ఆప్యాయంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్ర రాజకీయాల గురించి వాకబు చేశారు., పార్టీ బలోపేతానికి నేతలు కృషి చేయాలని ఈ సందర్భంగా ఖర్గే సూచించినట్టు సమాచారం.

## జావీద్ కుటుంబానికి అండగా ఉంటాం

(మొదటి పేజీ తరువాయి)

వ్యక్తి జావీద్ అని అన్నారు. జావీద్ ను ఆనాటి బీఆర్ఎస్ పార్టీ ఎంతో ఇబ్బంది పెట్టిందని తెలిపారు. జావీద్ వ్యాపారాల్లో నష్టం వచ్చేలా చేసిందని, అయినా వాటన్నింటిని ధైర్యంగా ఎదుర్కొన్నారని గుర్తుచేశారు. జూన్ లో జావీద్ కు పదవి రావాల్సి ఉందని, సన్మాన సభ జరగాల్సిన స్థలంలో సంతాప సభ నిర్వహించాల్సి వస్తోందని అనుకోలేదన్నారు. రాజకీయ హామీగా కాకుండా భవిష్యత్ లో జావీద్ కుటుంబానికి, ఆయన అనుచరులకు తప్పకుండా న్యాయం చేస్తామన్నారు. ఈ సభలో ప్రభుత్వ సలహాదారులు వి. హనుమంతరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, రాష్ట్ర విత్తన గిడ్డంగుల సంస్థ చైర్మెన్ రాయల నాగేశ్వరరావు, మువ్వా విజయ్ బాబు, కొండబాల కోటేశ్వరరావు, బాలసాని లక్ష్మీ నారాయణ, సుడా చైర్మెన్ పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, సంబాని చంద్రశేఖర్, రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి, మానుకొండ రాధా కిషోర్, రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## అది రైతుల మెడకు ఉరిపెట్టే డిస్కం : కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

విద్యుత్ చాలన్నారని, ఇప్పుడు మాటమార్చి రైతు డిస్కం ఏర్పాటు చేస్తామంటున్నారని అన్నారు. అది రైతు మెడకు ఉరి పెట్టే డిస్కం అని మండిపడ్డారు. కంటోన్మెంట్ ఉప ఎన్నిక సమయంలో స్థానికంగా ఆరు వేల ఇళ్లు కట్టిస్తామన్నారని, ఇప్పటివరకు ఆరు ఇళ్లు అయినా నిర్మించారా అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి 420 హామీలను అమలు చేసి చూపించాలని అన్నారు. కేసీఆర్ అప్పులు చేసి సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలు చేశారని, రూ.4 లక్షల కోట్ల అప్పులు చేసిన రేవంత్‌రెడ్డి రాష్ట్రానికి ఏం చేశారో చెప్పాలని నిలదీశారు.

## టార్గెట్ తెలంగాణ!

(మొదటి పేజీ తరువాయి)





ఆంధ్రప్రదేశ్‌లో మిత్ర పక్ష?లుగా ఉన్న తెలుగుదేశం, జనసేన పార్టీలకు తెలంగాణలో స్థానం కల్పించేందుకు బీజేపీ పావులు కదుపుతోంది. త్వరలో జరగనున్న గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) ఎన్నికల్లో టీడీపీ, జనసేన పార్టీలను పోటీ చేయించి, బలాబలాలు అంచనా వేయాలని వ్యూహరచన చేస్తున్నారు. దానిలో భాగంగానే రాష్ట్రావతరణ రోజైన జూన్ 2వ తేదీ జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హైదరాబాద్‌లో 'తెలంగాణ నవ నిర్మాణ సంకల్ప సభ-జనసేన సాధక్ సమ్మేళనం' పేరుతో ఓ సభను ఏర్పాటు చేశారు. జీహెచ్ఎంసీ ఎన్నికలకు తనపార్టీ కేడర్‌ను సిద్ధం చేయడమే ఈ సభ ఉద్దేశ్యమని తెలుస్తుంది. మరోవైపు తెలంగాణలో టీడీపీని గ్రామస్థాయిలో బలోపేతం చేయాలని ఇటీవలి మహానాడులో తీర్మానం చేశారు. దానిలో భాగంగా రాష్ట్రంలో ఆపార్టీ కార్యక్రమాలు పెరుగుతున్నాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో సీఎం రేవంత్‌రెడ్డి కాంగ్రెస్‌తో పాటు టీడీపీ ఓట్లను కూడా రాబట్టడంలో సక్సెస్ అయ్యి, అధికారాన్ని దక్కించుకున్నారు. అయితే టీడీపీ కేడర్ బీజేపీవైపు మళ్లకుండా తనవెంటే ఉండేలా రాజకీయ ఎత్తుగడలు వేస్తున్నారు. ఇటీవల అమీర్‌పేటలో మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ వ్యవస్థాపకులు ఎన్‌టీ రామారావు విగ్రహాన్ని ఆవిష్కరించారు. దాన్ని వ్యతిరేకించిన బీఆర్ఎస్ నేతలపై తీవ్ర విమర్శలే చేశారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ, టీడీపీ, జనసేన కలిసి పోటీచేయాలనేది వ్యూహంగా కనిపిస్తుంది. అదే సమయంలో టీడీపీ కేడర్‌కు దగ్గరగా ఉంటూనే, ప్రభుత్వ నెగటివ్ ఓట్‌బ్యాంక్‌ను చీల్చడం కోసం తెలంగాణ రక్ష?ణ సమితి (టీఆర్ఎస్)ని వాడుకోవాలనేది రేవంత్‌రెడ్డి వ్యూహంగా ఉంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉన్నప్పుడు తెలంగాణలో బలంగా ఉన్న టీడీపీ.. రాష్ట్ర విభజన తర్వాత బలహీనపడింది. 2014 ఎన్నికల్లో టీడీపీ నుంచి 15 మంది ఎమ్మెల్యేలు గెలుపొందారు. అయితే వారంతా బీఆర్ఎస్‌లో చేరడంతో టీడీపీ పూర్తిగా బలహీనపడింది. ఆ ఎన్నికల్లో ఆపార్టీకి 28,28,492 ఓట్లు వచ్చాయి. 2018లో కాంగ్రెస్, వామపక్షాలతో జతకట్టి పోటీ చేసినా బీఆర్ఎస్ ముందు నిలబడలేకపోయింది. అయితే అప్పుడు కూడా టీడీపీకి తెలంగాణలో 7,27,714 ఓట్లు వచ్చాయి. 2023 ఎన్నికల్లో ఆపార్టీ పోటీచేయలేదు. ఆ ఓట్లన్నీ కాంగ్రెస్‌కు మళ్లడంతో రేవంత్‌రెడ్డి విజయం సాధించారు. ఏపీలో టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి అధికారంలోకి రావడంతో తెలంగాణలో కూడా ఆపార్టీలను కాపాడుకోవడం, నిలబెట్టుకోవడంపైనే ఇప్పుడు ఆయా పార్టీల అధినేతలతో పాటు కాంగ్రెస్‌కూడా తాపత్ర యపడుతోంది. ఇక జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ తెలంగాణలో పార్టీ నిర్మాణం, జిల్లా స్థాయి కమిటీల బలోపేతం, యువతను ఆకర్షించే కార్యక్రమాలు, ప్రజా సమస్యలపై పార్టీ వైఖరి లాంటి అంశాలపై స్పష్టత ఇవ్వనున్నారు. కొన్నేళ్లుగా టీడీపీ, జనసేన ఏపీ రాజకీయాలకే పరిమితం అయినా, 2024లో ఏపీలో అధికా రంలోకి వచ్చిన తర్వాత పరిస్థితులు మారాయి. దీనితో ఇప్పుడు ఆపార్టీల దృష్టి తెలంగాణపై పడింది. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిగా జీహెచ్ఎంసీ ఎన్నికల్లో పోటీచేసి, మేయర్ పీఠాన్ని దక్కించుకుంటే, ఆ ఊపు తర్వాత వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లోనూ కొనసాగుతుందనే ధీమా ఆపార్టీల్లో కనిపిస్తుంది. అందుకే ఇప్పుడు కాంగ్రెస్‌తో పాటు బీఆర్ఎస్ కూడా ఆంధ్రాఓటర్ల నాడిని పట్టేందుకు తహతహలాడుతున్నాయి.

# కాడారం వినయ్ కుమార్ దంపతులకు ఘనంగా సిల్వర్ జూబ్లీ వివాహ వేడుకలు

**-- శాలువాతో సత్కారం.. గౌతమ బుద్ధుడు, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటాల బహూకరణ**

**-- మరెన్నో వివాహ వార్షికోత్సవాలు జరుపుకోవాలని ఆకాంక్షించిన కర్క నాగరాజు**



**బాలానగర్ జూన్ 01 ( పీపుల్స్ న్యూస్)**
ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం (ఎ.ఐ.ఎ.వై.ఎస్) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాడారం వినయ్ కుమార్ దంపతుల 25వ వివాహ వార్షికోత్సవం (సిల్వర్ జూబ్లీ) వేడుకలు హైదరాబాద్‌లోని పెద్దమ్మ దేవాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు కర్క నాగరాజు ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి దంపతులను ఘనంగా సత్కరించారు. వివాహబంధానికి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న కాడారం వినయ్ కుమార్ దంపతులకు శాలువాలు కప్పి సన్మానించిన నాయకులు, గౌతమ బుద్ధుడు మరియు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రప టాలను బహూకరించి తమ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు దంపతుల దాంపత్య జీవితం మరింత సుఖసంతోషాలతో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కర్క నాగరాజు మాట్లాడుతూ జూబ్లీహిల్స్ పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో కాడారం వినయ్ కుమార్ దంపతులు ఆరోగ్యంగా, ఆనందంగా జీవిస్తూ ఇలాంటి వివాహ వార్షికోత్సవాలను మరెన్నో జరుపుకోవాలని కోరారు. సమాజ సేవలో, అంబేద్కర్ సిద్ధాంతాల ప్రచారంలో వినయ్ కుమార్ చేస్తున్న కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బాపన్ పల్లి ప్రమోద్ కుమార్, ప్రభుదాస్, అప్పలరాజు, గ్రేటర్ ఉపాధ్యక్షుడు శాతిరి వినయ్ కుమార్, ఖైరతాబాద్ నియోజకవర్గ అధ్యక్షుడు సునీల్ కుమార్ తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొని దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. స్నేహం, పరస్పర అవగాహన, కుటుంబ విలువలకు ప్రతీకగా నిలిచిన ఈ సిల్వర్ జూబ్లీ వేడుకలు ఆహ్వా నితులను ఆకట్టుకుని, ఆనందోత్సాహాల మధ్య ఘనంగా ముగిశాయి.

# మద్యం సేవించి వాహనం నడపడం తీవ్రమైన నేరం

**- మల్కాజిగిరి డిప్యూటీ ట్రాఫిక్ పోలీస్ కమిషనర్.**




| S.No | VIOLATION TYPE | No. of Challans Imposed |
|---|---|---|
| 1 | Cell Phone Driving | 1190 |
| 2 | Triple Riding | 2703 |
| 3 | Over Speed | 1696 |
| 4 | Signal Jump | 1781 |
| 5 | Wrong Side Driving | 6751 |
| 6 | Unauthorized Parking's / Obstruction of carriage way | 19246 |

DRUNK & DRIVE CASES

| S.No | Police Station | Booked Cases |
|---|---|---|
| 1 | Alwal Tr PS | 31 |
| 2 | Trimulgherry Tr PS | 33 |
| 3 | Begumpet Tr PS | 21 |
| 4 | Gopalapuram Tr PS | 26 |
| 5 | Malakjgiri Tr PS | 22 |
| 6 | Jawaharnagar Tr PS | 19 |
| 7 | LB Nagar Tr PS | 15 |
| 8 | Vanasthalipuram Tr PS | 46 |
| 9 | Uppal Tr PS | 10 |
| 10 | Kushaiguda Tr PS | 38 |
| 11 | Ghatkesar Tr PS | 7 |
| GRAND TOTAL | | 268 |

**మల్కాజ్గిరి కమిషనరేట్, క్రైమ్ బ్యూరో మే 31 (పీపుల్స్ న్యూస్):**
మద్యం సేవించి వాహనం నడపడం తీవ్రమైన నేరమని మల్కాజిగిరి డిప్యూటీ ట్రాఫిక్ పోలీస్ కమిషనర్ అన్నారు. మల్కాజ్‌గిరి ట్రాఫిక్ పోలీసులు వారాంతంలో మద్యం తాగి వాహనం నడపడంపై ప్రత్యేక తనిఖీ నిర్వహించారు, దీని ఫలితంగా (268) మంది నేరస్థులను అరెస్టు చేశారు. ద్విచక్ర వాహనాలు: 232, త్రిచక్ర వాహనాలు: 06, నాలుగు చక్రాల వాహనాలు: 29, భారీ వాహనాలు: 1 రక్తంలో ఆల్కహాల్ శాతం 36 ఎంజీ /100 ఎంఎల్ నుండి 200 ఎంజీ/100 ఎంఎల్ వరకు 250 మంది, 201 ఎంజీ /100 ఎంఎల్ నుండి 300 ఎంజీ /100 ఎంఎల్ వరకు 12 మంది, 300 కంటే ఎక్కువగా 6 గురు నేరస్థులందరినీ న్యాయస్థానం ముందు హాజరుపరిచారు. ఎవరైనా మద్యం సేవించి వాహనం నడుపుతూ ప్రాణాంతక ప్రమాదానికి కారణమైతే, అటువంటి వ్యక్తులపై భారతీయ న్యాయ సంహిత, 2023లోని సెక్షన్ 105 (హత్యగా పరిగణించబడని నేరపూరిత నరహత్య) సెక్షన్ కింద గరిష్ట శిక్ష జరిమానాతో పాటు 10 సంవత్సరాల జైలు శిక్ష విధించబడుతుందని తెలిపారు. గత వారంలో న్యాయస్థానాలలో మొత్తం (142) డీడీ కేసులు పరిష్కరించబడ్డాయి, వాటిలో (142) ప్రతివాదులందరికీ కేవలం జరిమానా మాత్రమే విధించారు.

# సైబరాబాద్ లో వీకెండ్ స్పెషల్ డ్రంక్ డ్రైవ్‌లో 293 మందిపై కేసులు నమోదు



**సైబరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో మే 31 (పీపుల్స్ న్యూస్):**
సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వీకెండ్ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ లో భాగంగా సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారని సైబరాబాద్ ట్రాఫిక్ ఎడీసీపీ ట్రాఫిక్ ×, జి హన్మంతరావు తెలిపారు. ఈ డ్రైవ్‌లో భాగంగా 293 మందిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేశారు. 241 ద్విచక్ర వాహనదారులు, 11 ఆటోలు, 39 కార్లు, 02 హెవీ వాహనదారులపై కేసులు నమోదయ్యాయి. బ్లడ్ ఆల్కహాల్ కాన్సన్ట్రేషన్ (బిఎసి) ఆధారంగా కేసులను వర్గీకరిస్తే ---244 మంది 36 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 200 ఎం జీ/100 ఎంఎల్ మధ్య, 26 మంది 201 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 300 ఎం జీ/100 ఎంఎల్ మధ్య, 23 మంది 301 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 550 ఎం జీ/100 ఎంఎల్ మధ్య ఆల్కహాల్ సేవించి పట్టుబడ్డారు. వీరందరినీ చట్టపరంగా కోర్టుకు హాజరుపర్చనున్నట్లు సంబంధిత పోలీసులు అధికారులు తెలిపారు. సైబరాబాద్ ట్రాఫిక్ ఎడీసీపీ ట్రాఫిక్ ×, జి హన్మంతరావు మాట్లాడుతూ మద్యం సేవించి డ్రైవింగ్ చేయటం తీవ్రమైన నేరమని పునరుద్ఘాటించారు. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రమాదానికి కారణమైతే, భారతీయ న్యాయ సంహిత --2023లోని సెక్షన్ 105 (కల్పబుల్ హోమిసైడ్ నాట్ అమౌంటింగ్ టు మర్డర్) కింద కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఈ నేరానికి గరిష్ట శిక్ష 10 ఏళ్ల జైలు, జరిమానా విధించే అవకాశం ఉందన్నారు. గత వారం లో173 డ్రంక్ డ్రైవింగ్ కేసులను కోర్టులు పరిష్కరించాయి. 04 మందికి జరిమానా, జైలు శిక్ష, 05 మందికి జరిమానా, సోషల్ సర్వీస్, 164 మందికి జరిమానా విధించబడినట్లు ట్రాఫిక్ పోలీస్ అధికారులు తెలిపారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్లో 475 మందిపై కేసులు నమోదు



**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో మే 31 (పీపుల్స్ న్యూస్) :**
రోడ్డు భద్రతను పటిష్టం చేయడంలో భాగంగా హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ విభాగం రెండు రోజుల పాటు డ్రంక్ అండ్ డ్రైవ్ (మద్యం సేవించి వాహనాలు నడపడం) పై ప్రత్యేక తనిఖీలు నిర్వహించింది. ఈ ప్రత్యేక తనిఖీలలో మొత్తం (475) మంది వాహనదారులు మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ పట్టుబడ్డారు.వారిలో, (397) మంది ద్విచక్ర వాహనదారులు, (36) మంది త్రీ–వీలర్ ఆటో డ్రైవర్లు ,(42) మంది ఫోర్–వీలర్ (కార్లు) ఇతర వాహనాల డ్రైవర్లు ఉన్నారు. రక్తంలో ఆల్కహాల్ శాతం 30–50: (90) కేసులు, 51–100: (202) కేసులు, 101–150: (96) కేసులు, 151–200: (43) కేసులు, 201–250: (24) కేసులు, 251–300: (11) కేసులు, 300 అంతకంటే ఎక్కువ: (9) కేసులు నమోదు చేయబడ్డాయి. మద్యం సేవించి వాహనాలు నడిపే ఉల్లంఘనల పట్ల 'జీరో టాలరెన్స్' (ఎలాంటి జాప్యం లేదా ఉపేక్ష లేకుండా కఠినంగా వ్యవహరించడం) విధానాన్ని అనుసరించడం జరుగుతుందన్నారు. ఈ ప్రత్యేక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని స్పష్టం చేశారు. వాహనదారులు ,ప్రయాణికులు హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులకు సహకరించవలసిందిగా కోరారు.

# సభ్యత్వ నమోదు ప్రక్రియ తోనే పార్టీ భవిష్యత్తు

**- బీఆర్ఎస్ రాష్ట్ర నేత , పార్టీ సభ్యత్వ ఇంచార్జి ఎర్రోళ్ల శ్రీనివాస్.**








**పటాన్ చెరు,మే 31 (పీపుల్స్ న్యూస్) :**
సభ్యత్వ నమోదు ప్రక్రియ తోనే పార్టీ భవిష్యత్తు ఆధారపడి ఉందని బీఆర్ఎస్ రాష్ట్ర నేత , పార్టీ సభ్యత్వ ఇంచార్జి ఎర్రోళ్ల శ్రీనివాస్ అన్నారు. ఆదివారం పటాన్ చెరు లోని జీయంఆర్ కన్వెన్షన్ సెంటర్ లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు, అవగాహన కార్యక్రమానికి బీఆర్ఎస్ రాష్ట్ర నేత , పార్టీ సభ్యత్వ ఇంచార్జి ఎర్రోళ్ల శ్రీనివాస్, పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ గెలుపునకు కీలకమైన సమావేశం ఇది. మన పార్టీ శక్తి సామర్థ్యాలను మెంబర్ షిప్ రూపంలో చూపించాలన్నారు. పటాన్ చెరు నియోజకవర్గం పొటన్షియల్ నియోజకవర్గమన్నారు. పటాన్ చెరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కి పైన లీడర్ లేదు, కింద క్యాడర్ లేదన్నారు. బీఆర్ఎస్ పార్టీకి 1లక్ష 30 వేల సభ్యత్వ నమోదు చేసి రాష్ట్రంలో ఒక మోడల్ గా చేసి చూపిద్దామన్నారు. జూన్ తొలివారం సభ్యత్వ నమోదు ప్రారంభమవుతుందన్నారు. బూత్ కు ఇద్దరు డిజిటల్ మెంబర్ షిప్ , మెంబర్ షిప్ ను ఒకరు కోఆర్డినేటర్ చేయాలన్నారు. తొమ్మిది డివిజన్ లు, ఐదు మున్సిపాలిటీలు, రెండు మండలాల్లో ఓటర్ లిస్టులో ఓటు ఉన్నవారికే మెంబెర్ షిప్ ఇవ్వాలన్నారు.

# ఈటెల అర్వింద్.. 'నాపై ఎందుకు కడుపుమంట' అంటూ ఫ్లెక్సీలు




**నిజామాబాద్ :**తెలంగాణ బీజేపీలో అంతర్గత విభేదాలు మరోసారి బహిర్గతమయ్యాయి. ఈసారి ఈటెల రాజేందర్ ను లక్ష్యంగా చేసుకొని అతడికి వ్యతిరేకంగా నిజామాబాద్ ఎంపీ అర్వింద్ వర్గం పలుచోట్ల ఫ్లెక్సీలు ఏర్పాటు చేసింది. ఈటల ఏడుపే బీజేపీకి శాపం, బీసీ నాయకులు ఎదుగుతుంటే ఎందుకంత అసహనం అంటూ మేడ్చల్‌లో చాలా చోట్ల ఫ్లెక్సీలు పెట్టారు అరవింద్ అనుచరులు. ఈటెల రాజేందర్‌కు బీజేపీ చాలా చేసిందని.. అయినా ఆయన మాత్రం ఎప్పుడూ ఎంపీ అర్వింద్‌పై ఏడుస్తుంటారని ఫ్లెక్లీలు పెట్టారు. రాష్ట్ర అధ్యక్ష పదవి రాలేదని ఏడుపు.. సీఎం అభ్యర్థిగా ప్రకటించలేదని ఏడుపు.. కేంద్ర మంత్రి పదవి రాలేదని ఏడుపు.. రెండు చోట్ల ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం ఇచ్చింది బీజేపీ. ఓడిపోయినా మల్కాజిగిరి ఎంపీ టికెట్ ఇచ్చింది బీజేపీ. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో గెలిచినా కూడా "నా ఇమేజ్ తోనే గెలిచాను" అనడం ఏ రాజకీయ నైతికత? అని ఈటలను ప్రశ్నించారు.

సోమవారం, జూన్ 01, 2026

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# దాన్యం కొనుగోలు కేంద్రానికి లారీలు రాక రైతులు ఇబ్బందులు






**జిన్నారం , మే 31 (పీపుల్స్ న్యూస్) :** దాన్యం కొనుగోలు కేంద్రానికి లారీలు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పలువురు రైతులు ఆవేదన చెందుతున్నారు. ఆదివారం సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం దాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రైతులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం దాన్యం కొనుగోలు కేంద్రానికి దాదాపు 15 రోజులుగా లారీలు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఒక్క లారీ ధాన్యం రైస్ మిల్ వద్దకు తీసుకుపోతే 30 సంచులు ధాన్యం అదనంగా ఇస్తేనే కాంట్రా పెట్టుకుంటామని రైస్ మిల్లర్లు అడుగుతున్నారని ఆరోపించారు. ఆరు రోజులైనా లారీ అన్లోడ్ చేసుకోలేని రైస్ మిల్లర్స్, అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. సుమారుగా 15 వేల సంచుల ధాన్యం వర్షం వస్తే తడిసే ప్రమాదం ఉందని ఆందోళన చెందుతున్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై జిల్లా కలెక్టర్ , సివిల్ సప్లై డిపార్ట్మెంట్ అధి కారులు, మార్కెటింగ్ అధికారులు,పట్టించుకోని జిన్నారం ధాన్యంకొనుగోలుకేంద్రాన్ని రైతులను రక్షించాలని కోరుతున్నారు.

# కాంగ్రెస్‌లో కుమ్ములాటలు.. క్రమశిక్షణ కమిటీ విచారణ



**హైదరాబాద్, మే 31 :** తెలంగాణ కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ సమావేశం (ఆదివారం) గాంధీభవన్‌లో సమావేశమైంది. ఈ భేటీలో పలు కీలక అంశాలపై కమిటీ చర్చిస్తోంది. పాలకుర్తి నియోజకవర్గంలో నెలకొన్న అంతర్గత విభేదాలు, కామారెడ్డి జిల్లా నాయకుల మధ్య తలెత్తిన వివాదాలపై కమిటీ దృష్టి సారించింది. పాలకుర్తిలో కాంగ్రెస్ అంతర్గత పోరు.. పాలకుర్తి నియోజకవర్గంలో పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారంటూ పరస్పర ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి క్రమశిక్షణ కమిటీ సమావేశానికి హాజరయ్యారు. హరి ప్రసాద్ రెడ్డి, కృష్ణ కిషోర్‌లపై పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారంటూ యశస్వినీ రెడ్డి ఫిర్యాదు చేశారు. మరోవైపు హరి ప్రసాద్ రెడ్డి, కృష్ణ కిషోర్ వర్గం కూడా ఎమ్మెల్యేపై ఆరోపణలు చేసింది. ఝాన్సీ రెడ్డి షాడో ఎమ్మెల్యేగా వ్యవహరిస్తూ పార్టీ నాయకులను పట్టించుకోవడం లేదని వారు ఫిర్యాదు చేశారు. ఈ పరస్పర ఫిర్యాదులను పరిశీలించిన క్రమశిక్షణ కమిటీ రెండు వర్గాలకు నోటీసులు జారీ చేసింది. ఇటీవల అమెరికా పర్యటనలో ఉన్న యశస్వినీ రెడ్డి, ఇవాళ కమిటీ ముందు హాజరై తన వివరణ ఇచ్చారు. కామారెడ్డి నేతల వివాదం..అదే సమయంలో కామారెడ్డి జిల్లాకు చెందిన కాంగ్రెస్ నాయకుల మధ్య నెలకొన్న వివాదం కూడా క్రమశిక్షణ కమిటీ ముందుకు వచ్చింది. టీపీసీసీ జనరల్ సెక్రటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డిపై.. షబ్బీర్ అలీ వర్గం ఫిర్యాదు చేశారు. షబ్బీర్ అలీని ఉద్దేశించి చంద్రశేఖర్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారని షబ్బీర్ అలీ వర్గం ఆరోపించింది. అంతేకాకుండా సొంత పార్టీ నాయకులకు బదులుగా ఇతర పార్టీల నేతలకు చంద్రశేఖర్ రెడ్డి మద్దతు ఇస్తున్నారని కూడా షబ్బీర్ అలీ వర్గం ఫిర్యాదు చేసింది.

# ఈదులకుంట భూముల వ్యవహారం.. నన్ను వివాదాల్లోకి లాగొద్దు



**శేరిలింగంపల్లి :** రెవెన్యూ పరిధిలోని ఈదులకుంట చెరువు భూముల వ్యవహారంలో తనపై వచ్చిన ఆరోపణలు సత్యదూరం అని ఎమ్మెల్సీ కూర్మయ్యగారి నవీన్ కుమార్ తెలి పారు. ఆ భూముల వ్యవహారంతో నా సం స్థలకు, నా కుటుంబానికి ఏమాత్రం సంబంధం లేదని స్పష్టం చేశారు. వార్తల్లో ప్రసారమైన కె.నవీన్ కుమార్ అనే వ్యక్తిని నేను కాదు.. ఆయన ఎవరో నాకు తెలియదని అన్నారు.నా పేరులోని సారూప్యతను ఆధారంగా చేసుకుని.. దాన్ని నాకు ముడిపెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఎమ్మెల్సీ నవీన్ కుమార్ మండిపడ్డారు. ఇది రాజకీయంగా నాపై బురదజల్లే ప్రయత్నంగా కనిపిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వాస్తవాలు నిర్ధారించకుండా, ఆధారాలు లేకుండా నన్ను వివాదంలోకి లాగడం తగదు అని సూచించారు. నాపై ఈదులకుంట వ్యవహారంలో ఆరోపణలు చేస్తున్నవారు.. వార్తలు ప్రసారం చేసిన సంబంధిత మీడియా సంస్థలు వెంటనే వాస్తవాలను పరిశీలించి కథనాలను సరిదిద్దాలని కోరారు.నా ప్రతిష్టకు భంగం కలిగేలా తప్పుడు ప్రచారం కొనసాగిస్తే.. సంబంధిత వ్యక్తులు, మీడియా సంస్థలపై చట్టరీత్యా చర్యలకు వెనుకడనని హెచ్చరించారు. తనపై వస్తున్న అసత్యప్రచారాలను నమ్మవద్దని ప్రజలకు కోరారు. వాస్తవాలను మాత్రమే విశ్వసించాలన్నారు.

# తెలంగాణలో జూన్ 3 వరకు ఎండలే - ఈసారి 20 నుంచి 30 శాతం లోటు వర్షపాతం

**హైదరాబాద్ :** తెలంగాణలో జూన్ మూడో తేదీ వరకు ఎం డల తీవ్రత కొనసాగుతుందని వాతావరణ శాఖ శనివారం వెల్లడించింది. గరిష్ఠ ఉష్ణోగ్రతలు 41 నుంచి 44 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదవుతాయని స్పష్టం చేసింది. పలు జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలను కూడా జారీ చేసింది. 31వ తేదీన 28 జిల్లాలు, జూన్ ఒకటిన 11 జిల్లాలు, 2వ తేదీన 12, మూడో తేదీన 17 జిల్లాల్లో ఉష్ణోగ్రతలు అధికంగా నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని సూచించింది.శనివారం తెలంగాణలో అత్యధికంగా మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలంలో 45.4 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదయింది. పెద్దపల్లి జిల్లా అంతర్గాం 45.3, నిర్మల్ జిల్లా మామడ 45.2, ములుగు జిల్లా మంగపేట 45.2, కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) మం డలంలో 45 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమో దయింది. అత్యవసర సమయాల్లో తప్ప బయ కు వెళ్లొద్దని అధికారులు పేర్కొంటున్నారు. తాగు నీటి కొరత ఏర్పడే అవకాశం ఉన్నందున ప్రత్యామ్నాయ మార్గాలు చూసుకోవాలని తెలిపారు.కేరళకు మరో ఐదు రోజుల్లో నైరుతి : శనివారం నాటికి అరేబియా మహా సముద్రంతో పాటు లక్షద్వీప్, ఆగ్నేయ, నైరుతి బంగాళా ఖాతం ప్రాంతాల్లో నైరుతి రుతుపవనాలు పూర్తిగా విస్తరించాయి. మరో ఐదు రోజుల్లో కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లోని కొన్ని ప్రాం తాలను తాకడానికి పరిస్థితులు అనువుగా ఉన్నా యని వాతావరణ విభాగం వెల్లడించింది. ఈసారి తెలంగాణలో వర్షపాతం కొంత లోటుగా ఉంటుందని వాతావరణ అధికారులు చెబుతున్నారు. ఉత్తర, దక్షిణ తెలంగాణల్లో 20 నుంచి 30 శాతం లోటు ఉంటుందని, మధ్య తెలంగాణలో మాత్రం సాధారణంగా ఉండే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. వడదెబ్బతో 13 మంది మృతి : ఎండల తీవ్రత కారణంగా రాష్ట్రవ్యాప్తంగా శనివారం వివిధ ప్రాంతాల్లో వడ దెబ్బకు గురై 13 మంది మృతి చెందారు. అత్యధికంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఐదుగురు, కరీంనగర్‌లో ముగ్గురు, నల్గొండలో ముగ్గురు, నిజామాబాద్‌లో ఒకరు ప్రాణాలు కోల్పోయారు. సిద్దిపేటలో ఒకరు మృతి చెందారు.రైతులకు ముందస్తు సమాచారం : తెలంగాణలో రైతులకు వాతావరణ పరిస్థితుల పై ముందస్తు సమాచా రం అందించే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), డిజిటల్ సాంకేతికత, డేటాల అనుసంధానంతో సాటిలైట్ ఆధారిత వాతావరణ అంచనాలతో రూపొంది ంచిన సమాచారాన్ని 17 జిల్లాల్లోని రైతులకు సెల్‌ఫోన్ల ద్వారా అందించే కార్యక్ర మాన్ని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వ రరావు సచివాలయంలో ప్రారంభించారు. తొలి వాతావరణ సూచనను వాట్సాప్ ద్వారా తెలంగాణ రైతాంగానికి పంపించారు.

# గండిపేట ల్యాండ్ స్కామ్ - వైఎస్సార్సీపీ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు పాత్రపై ఆధారాలు దొరికాయి



**గండిపేట:** గండిపేటలో రూ.1500 కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమి కబ్జా చేసేందుకు యత్నించారు. ఈ కబ్జాలో ఏపీ వైఎస్సార్సీపీ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు కీలకంగా వ్యవహరించా రు. భూకబ్జా వ్యవహారంలో బొల్లా బ్రహ్మనాయు డిపై ఆధారాలు లభ్యమైనట్టు శేరిలింగంపల్లి డీసీపీ శ్రీనివాస్ తెలిపారు. నకిలీ జీవో కోసం రాధాకృష్ణకు బొల్లా బ్రహ్మనాయుడు రూ.4 కోట్లు ఇచ్చినట్టు గుర్తించామని డీసీపీ వెల్లడిం చారు. భూమి క్రమబద్ధీకరించాలని కలెక్టర్, సీసీఎల్ఏకు దస్త్రాలు వెళ్లినట్టు సృష్టించారని తెలిపారు. రాధాకృష్ణ చెప్పిన విషయాలు, నిమ్మల కుటుంబం చెప్పిన విషయాలు సరిపో లాయని, రాధాకృష్ణ 9 కేసుల్లో నిందితుడిగా ఉన్నాడని, అతని వద్ద కందుకూరు, అంబర్‌పేటలో స్థల పత్రాలు లభించాయని చెప్పారు. వివిధ నకిలీ సంస్థలను సృష్టించి స్టాంపులు తయారు చేశారని శ్రీనివాస్ వెల్లడించారు.లాయర్‌తో పాటు మరో ఇద్దరి సహకరం : భూమి క్రమబద్ధీకరించాలని కలెక్టర్, సీసీఎల్ఏకు దస్త్రాలు వెళ్లినట్లు సృష్టించారని డీసీపీ శ్రీనివాస్ తెలిపారు. ఐఏఎస్ అధికారుల సంతకాలు ఫోర్జరీ చేసి ఆర్డర్లు సృష్టించారన్నారు. మొదటి నుంచి జరిగిన ప్రక్రియకు సంబంధించిన ఆర్డర్లు సీజ్ చేశామని చెప్పారు. ఫేక్ ఆర్డర్లు తయారీలో రాధాకృష్ణ లాయర్‌తో పాటు మరో ఇద్దరు సహకరించినట్లు తేలిందని, రాధాకృష్ణ చెప్పిన విషయాలు, నిమ్మల కుటుంబం చెప్పిన విషయాలు సరిపోలాయని తెలిపారు.రూ.4 కోట్లు ఇచ్చినట్లు తెలుస్తోంది : బొల్లా బ్రహ్మనాయుడు, రమేష్ పాత్రపై ఆధారాలు దొరికాయన్న డీసీపీ రాధాకృష్ణ.. భూమికి సంబంధించిన ఆర్డర్లు తయారు చేశారని స్పష్టం చేశారు. నకిలీ జీవో కోసం రాధాకృష్ణకు రూ.4 కోట్లను బ్రహ్మనాయుడు ఇచ్చారని తెలిపారు. రాధాకృష్ణ లాయర్ బృందానికి మరో రూ.4 కోట్లు ఇచ్చినట్లు తెలిసిందని చెప్పారు. నగదు రూపంలో లావాదేవీ జరిగినందున ఎక్కడికి వెళ్లాయో ట్రాక్ చేస్తున్నామని పేర్కొన్నారు. ఐదు గురిని అరెస్టు చేశాం : కేసు నమోదు కాగానే పత్రాలు దాచిపెట్టాలని డ్రైవర్ ప్రవీణ్‌కు రాధా కృష్ణ చెప్పారని, పత్రాలు తరలించే క్రమంలో డ్రైవర్ ప్రవీణ్‌ను అరెస్టు చేశామని శ్రీనివాస్ అన్నారు. ఫోర్జరీ సంతకాలతో సీసీఎల్ఏ, హైడ్రా ఆఫీసులు క్లియరెన్స్ ఇచ్చినట్లు సృష్టించారని తెలిపారు. రాధాకృష్ణ 9 కేసుల్లో నిందితుడిగా ఉన్నాడని డీసీపీ తెలిపారు. రాధాకృష్ణకు సంబంధించి కందుకూరు, అంబర్‌పేటలో స్థలాల పత్రాలు లభించాయని, వివిధ నకిలీ సంస్థలు సృష్టించి స్టాంపులు తయారు చేశారని వెల్లడించారు. ఈ కేసులో ఇప్పటివరకు ఐదుగురిని అరెస్టు చేశామని, ఇదే కేసులో మరో ఐదుగురిని అరెస్టు చేయాల్సి ఉందని తెలిపారు. పరారీలో ఉన్న నిందితుల కోసం గాలిస్తున్నామని వివరించారు.పలు వస్తువులు స్వాధీనం : ఈ కేసులో ఏ9 రాధాకృష్ణ, ఏ10 ప్రవీణ్‌కుమార్‌ను అరెస్టు చేశామని తెలిపారు. నిందితుల నుంచి భారీగా నకిలీ జీవో కాపీలు, 12 చెక్‌బుక్‌లు, 10 ఏటీఎం కార్డులు, 12 చెక్‌బుక్‌లు, 3 ల్యాప్‌టాప్‌లు, 2 ఫోన్లు, 13 స్టాంపులు, 7 బ్యాంకు పాస్‌బుక్‌లు, 10 ఏటీఎం కార్డులు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. "భూమి క్రమబద్ధీకరించాలని కలెక్టర్, సీసీఎల్ఏకు దస్త్రాలు వెళ్లినట్లు సృష్టించారు. ఐఏఎస్ అధికారుల సంతకాలు ఫోర్జరీ చేసి ఆర్డర్లు సృష్టించారు. ఫేక్ ఆర్డర్లు తయారీలో రాధాకృష్ణ లాయర్‌తో పాటు మరో ఇద్దరు సహకరించినట్లు తేలింది. రాధాకృష్ణ చెప్పిన విషయాలు, నిమ్మల కుటుంబం చెప్పిన విషయాలు సరిపోలాయి. మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, రమేష్ పాత్రపై ఆధారాలు దొరికాయి. రాధాకృష్ణ, బృందం భూమికి సంబంధించిన ఆర్డర్లు తయారు చేసింది. నకిలీ జీవో కోసం రాధాకృష్ణకు రూ.4 కోట్లను బ్రహ్మనాయుడు ఇచ్చారు"

# రాజీవ్ గాంధీ విగ్రహం తొలగింపు.. వీ హనుమంతరావు ఆందోళన



**ఖమ్మం:** ఖమ్మంలో అధికారులు దివంగత భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహాన్ని తొలగించారు. ఖమ్మం నగరంలోని కాల్వ ఒడ్డున గల మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహాన్ని అధికారులు తొలగించడంతో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వి.హనుమం తరావు నిరసన తెలిపారు.రాజీవ్ గాంధీ విగ్రహాన్ని తొలగించడం దారుణమని, తొలగించిన విగ్రహాన్ని వెంటనే అదే స్థానంలో పునఃప్రతిష్ఠించాలని స్థానిక నేతలతో కలిసి వీహెచ్ హనుమంతరావు డిమాండ్ చేశారు. ముగ్గురు మంత్రులు నేతృత్వం వహిస్తున్న ఖమ్మంలో రాజీవ్ గాంధీ విగ్రహం తొలగించడం, ఆ విగ్రహాన్ని తొలగింపునకు వ్యతిరేకంగా సొంత పార్టీ సీనియర్ నేత వీ హనుమంతరావు ఆందోళన చేపట్టడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

# యువత రాజకీయాల్లోకి రావాలనుకుంటున్నారు.



యువత రాజకీయాల్లోకి రావాలని అనుకుంటున్నారని బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ తెలిపారు. దయచేసి వారికి గోడలు కట్టకండి అని కోరారు. కేసీఆర్, కేటీఆర్ వంటి నాయకత్వంలో పనిచేసేందుకు రాజకీయాల్లోకి రావాలని అనుకుంటున్నారని పేర్కొన్నారు. మేం గులాబీ జెండాలు ఎత్తాలి.. తెలంగాణను మళ్లీ అభివృద్ధి దిశగా తీసుకెళ్లాలని అన్నప్పుడు.. కొత్త రక్తాన్ని రానివ్వాలని అన్నారు. కానీ నువ్వు అక్కడికి పోవాలంటే పర్మిషన్.. నువ్వు ఇక్కడికి పోవాలంటే పర్మిషన్ .. నువ్వు చెప్పిపోవాలంటే అది రాజకీయం కాదు.. బానిసత్వం అవుతుందని అన్నారు. మనం తెలంగాణ కోసం కొట్లాడిందే బానిసత్వం లేని స్వేచ్ఛ కోసం, ఆత్మగౌరవం కోసమని తెలిపారు

# కవిత వెనుక సీఎం చంద్రబాబు టీఆర్ఎస్ పార్టీ జెండాలో పసుపు రంగు



**హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయాల్లో సరికొత్త పార్టీతో ముం దుకు వచ్చిన కల్వకుంట్ల కవిత .. తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో కీలక వ్యాఖ్యలు చేశా రు. తెలంగాణ రక్షణ సేన పార్టీకి చెందిన జెం డాలో పసుపు రంగు ఉండటంపై మాజీ ఎమ్మె ల్సీ కల్వకుంట్ల కవిత స్పందించారు. పసుపు రంగు అంటే తనకు చాలా ఇష్టమని.. భూమి పుట్టినప్పటి నుంచి పసుపు రంగు ఉందని పేర్కొన్నారు. కేవలం తెలుగుదేశం పార్టీకి మాత్రమే పసుపు రంగు సొంతం అని చెప్పడం అన్యాయమని తెలిపారు. నిజామాబాద్ జిల్లా ప్రజ లకు పసుపు అంటే చాలా సెంటిమెంట్ అని కవిత స్పష్టం చేశారు. నిజామాబాద్‌లో ఎక్కువ పండించేది పసుపు పంటేనని తేల్చి చెప్పారు.అంతేకాకుండా ప్రతీ ఆడబిడ్డకు పసుపు అంటే ఒక సెంటిమెంట్ అని తెలిపారు. ఆడబిడ్డలు తమ జీవితాంతం పసుపు, కుం కుమలు ఉండాలని కోరుకుంటారని కల్వకుంట్ల కవిత వెల్లడించారు. పసుపు అంటే వెలుతురు, సమృద్ధి అని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం సమృద్ధిగా ఉండాలని తాను పసుపు రంగును తన జెండాలో పెట్టుకున్నట్లు చెప్పారు. తెలంగాణ జాగృతి నుంచి తెలంగాణ రక్షణ సేన పార్టీని స్థాపించే స్థాయికి తాము ఎదిగామని అందుకే తన జెండా రంగులో జాగృతి జెండాలోని ఆకుపచ్చ రంగును కూడా తీసుకున్నట్లు వివరించారు.తెలంగాణ రైతుల కోసం, మైనారిటీ వర్గాలను కూడా తెలంగాణ రక్షణ సేన రిప్రెజెంట్ చేస్తుందని.. అందుకే ఆకుపచ్చ రంగుకు ఎంచుకున్నట్లు కవిత తెలిపారు. నీలి రంగు అనేది శ్రామికుల రంగు అని వెల్లడించారు. ఎస్సీలు, శ్రామిక వర్గాలు, సామాజిక తెలంగాణ కోసం తమ పార్టీ జెండాలో నీలి రంగు చేర్చినట్లు వివరించారు. కవిత తెలంగాణ రక్షణ సేన పార్టీలో ఆకుపచ్చ రంగుతోపాటు పసుపు పచ్చ జెండాను ఎందుకు ఉంచారని అడిగిన ప్రశ్నకు ఆమె సమాధానం ఇచ్చారు. కవిత కొత్త పార్టీ పెట్టడం వెనుక రేవంత్ రెడ్డి హస్తం ఉందని పలువురు బీఆర్ఎస్ నేతలు విమర్శలు గుప్పించారు.

# హీరో అజిత్ ఇంట్లో విషాదం.. సానుభూతి తెలిపిన పవన్ కళ్యాణ్

**అమరావతి, మే 31:** తమిళ నటుడు , హీరో అజిత్ కుమార్ ఇంట్లో విషాదం చోటుచేసుకుంది. హీరో అజిత్ తల్లి మోహిని మణి శనివారం కన్నుమూశారు. ఈ నేపథ్యంలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ .. అజిత్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. "అజిత్ మాతృమూర్తి మోహిని మణి కన్నుమూశారని తెలిసి చింతిస్తున్నా. మోహిని మణి గారు ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను. మాతృ వియోగపు బాధ నుంచి అజిత్ గారు త్వరగా కోలుకోవాలి. ఆయన కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను." అంటూ పవన్ కళ్యాణ్ తరుపున డిప్యూటీ సీఎం కార్యాలయం ట్వీట్ చేసింది. 85 ఏళ్ల మోహిని గత కొంతకాలంగా వృద్ధాప్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలోనే శనివారం ఉదయం తన స్వగృహంలో తుదిశ్వాస విడిచారు. తల్లి మరణించే సమయానికి అజిత్ దుబాయ్‌లో



ఉన్నారు. విషయం తెలిసిన వెంటనే అజిత్ దుబాయ్ నుంచి బయల్దేరి చెన్నైకు చేరుకున్నారు. అజిత్ కుమార్ తండ్రి కూడా మూడు సంవత్సరాల కిందట కన్నుమూశారు. మోహిని మణికి అజిత్‌తో పాటు అనూప్ , అనిల్ కుమార్ అనే మరో ఇద్దరు కుమారులు ఉన్నారు. మరోవైపు అజిత్ తల్లి మరణించిన సంగతి తెలుసుకుని పలువురు ప్రముఖులు ఆయనను పరామర్శిస్తున్నారు. సోషల్ మీడియా ద్వారా సంతాపం వ్యక్తం చేస్న?న్నారు. మోహిని మణి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నారు. ఈ క్రమంలోనే తమిళనాడు సీఎం విజయ్ స్వయంగా అజిత్ ఇంటికి వెళ్లారు. సీఎం అజిత్ ఇంటికి వెళ్లారు. వీరిద్దరూ కలిసి అజిత్ ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించటం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. తమి ళనాడు ముఖ్యమంత్రిగా విజయ్ బాధ్యతలు చేప ట్టిన తర్వాత త్రిషతో కలిసి కనిపించటం ఇదే తొలిసారి. కారులో అజిత్ నివాసానికి చేరుకున్న ఇద్దరూ.. మోహిని మణి భౌతిక కాయానికి నివాళులు అర్పించారు. అనంతరం అజిత్ కుటుంబసభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ వీడియోలు ఇప్పుడు నెట్టింట వైరల్ అవతోంది. మరోవైపు అజిత్, విజయ్ తమిళ సిని రంగంలో ఒకప్పుడు రైవల్స్‌గా పేరొందారు.

# నీ డ్రామాలు ఇక చెల్లవు.. జగన్‌పై నారా లోకేశ్ ధ్వజం

**అమరావతి, మే 31 :** దివంగత మాజీ సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాన్ని నంద్యాల జిల్లాలో ఓ వ్యక్తి ధ్వంసం చేశాడు. ఈ ఘటనపై ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యశాఖల మంత్రి నారా లోకేశ్ కీలక వ్యాఖ్యలు చేశారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై లోకేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా ఆయన పోస్టుపెట్టారు. 'హ్యాష్ ట్యాగ్‌లతో పోస్టు చేశారు. జగన్ రాజకీయ ప్రయోజనాల కోసం వరుస



నాటకాలు ఆడుతున్నారని విమర్శించా రు. ప్రజలు ఇటువంటి రాజకీయ డ్రామాలను తిరస్కరించినప్పటికీ వాటిని కొనసాగిస్తున్నారని ధ్వజమెత్తారు. గతంలో జరిగిన కొన్ని సంఘటనలను ప్రస్తావించారు.'బాబాయి గుండెపోటు, కోడి కత్తి, గులకరాయి నాటకాల రాయుడు జగన్' అంటూ విమర్శించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేందుకు వైసీపీ కార్యకర్తలను ప్రేరేపిస్తున్నారని ఆరోపించారు. నంద్యాలలో వైఎస్సార్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన జమ్ములయ్య అనే వ్యక్తి వైసీపీ నేతల అనుచరుడేనని పోలీసులు గుర్తించారని అన్నారు. ఈ ఘటన వెనుక వైసీపీ కుట్ర ఉందని ఆరోపించారు. ఎన్నిసార్లు బహిర్గతమైనా వైసీపీ నాయకత్వం తమ రాజకీయ విధానాన్ని మార్చుకోవడం లేదని విమర్శించారు. అంతేకాకుండా, రాష్ట్ర రాజకీయాల్లో వైసీపీ అనుసరిస్తున్న విధానాలను 'క్రిమినల్ పాలిటిక్స్'గా అభివర్ణిస్తూ, ప్రజలు వాస్తవాలను గమనించాలని లోకేశ్ పిలుపునిచ్చారు.

# ఈ జిల్లాల్లో పిడుగులతో కూడిన వర్షం

**అమరావతి, మే 31:** రాగల మూడు గంటల్లో పలు జిల్లాల్లో పిడుగులతో కూడిన మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ వెల్లడి ంచారు. కృష్ణా, గుంటూరు, బాపట్ల జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరిం చారు. అంతేకాకుండా.. 40 నుంచి 50 కిలో మీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని తెలిపారు. ఈ నేపథ్యంలో ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. చెట్లు, విద్యుత్ స్తంభాలు, భారీ హోర్డింగ్స్ కింద నిలబడవద్దని ప్రజలకు సూచి ంచారు. అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు విపత్తు నిర్వహాణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ చెప్పారు.మరోవైపు కొన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 42 నుంచి 44 డిగ్రీల వరకు నమోదవుతున్నాయి. రాష్ట్రంలో 17 మండలాల్లో వడగాల్పులు వీస్తాయని సంస్థ హెచ్చరించింది.



ఎండల తీవ్రత అధికంగా ఉందని.. ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు బయటకు రావద్దని ప్రజలకు వైద్యులు స్పష్టం చేశారు. డీహైడ్రేషన్ బారిన పడకుండా మజ్జిగ, ఓఆర్ఎస్ తీసుకోవాలని సూచించారు. వాతావరణంలో తేమ వల్ల ఉక్కపోత అధికంగా ఉంటుందని వివరించింది. రాబోయే రెండు రోజులు ఇదే పరిస్థితి ఉండవచ్చని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

# మంత్రాలయంలో విషాదం - తుంగభద్రలో గల్లంతై ఐదుగురు మృతి

**తుంగభద్ర:** వారంతా బంధుల ఇంట్లో నిర్వహించే శుభకార్యానికి వచ్చారు. బంధువులతో సంతోషంగా ముచ్చటించారు. ఆ తర్వాత బాలుడితో సహా ఐదుగురు వ్యక్తులు తుంగభద్ర నది చూసేందుకు వెళ్లారు. అనంతరం నీటిలోకి దిగారు. ఈ క్రమంలో బాలుడు నీటిలో కొట్టుకుపోతుండగా అతడిని కాపాడేందుకు ప్రయత్నించి మరో నలుగురు గల్లంతయ్యారు. దీనిపై సమాచారం అందుకున్న పోలీసులు గాలింపు చర్యలు చేపట్టి ఐదుగురి మృతదేహాలను వెలికితీశారు. ఈ విషాద ఘటన కర్నూలు జిల్లాలో చోటుచేసుకుంది.ఇందుకు సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాంయి. మంత్రాలయంలో కాళప్పాచారి ఇంట్లో ఆదివారం వ్రతం ఉండటంతో శనివారం నాడు బంధువులు వచ్చారు. ఇందులో ఆరుగురు వ్యక్తులు తుంగభద్ర నది చూసేందుకు శనివారం సాయంత్రం వెళ్లారు. ఆ తర్వాత నీటిలోకి దిగారు. ఈ క్రమంలో బాలుడు



యువన్ చంద్ర(5) నీటిలో కొట్టుకుపోతుండగా అతడిని కాపాడేందుకు ప్రయత్నించి ఒకరి తర్వాత ఒకరు నదిలో గల్లంతయ్యారు. అపర్ణ అనే బాలిక ప్రమాదం నుంచి బయటపడి బంధువులకు సమాచారమిచ్చింది.దీనిపై సమాచారం అందుకున్న మంత్రాలయం సీఐ దస్తగిరి బాబు, అగ్నిమాపక అధికారులు, మత్స్యకారుల సహకారంతో ఘటనా స్థలానికి చేరుకొని నదిలో గాలింపు చర్యలు చేపట్టారు. గల్లంతైన వారు వడ్ల సతీష్(25), రాఘవేంద్ర (25), వడ్ల ధను(22), సంధ్య(21)గా గుర్తించారు. శనివారం సాయంత్రం వడ్ల ధను (22) మృతదేహాన్ని వెలికితీశారు. మిగతా వారికోసం రాత్రి 8:30 గంటల వరకు గాలించినా వారి జాడ దొరకలేదు. ఈ క్రమంలోనే ఇదస్తగిరి బాబు, అగ్నిమాపక అధికారులు, వాళ గాలింపు చర్యలు చేపట్టగా యువన్ చంద్ర, సతీష్ చంద్ర, రాఘవేంద్ర, సందస్తగిరి బాబు, అగ్నిమాపక అధికారులు, ృతదేహాలను పోస్ట్?మార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుల్లో సతీష్ చంద్ర, యువన్ చంద్ర తండ్రీ కుమారులు కాగా మిగతా వారంతా దగ్గరి బంధువులు. దీంతో శుభకార్యం జరగాల్సిన ఇంట రోదనలు మిన్నంటాయి. ఈ ఘటనపై జిల్లా ఇంఛార్జ్? మంత్రి నిమ్మల రామానాయుడు, పరిశ్రమలశాఖ మంత్రి భరత్ విచారం వ్యక్తం చేశారు.

# ఏపీ సర్కార్ గుడ్ న్యూస్.. కొత్తగా స్పౌజ్ పింఛన్లు, లబ్ధిదారుల ముంగిటకే పెన్షన్ కానుక

**అమరావతి, మే 31:** ఆంధ్రప్రదేశ్‌లో సామాజిక భద్రతే ధ్యేయంగా అడుగులు వేస్తున్న కూటమి ప్రభుత్వం.. అర్హులైన పేదలకు ప్రతి నెల మొదటి తారీఖునే ఆర్థిక అండను అందించేం దుకు సర్వం సిద్ధం చేసింది. రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా అమ లు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీకి సంబంధించి జూన్ నెలకు గాను ప్రభుత్వం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుం డా.. గడువులోగా నిధులను చేర్చాలనే ఉద్దేశంతో ఏపీ ప్రభుత్వం ఏకంగా రూ. 2,728 కోట్లను ఒకే విడతగా విడుదల చేసింది. జూన్ 1న సోమవారం ఉదయం నుంచే లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు అత్యంత పారదర్శకంగా ఈ నిధులను పంపిణీ చేయనున్నారు.ప్రతి నెలా ఒకటో తేదీనే లబ్ధిదారుల చేతికి ఆర్థిక భరోసా అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం ఈ సారి సచివాలయాల సిబ్బందిని, ప్రత్యేక యంత్రాం గాన్ని అప్రమత్తం చేసింది.



గతంలో పింఛన్ల కోసం వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేది. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఈ విధానాన్ని పూర్తిగా మార్చివేసి.. నేరుగా వారి ముంగిటకే లబ్ధిని చేకూరుస్తోంది. ఉదయాన్నే లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి బయోమెట్రిక్, ఐరిస్ గుర్తింపు ఆధారంగా నూతన పెన్షన్ నగదును అందజేయనున్నారు. ఈ నెల పింఛన్ల పంపిణీలో ప్రభుత్వం మరో మానవీయ కోణాన్ని ప్రదర్శించింది. రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా 5,606 స్పౌజ్ పింఛన్లను మంజూరు చేసింది. 60 ఏళ్లు దాటిన భార్యాభర్తల్లో ఒకరు మరణిస్తే.. జీవించి ఉన్న భాగస్వామికి ఇచ్చే ఈ పింఛన్ల కోసం ప్రత్యేకంగా రూ. 2.24 కోట్లను ప్రభుత్వం కేటాయించింది. దీనివల్ల ఎంతోమంది అర్హులైన, ఆసరా కోల్పోయిన కుటుంబాలకు కొత్తగా ప్రభుత్వ తోడ్పాటు లభించనుంది. రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల మొత్తం 62,34,445 మంది లబ్ధిదారులు ఈ ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను అందుకోనున్నారు. ఇందులో వృద్ధులు, ఒంటరి మహిళలు, వితంతువులు, చేనేత, గీత కార్మికులు, ఎయిడ్స్ బాధితులు, తీవ్రమైన అనారోగ్య సమస్యలతో బాధపడుతు న్న దివ్యాంగులు ఉన్నారు. రాష్ట్రంలో తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు, బడ్జెట్ లోటు ఉన్నప్పటికీ వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం వెనకడుగు వేయకుండా అండగా నిలుస్తోంది.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ వస్తోంది. ఇప్పటివరకు కేవలం సామాజిక భద్రతా పింఛన్ల కోసమే ఏపీ ప్రభుత్వం రికార్డు స్థాయిలో రూ. 65,886.57 కోట్లను ఖర్చు చేయడం విశేషం. ఇంత భారీ ఎత్తున నిధులను సంక్షేమానికి మళ్లించడం రాష్ట్ర చరిత్రలోనే సరికొత్త రికార్డుగా నిలిచింది. లబ్ధిదారులకు ఎక్కడా సాంకేతిక సమస్యలు రాకుండా ఉండేందుకు గాను గ్రామ, వార్డు సచివాలయా ల్లో ప్రత్యేక హెల్ప్ డెస్క్‌లను కూడా ఏర్పాటు చేశారు. ఎండల తీవ్రత దృష్ట్యా లబ్ధిదారులను సచివాలయాలకు రప్పించకుండా.. నూటికి నూరు శాతం ఇళ్ల వద్దే పంపిణీ పూర్తి చేయాలని ఉన్నతాధికారులు క్షేత్రస్థాయి సిబ్బందిని ఆదేశించారు.

# పోలీసులపై దాడులు సహించం.. నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటాం

**విశాఖపట్నం, మే31 :** విధి నిర్వహణలో ఉన్న పోలీసుపై దాడి జరగడం దురదృష్టకరమని హోంమంత్రి వంగలపూడి అనిత వ్యాఖ్యానిం చారు. హోంగార్డ్ వెంకటరమణపై కొంతమంది కత్తితో దాడి చేశారని పేర్కొన్నారు. ఈ ఘట నలో వెంకటరమణకు గాయాల య్యాయని చెప్పుకొచ్చారు. షీలానగర్ కిమ్స్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న హోంగార్డును.. హోంమం త్రి అనిత (ఆదివారం) పరామర్శి ంచారు. లంకెలపాలెం వద్ద విధి నిర్వహణలో ఉన్న హోంగార్డుపై కొం తమంది దాడి చేశారు. ఈ ఘటనలో హోం గార్డు వెంకటరమణకు గాయాలయ్యాయి. ఆ యన ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి అనిత తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆమె ఆదేశించారు. వెంకటరమణ కుటుంబ సభ్యు లకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా హోం మంత్రి అనిత మాట్లాడారు. తక్షణమే పోలీ సులు స్పందించి ఆస్పత్రిలో ఆయనను చేర్పిం చారని తెలిపారు. వైద్యుల



పర్యవేక్షణలో వెంకట రమణ చికిత్స పొందుతున్నారని అన్నారు. ఈ ఘటనకు పాల్పడిన నిందితులను అరెస్ట్ చేశామని.. చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటున్నామని అనిత చెప్పారు. ఇలాంటి సంఘటనలు జరిగేటప్పుడు పోలీసులు అప్రమ త్తంగా ఉండాలని సూచించారు. ఇలాంటి ఘట నలు మళ్లీ పునరావృతం కాకుండా పటిష్ఠమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. పోలీసులకు ప్రజలు కూడా సహకరించాలని సూచించారు. పోలీసులు ఎంతో కష్టపడి విధులు నిర్వహిస్తున్నారని హోంమంత్రి అనిత పేర్కొన్నారు.

# క్రీడల్లో నిజాయతీగా ఆడినవారికి ఉద్యోగాలొస్తాయనడానికి మేమే నిదర్శనం



**అమరావతి, మే31:** మెగా డీఎస్సీ–2025 నిర్వహణపై వస్తున్న వదంతులను నమ్మవద్దని ప్రజలకు ఉపాధ్యాయులు సూచించారు. ఈ డీఎస్సీ నిర్వహణపై జరుగుతున్న దుష్ప్రచారాలను వారు ఖండించారు. ఈ వదంతులను నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆదివారం అమరావతిలో మెగా డీఎస్సీ–2025 స్పోర్ట్స్ కోటాలో నియామకం పొందిన ఉపాధ్యాయులు ఒక వీడియో విడుదల చేశారు. వేలాది మంది నిరుద్యోగులు నాలుగైదేళ్లు కష్టపడి చదివితే ఈ అవకాశం వచ్చిందని వారు వివరించారు. తమకు ఏ ఏ క్రీడల్లో ప్రావీణ్యం ఉందో ఈ సందర్భంగా ఉపాధ్యాయులు సోదాహరణగా వివరించారు.అన్యాయంగా నిరుద్యోగుల జీవితాలతో ఆడుకోవద్దంటూ దుష్ప్రచారం చేసేవారికి ఉపాధ్యాయులు హితవు పలికారు. ప్రతిభ చూపిన వారికి ఈ డీఎస్సీలో న్యాయం జరిగిందన్నారు. ప్రస్తుతం జరుగుతున్న అవాస్తవాలను ఖండించేందుకు తమ వంతుగా ముందుకొచ్చామని ఉపాధ్యాయులు వివరించారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన మద్దతు గత ప్రభుత్వం తమకు ఇవ్వలేదన్న టీచర్లు ఆవేదన వ్యక్తం చేశారు. జాతీయ స్థాయిలో ఆడిన తమకు ఈ ఉద్యోగాలు వచ్చాయని స్పష్టం చేశారు. క్రీడల్లో నిజాయతీగా ఆడినవారికి ఉద్యోగాలొస్తాయనడానికి తామే నిదర్శనమని వారు తెలిపారు.

# ధవళేశ్వరం బ్యారేజీ నుంచి ఖరీఫ్‌కు సాగునీరు విడుదల - హర్షం వ్యక్తం చేసిన రైతులు

**ధవళేశ్వరం:** నీటిపారుదల వ్యవస్థపై కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో రైతులకు ఎంతో మేలు జరుగుతోందని మంత్రి కందుల దుర్గేశ్ ఈ సందర్భంగా వెల్లడించారు. ధవళేశ్వరం బ్యారేజీ నుంచి ఖరీఫ్‌కు ఆయన సాగునీరు విడుదల చేశారు. అనంతరం మంత్రి దుర్గేశ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుల మేలును కోరే ప్రభుత్వమని ప్రస్తావించారు. మంత్రి కందుల దుర్గేశ్?తో పాటు కూటమి ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకు ముందు ధవళేశ్వరం బ్యారేజీ వద్ద ప్రత్యేకపూజలను నిర్వహించారు. ఆపై గోదావరికి జలహారతి ఇచ్చి మీట నొక్కి



నీటిని విడుదల చేశారు. తూర్పు డెల్టా కాలువకు నీటి విడుదలతో తూర్పుగోదావరి, కోనసీమ, కాకినాడ జిల్లాల్లో ఆయకట్టు రైతులు ఎంతగానో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఖరీఫ్‌కు సాగునీరు విడుదల: తుపానులు, ప్రకృతి వైపరీత్యాల నుంచి రైతులు నష్టపోకు ండా ఉండేందుకు ముందస్తు సాగు విధానాన్ని కూటమి ప్రభుత్వం అమల్లోకి తెచ్చిందని మంత్రి కందుల దుర్గేశ్ అన్నారు. దీనికోసం గోదావరి డెల్టా కు ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి ఒకరోజు ముందే సాగునీరు విడుదల చేసిందన్నారు. ధవళేశ్వరంలోని సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజీ వద్ద ప్రత్యేక పూజలు చేసిన అనంతరం మంత్రి కందుల దుర్గేష్ కాలువలకు సాగునీటిని విడుదల చేశారు. అంబేద్కర్ కోనసీమ, కాకినాడ, తూర్పుగోదావరి జిల్లాలకు చెందిన ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు గోదావరి డెల్టాకు నీరు విడుదల చేస్తున్నట్లు మంత్రి కందుల దుర్గేశ్ తెలిపారు. రైతులు నాట్లు తొందరగా వేసుకోవాలని సూచన: ప్రస్తుతం తూర్పు, పశ్చిమ డెల్టా కాలువలకు నీరు విడుదల చేస్తున్నామని, 15 రోజుల్లో కాలువల మరమ్మతులు పూర్తి కాగానే దశలవారీగా మిగిలిన కాలువలకు నీరు విడుదల చేస్తామన్నారు. ముందస్తు నీటి విడుదల వల్ల ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల్లో ముందుగానే వరి చేసుకునే అవకాశం లభిస్తుం దన్నారు.

# సీడీఎస్?గా బాధ్యతలు స్వీకరించిన జనరల్ ఎన్.ఎస్.రాజా సుబ్రమణి

భారత నూతన చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్)గా జనరల్ ఎన్.ఎస్. రాజా సుబ్రమణి ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. జనరల్ అనిల్ చౌహాన్ పదవీకాలం మే 30న ముగిసిన నేపథ్యంలో ఆయన స్థానంలో రాజా సుబ్రమణి నియమితులయ్యారు. బాధ్యతల స్వీకరణ సందర్భంగా దిల్లీలోని సౌత్ బ్లాక్ లాన్స్‌లో జనరల్ రాజా సుబ్రమణికి త్రివిద దళాలు గౌరవ వందనాన్ని సమర్పించాయి. అనంతరం దేశ రాజధానిలోని అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించారు. పాకిస్థాన్, చైనా వ్యవహారాల్లో నిపుణుడిగా గుర్తింపు పొందిన సుబ్రమణి, నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ సెక్రటేరియట్(ఎన్ఎస్‌సీఎస్)లో సైనిక సలహాదారుగా సేవలు అందించారు. గతేడాది జులై 31న వైస్ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్‌గా ఆయన పదవీ విరమణ చేశారు.'సాయుధ బలగాల్లో స్వదేశీ ఆయుధాల అభివృద్ధిని వేగవంతం చేస్తాం'సీడీఎస్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం సుబ్రమణి మీడియాతో మాట్లాడారు. సైనిక దళాల బలోపేతం, త్రివిధ దళాల మధ్య సమన్వయం, ఏకీకరణకు సంస్థాగతంగా సంస్కరణలు తేవడమే తన లక్ష్యమని ఆయన



స్పష్టంచేశారు. దేశ సార్వభౌమత్వాన్ని, ప్రాదేశిక సమగ్రతను పరిరక్షిం చడానికి కట్టుబడి ఉన్నామని వెల్లడించారు. సాయుధ దళాలు అంకితభావం, ధైర్యం, వృత్తి నైపుణ్యంతో దేశానికి సేవ చేయడం కొనసాగిస్తాయని, ఈ మేరకు దేశ ప్రజలకు హామీ ఇస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కాగా, రాజా సుబ్రమణి సీడీఎస్ పదవితో పాటు భారత ప్రభుత్వ రక్షణ మంత్రిత్వ శాఖ పరిధిలోని 'డిపార్ట్‌మెంట్ ఆఫ్ మిలిటరీ అఫైర్స్' సెక్రటరీగా కూడా బాధ్యతలను నిర్వర్తించనున్నారు."భారత చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్‌గా బాధ్యతలు స్వీకరించడం నాకు గౌరవంగా ఉంది. సాయుధ దళాలపై దేశం ఉంచిన నమ్మకానికి మేం కృతజ్ఞులం. భారతదేశ భద్రతను బలోపేతం చేసే 'సమగ్ర దేశ విధానంలో' భాగంగా మేం, భారత సైన్యం, నౌకాదళం, వైమానిక దళం, రక్షణ మంత్రిత్వ శాఖ, వ్యూహాత్మక సంస్థలు, సంబంధిత వర్గాలన్నీ ఐక్యంగా నిలుస్తాం. ఈ ప్రయాణంలో ఆదర్శప్రాయమైన నాయకత్వాని కి, సహకారానికిసంస్థలు, సంబంధిత వర్గాలన్నీ గాను, నా విశిష్ట పూర్వాధికారులైన దివంగత జనరల్ బిపిన్ రావత్, జనరల్ అనిల్ చౌహాన్‌లకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మన సైనికులు, నావికులు, వాయుసేన యోధుల ధైర్యాన్ని, వృత్తి నైపుణ్యాన్ని మేం ఎప్పుడు గుర్తుంచుకుంటాం. వారి శిక్షణ, సంక్షేమం మా ప్రథమ ప్రాధాన్యతగా ఉంటుంది. వారి శౌర్యం, త్యాగం, దేశభక్తి మనకు స్ఫూర్తినిస్తూనే ఉంటాయి. మన మాజీ సైనికులు, వీరనారీల సంక్షేమానికి మేం కట్టుబడి ఉన్నాం. సాయుధ దళాలు అంకితభావం, ధైర్యం, గౌరవం, వృత్తి నైపుణ్యంతో దేశానికి సేవ చేస్తూనే ఉంటాయని నేను భారత పౌరులకు హామీ ఇస్తున్నాను.'- ఎన్ఎస్ రాజా సుబ్రమణి, భారత నూతన చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్'ఆత్మనిర్భరత మన జాతీయ భద్రతకు కేంద్ర స్తంభం'మరోవైపు, ఆత్మనిర్భరత గురించి కూడా సీడీఎస్? మాట్లాడారు. "ఆత్మనిర్భరత మన జాతీయ భద్రతకు కేంద్ర స్తంభం. ఆత్మనిర్భరత, ఇన్నోవేషన్ అనే దార్శనికతను అమలు చేయడానికి మేం కట్టుబడి ఉన్నాం. సాయుధ దళాల పరివర్తన, జాయింట్‌నెస్, సినర్జీ, ఇంటిగ్రేషన్‌ను పెంపొందించే దృష్టి కేంద్రీకరిస్తాం. అలాగే, మన సాయుధ దళాల్లో స్వదేశీ ఆయుధాల అభివృద్ధి, ప్రవేశం, ఏకీకరణను వేగవంతం చేస్తాం. ఆలోచన, కార్యచరణలో నూతనత్వం మన సామర్థ్యానికి, అభివృద్ధికి చోదకశక్తిగా ఉంటాయి. సైన్యం, పరిశ్రమ, విద్యాసంస్థలు, స్టార్టప్‌లు, పరిశోధనా వ్యవస్థల మధ్య అధిక సహకారం ఆధునీకరణకు కీలక చోదకశక్తిగా ఉంటుంది. మన జాతీయ ప్రయోజనాలను కాపాడటంలో మన సాయుధ దళాలు నిరంతరం వృత్తి నైపుణ్యాన్ని, కార్యాచరణ నిర్ణయాత్మకతను ప్రదర్శించాయి" అని సుబ్రమణి తెలిపారు.

# దమ్ముంటే నాతో బంగ్లా ఖాళీ చేయించండి.. బీహార్ సర్కారుకు రబ్రీదేవి సవాల్


**బీహార్ :**ప్రభుత్వ బంగ్లా వివాదం మరోసారి తీవ్రరూపం దాల్చింది. మాజీ ముఖ్యమంత్రి, ఆర్జేడీ నేత రబ్రీదేవి ఉం టున్న అధికారిక నివాసాన్ని ఖాళీ చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీచేయగా.. ఆమె అందుకు ససేమిరా అంటున్నారు. దమ్ముంటే తనను బలవంతంగా ఖాళీ చేయించాలని ప్రభుత్వానికి ఆమె సవాల్ విసిరారు. ఈ పరిణామంతో ఎన్డీఏ ప్రభుత్వానికి, ఆర్జేడీకి మధ్య మాటల యుద్ధం ముదిరింది.పట్నాలోని 10 సర్క్యులర్ రోడ్ బంగ్లాలో రబ్రీదేవి దశాబ్దానికిపైగా నివసిస్తున్నారు. అయితే ఈ నెల 27న భవన నిర్మాణ శాఖ జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం ఈ బంగ్లాను పాడి, మత్స్యశాఖ మంత్రి నంద్ కిశోర్ రామ్‌కు కేటాయించారు. ఈ ఉత్తర్వులు వచ్చినప్పుడు సెలవుపై ఉన్న రబ్రీదేవి, తిరిగి పట్నా విమానాశ్రయానికి చేరుకోగానే ఈ విషయంపై మీడియా ప్రశ్నించింది. దాంతో ఆమె తీవ్రంగా స్పందించారు. 'సామ్రాట్ చౌదరి ముఖ్యమంత్రి అయినందుకు చాలా ఉత్సాహంగా ఉన్నట్టున్నారు. దమ్ముంటే వాళ్ల



ప్రభుత్వమే నన్ను బలవంతంగా ఖాళీ చేయించాలి. నేను మాత్రం ఇల్లు ఖాళీ చేయను' అని స్పష్టంచేశారు.గతంలో నితీశ్ కుమార్ నేతృత్వంలోని ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి హోదాలో ఆమెకు ఈ బంగ్లాను కేటాయించింది. అయితే ఇప్పుడు ఖాళీ చేయాలని కోరడం రాజకీయ కక్ష సాధింపేనని ఆర్జేడీ ఆరోపిస్తోంది. ఈ వివాదంపై భవన నిర్మాణ శాఖ మంత్రి లేషి సింగ్ స్పందిస్తూ.. శాసనమండలి ప్రతిపక్ష నేతగా రబ్రీదేవికి 39, హార్డింగ్ రోడ్ బంగ్లాను ఇదివరకే కేటాయించామని, ఆమె అక్కడికి మారితే మంచిదని సూచించారు.

# ముగ్గురు భక్తుల మృతి.. ఒకరు తెలంగాణ వాసి

**ఉత్తరాఖండ్:** సాగుతున్న కేదార్‌నాథ్ యాత్ర సందర్భంగా విషాదం చోటు చేసుకుంది. వాతావరణం సరిగ్గా లేకపోవడం, అనారోగ్యం కారణంగా ముగ్గురు భక్తులు మరణించారు. వారిలో ఒకరు తెలంగాణకు చెందిన భక్తుడు ఉన్నాడు. భారీ వర్షాలు, కొండ చరియలు విరిగిపడటం వంటి కారణాలతో కేదార్‌నాథ్ యాత్రను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది.ఉత్తరాఖండ్‌లోని రుద్రప్రయాగ్ ప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. కొండ చరియలు విరిగిపడటం వంటి కారణాలతో యాత్ర సాగడం లేదు. దీంతో ఎక్కడికక్కడ యాత్రను తాత్కాలికంగా నిలిపివేసినట్లు స్టేట్ ఎమర్జెన్సీ ఆపరేషన్స్ సెంటర్ (ఎస్ఈఓసీ) వెల్లడించింది. మృతులు ముగ్గురు రుద్రప్రయాగ్ ప్రాంతంలోనే ప్రాణాలు కోల్పోయారు. బాధితుల్లో గోపాల్ మిశ్రా (76) యాత్రకు వెళ్లి తిరిగి వస్తుండగా అనారోగ్యం కారణంగా



మరణించారు. నవగంజి లక్ష్మన్‌జీ ఠాకూర్ (52) అనే వ్యక్తి యాత్రకు వెళ్తుండగా ప్రాణాలు కోల్పోయాడు. తెలంగాణలోని హైదరాబాద్‌కు చెందిన బలగాని బలరాజ్ (49) కూడా అనారోగ్యం కారణంగా మరణించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం అక్కడ వాతావరణ సరిగ్గా లేకపోవడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. భక్తులు వెళ్లే రూట్లను మూసివేసి, వారికోసం వసతులు ఏర్పాటు చేశారు. విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. భక్తులు అధికారులు సూచించిన చోట మాత్రమే ఉండాలని కోరారు.

# హెల్మెట్ పెట్టుకోకపోయి ఉంటే అభిషేక్ చనిపోయేవాడు

**సోనార్‌పూర్:** తన మేనల్లుడు, టీఎంసీ ఎంపీ అభిషేక్ బెనర్జీపై జరిగిన దాడిపై బంగాల్ మాజీ సీఎం మమతా బెనర్జీ స్పందించారు. సోనార్‌పుర్‌లో అభిషేక్ బెనర్జీపై జరిగిన దాడి తర్వాత ఆయన ఛాతీలో రక్తపు గడ్డలు ఏర్పడ్డాయని తెలిపారు. ఎవరో అభిషేక్‌కు హెల్మెట్ పెట్టకపోయి ఉంటే ఆయన చనిపోయి ఉండేవాడని ఆరోపించారు. ప్రజలు రాళ్లు విసరడం, శారీరకంగా దాడి చేయడం వల్ల తన మేనల్లుడి ఛాతీ, పక్కటెముకల ప్రాం తంలో గాయాలయ్యాయని పేర్కొన్నారు. అభిషే క్‌కు సరైన చికిత్స అందించకుండా ఉండేం దుకు ఆస్పత్రులపై పైనుంచి ఒత్తిడి ఉందని విమర్శించారు.పోలీసులు భద్రత కల్పించలేకపోయారు : మమతఅభిషేక్‌కు చికిత్సను విశ్వసనీయ వైద్యులు తమ కుటుంబ వైద్యుల పర్యవేక్షణలోనే కొనసాగించాలని మమతా బెనర్జీ కోరారు. అభిషేక్ సోనార్‌పుర్ పర్యటన గురించి పోలీసులకు ముందస్తు సమాచారం ఉన్నప్పటికీ, వారు ఎందుకు తగిన భద్రత ఏర్పాట్లు కల్పించలేకపోయారని ప్రశ్నించారు. హింసను సృష్టించేందుకే బీజేపీ బయటి వ్యక్తులను





రప్పించిందని ఆరోపించారు. బీజేపీ చట్ట ప్రకారం పనిచేయాలని కోరారు. కాషాయం పార్టీ కనీసం ఎవరినీ చికిత్స పొందనీయడం లేదని ఆరోపించారు. ఆస్పత్రికి వచ్చినవారిలో ఎవరికి చికిత్స చేయాలి? ఎవరికి చేయకూడదు? అనే దానికి బీజేపీ నుంచి అనుమతి కావాలని మండిపడ్డారు. అంత అమానవీయంగా బీజేపీ తయారయ్యిందని ఫైర్ అయ్యారు."నిజంగా అభిషేక్‌ను ఆస్పత్రిలో చేర్చాల్సిన అవసరం లేకపోతే అతడిని మొదట ఐసీయూకి ఎందుకు తరలించారు. పలు వైద్య పరీక్షలు, స్కాన్‌లు చేయించుకోమని ఎందుకు సలహా ఇచ్చారు? అభిషేక్‌ను పరీక్షించిన డాక్టర్లు పలు గాయాలను గమ నించారు. తక్షణ వైద్య పరీక్షలు చేయించుకోమని అభిషేక్‌కు సలహా ఇచ్చారు. అభిషేక్ ముఖం, వీపు, ఛాతీ, మెడపై పలు బలమైన గాయాలయ్యాయి. గాయపడిన రోగికి చికిత్స అందించే విషయచేయి ంచుకోమని అభిషేక్‌కు ంలో వైద్యులు, ఆస్పత్రి అధికారులపై ఒత్తిడి తేవడం అత్యంత ఆందోళనకరమైన అంశం. రోగిని ఆస్పత్రిలో చేర్చుకోవడం, డిశ్చార్జ్ చేయడం, చికిత్స అందించడం వంటి నిర్ణయాలు పూర్తిగా వైద్యులకు సంబంధించిన అంశంగా ఉండాలి. రాజకీయాలను రాజకీయంగానే ఎదుర్కోవాలి. రాజకీయ విభేదాలకు హింస, బెదిరింపులు, ఆయుధాలు ఏమాత్రం పరిష్కారం కావు. బీజేపీ అభిషేక్ బెనర్జీకి చికిత్స అందకూడదనే ఉద్దేశంతో అన్ని ఆస్పత్రులను బెదిరిస్తోంది. నేను ఓ ఆస్పత్రి నిర్వాహకుడితో కూర్చున్నప్పుడు తనకు పోలీసుల నుంచి బెదిరింపు ఫోన్ కాల్స్ వస్తున్నా యని ఆయన నాతో చెప్పారు. వైద్యులు బాధలో ఉన్నారు. వారిపై ఒత్తిడి ఉంది. రాహుల్ గాంధీ నాకు ఫోన్ చేశారు. అభిషేక్ బెనర్జీని చికిత్స కోసం హైదరాబాద్‌కు గానీ లేదా మరెక్కడికైనా తరలించమని సూచించారు "-మమతా బెనర్జీ, మాజీ సీఎనాపై దాడికి బీజేపీయే కారణం : అభిషేక్తనపై దాడికి బంగాల్‌లో ఇటీవలే అధికారంలోకి వచ్చిన బీజేపీయే కారణమని అభిషేక్ బెనర్జీ ఆరోపించారు. ఇదంతా బీజేపీ ప్రేరేపిత చర్యే అని మండిపడ్డారు. ఇదేనా బీజేపీ ప్రజాస్వామ్య నమూనా? ఎన్నికలు జరిగి కనీసం నెల రోజు లు కూడా గడవకముందే ఇలా చేస్తున్నారని విమర్శించారు. తన రాజకీయ ప్రత్యర్థులను హత్య చేయాలని బీజేపీ చూస్తోందని ఆరోపి ంచారు. కాగా, అభిషేక్‌పై దాడి ఘటనలో ఐదుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు.

# బిల్డింగ్ కూలి నలుగురు మృతి.. 16 గంటలకుపైగా సహాయక చర్యలు

**న్యూఢిల్లీ:** ఐదంతస్తుల బిల్డింగ్ కూలిన ఘటనలో నలుగురు మరణించారు. శిథిలాల కింద చిక్కుకున్న వారిలో పది మందిని రక్షించారు. సుమారు 16 గంటలకుపైగా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. దక్షిణ ఢిల్లీలోని సాకేత్ మెట్రో స్టేషన్ సమీపంలోని ఐదు అంతస్తుల భవనం శనివారం సాయంత్రం కూలిపోయింది. పోలీసులు, అధికారులు, ఫైర్ సిబ్బంది అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. శిథిలాల కింద చిక్కుకున్న వారిని రక్షించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇప్పటి వరకు పది మందిని కాపాడారు. నలుగురు వ్యక్తుల మృతదేహాలను బయటకు తీశారు.కాగా, కూలిన ఐదంతస్తుల బిల్డింగ్‌లో ఒక కోచింగ్ ఇన్‌స్టిట్యూట్, కేఫ్‌లు, పలు కార్యాలయాలు ఉన్నాయి. పని దినాల్లో ఆ భవనంలో సుమారు 200 నుంచి 300 మంది వరకు ఉద్యోగులు ఉండేవారని స్థానికులు తెలిపారు. వారాంతం



కావడంతో ఎక్కువ మంది మరణించే ప్రమాదం తప్పిందని చెప్పారు. ఆ బిల్డింగ్ పై అంతస్తులో నిర్మాణ పనులు జరుగుతున్నాయని ఆరోపించారు.మరోవైపు వైద్య ప్రవేశ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు తరచుగా వచ్చే బిల్డింగ్ పక్కనే ఉన్న రేకుల షెడ్డు క్యాంటీన్‌పైనా శిథిలాలు పడ్డాయి. దీంతో ఎంత మంది చిక్కుకున్నారో అన్నది తెలియడం లేదు. భారీ యంత్రాలు, హైడ్రాలిక్ కట్టర్లు, కెమెరాలు, జాగిలాల ద్వారా శిథిలాల కింద చిక్కుకున్న వారిని గుర్తించేందుకు రెస్క్యూ సిబ్బంది ప్రయత్నిస్తున్నారు.ఢిల్లీ సీఎం రేఖా గుప్తా ఆదివారం సంఘటనా స్థలాన్ని సందర్శించారు. పరిసరాల్లోని శిథిలావస్థలో ఉన్న, ప్రమాదకరమైన భవనాలను తనిఖీ చేసి చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, బాధ్యులైన అధికారులపైనా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కూలిన బిల్డింగ్ యజమానిపై మానవ హత్యతో పాటు పలు సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. అతడ్ని అరెస్ట్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారు.

# ఆ రాగి శాసనాలు భారత్‌కు గర్వకారణం.. మన్ కీ బాత్‌లో ప్రధాని మోదీ


**న్యూఢిల్లీ:**భారత అథ్లెట్ ( గుర్విందర్ సింగ్ ) పై ప్రధాని నరేంద్ర మోదీ () ప్రశంసలు కురిపించారు. రాం లో జరిగిన జాతీయ సీనియర్ అథ్లెటిక్స్ ఫెడరేషన్ పోటీల గురించి ఆదివారం మన్‌కీ బాత్ 134వ ఎపిసోడ్‌లో ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు. వందమీటర్ల పరుగులో రికార్డులు సృష్టించిన అథ్లెట్లు గుర్విందర్, అనిమేష్ తో ఆయన నేరుగా మాట్లాడారు. కేవలం రెండు రోజుల్లోనే 100 మీటర్ల పరుగు పందెంలో జాతీయస్థాయిలో మూడు రికార్డులు సృష్టించామని మోదీ అన్నారు.ఈ అద్భుతమైన ఘనత సాధించిన ఇద్దరు అథ్లెట్లు గుర్విందర్ సింగ్, అనిమేష్‌కు అభినందనలు తెలిపారు. మోదీ పర్యటన సందర్భంగా ఇటీవల 'అనైమంగళం' రాగి శాసనాలను నెదర్లాండ్స్ ప్రభుత్వం భారత్‌కు తిరిగి అప్పగించింది. ఇది భారతీయులు గర్వించదగిన విషయమని మోదీ అన్నారు. ఇక, ఉత్తరప్రదేశ్‌లోని ఓ కాలువలో చిక్కుకుపోయిన డాల్ఫిన్‌ను కొందరు దాదాపు 13 గంటలపాటు శ్రమించి రక్షించారు. దీనికి సంబంచిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యింది. ప్రధాని మోదీ ఈ సంఘటనను కూడా మన్‌కీ బాత్‌లో



ప్రస్తావించారు.గంటలపాటు శ్రమించి డాల్ఫిన్‌ను కాపాడిన వారిని అభినందించారు. ఈ సహాయక చర్యల్లో కేంద్రం ఇటీవల కొత్తగా ప్రవేశపెట్టిన డాల్ఫిన్ అంబుల్స్ కీలకపాత్ర పోషించినట్లు తెలిపారు. కేరళలోని ఆలువా ప్రాంతంలో స్విమ్మింగ్ క్లబ్ సేవలను మోదీ ప్రశంసించారు. ఈ క్లబ్ ద్వారా ఇప్పటి వరకు 15 వేల మందికి పైగా శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఎండల తీవ్రత దృష్ట్యా తీసుకోం బయటకు వెళ్లాల్సి వస్తే తాగునీరు వెంట ఉంచుకోవాలన్నారు. ఆయా రాష్ట్రాల్లో ఎండల నుంచి రక్షణ కోసం వాడే పానీయాలు మామిడి పండ్లు, మజ్జిగ, షర్బత్, బేల్‌పనా గురించి ఆయన ప్రస్తావించారు.

# లెబనాన్‌లోని బ్యూఫోర్ట్ క్యాజిల్‌ను స్వాధీనం చేసుకున్న ఇజ్రాయెల్ దళాలు

**ఇజ్రాయెల్ :** దక్షిణ లెబనాన్ లోని బ్యూఫోర్ట్ క్యాజిల్ ను ఇజ్రాయెల్‌కు చెందిన గోలానీ బ్రిగేడ్ దళాలు స్వాధీనం చేసుకొన్నాయి. అనంతరం బ్యూఫోర్ట్ క్యాజిల్‌పై ఇజ్రాయెల్ పతాకాలను ఎగురవేశాయి. 1982లో లెబనాన్‌తో తొలి యుద్ధంలో ఇజ్రాయెల్ దళాలు ఈ కోటను మొదటిసారి స్వాధీనం చేసుకొన్నాయి. అప్పుడు కూడా గోలానీ బ్రిగేడ్ దళాలే పాలస్తీనా లిబరేషన్ ఆర్గనైజేషన్ దళాలతో పోరాడి కోటను ఆక్రమించాయి. నాటి నుంచి 2000 సంవత్సరం వరకు ఈ కోట ఇజ్రాయెల్ ఆధీనంలోనే ఉంది.ఆ తర్వాత లెబనాన్ ఆధీనంలోకి వచ్చింది. తాజాగా ఇజ్రాయెల్‌పై హమాస్ దళాలు భారీగా దాడులు చేసిన మర్నాడే తిరిగి ఈ కోటను ఐడీఎఫ్ స్వాధీనం చేసుకుంది. దక్షిణ లెబనాన్, ఉత్తర ఇజ్రాయెల్‌పై నిఘా పెట్టడానికి ఈ కోట అత్యంత వ్యూహాత్మక ప్రదేశం. ఈ ప్రాంతంలోని రాకెట్ లాంచింగ్ వ్యవస్థలపై తాము దృష్టి పెట్టబోతున్నట్లు ఇజ్రాయెల్ బలగాలు వెల్లడించాయి. 'బ్యాటిల్ ఆఫ్ బ్యూఫోర్ట్' ముగిసిన 44 ఏళ్ల తర్వాత



ఇజ్రాయెలీ దళాలు తిరిగి ఆ కోటపై పతాకాలను ఎగురవేశాయని ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఇజ్రాయెల్ కట్జ్ ప్రకటించారు.ఈ కోటను స్వాధీనం చేసుకోవడానికి యుద్ధ విమానాల సాయంతో ఇజ్రాయెల్ దళాలు భారీ ఎత్తున బాంబింగ్ నిర్వహించాయి. అదేవిధంగా భూతల పోరాటం కూడా చేశాయి. చివరకు కోటను దక్కించుకున్నాయి.

# ఇరాన్‌తో శాంతి ఒప్పందం కుదిరే అవకాశం

**అమెరికా:** ఇరాన్‌తో శాంతి ఒప్పందం కుదిరే అవకాశం ఉందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి వెల్లడించారు. చర్చలు విఫలమైతే సైనిక చర్య ఎల్లప్పుడూ ఒక ప్రత్యా మ్నాయంగా ఉంటుందని తేల్చిచెప్పారు. ఏ ఒప్పందమైనా అణ్వాయుధాలు ఉండవనే హామీతోనే జరగాలని ఓ వార్తా సంస్థకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన స్పష్టం చేశారు. ఒక గొప్ప ఒప్పందాన్ని కుదుర్చుకుంటున్నామన్న ఆయన, కుదరకపోతే సైనికపరంగా ఈ అంశాన్ని ముగించేస్తామన్నా రు.వెనిజువెలా సహా గతంలో జరిగిన సైనిక చర్యలను గుర్తుచేసిన ట్రంప్, వాటిని ఒక్క రోజు విజయాలుగా అభివర్ణించారు. సంతృప్తికరమైన ఒప్పందం కుదిరితే సైనిక చర్యల వైపు వెళ్లకుండా ఉండాలని, తాను ఆశిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఒప్పందం కుదిరిన వెంటనే హర్మూజ్ జలసంధిని తెరవడం వంటి తక్షణ ప్రయోజనాల గురించి ప్రస్తావించారు. అణ్వాయుధాలు వదిలివేసేందుకు ఇరాన్ అంగీకరించినట్లు వివరించారు. ఇరాన్‌తో చర్చలను



కఠినమైన ప్రక్రియగా ట్రంప్ అభివర్ణించారు. ఇందుకు చాలా సమయం పడుతుందన్నారు. అయితే, తనకు ఈ విషయంపై ఎలాంటి తొందర లేదని ట్రంప్ పేర్కొన్నారు. తొందరపడితే మంచి ఒప్పందాన్ని కుదుర్చుకోలేమని ఆయన అభిప్రాయపడ్డారు. 'సిట్యువేషన్ రూమ్'లో అమెరికా రక్షణశాఖ ప్రతినిధులతో సమావేశమైన ట్రంప్, ఇరాన్‌తో ప్రతిపాదిత శాంతి ఒప్పందంలో పలు సవరణలు కోరారని సీనియర్ అధికారి చెప్పారని, ఓ వార్తాసంస్థ తెలిపింది.'ఇరాన్ సైనిక సామర్థ్యాన్ని ఇప్పటికే బలహీనపరిచాం' మరోవైపు, ఇరాన్ సైనిక సామ ర్థ్యాన్ని అమెరికా ఇప్పటికే బలహీ నపరిచిందని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఇరాన్ నౌకా, వైమానిక దళం పూర్తిగా ధ్వంసం అయినందున ఆ దేశంపై అమెరికాకు గణనీయమైన పట్టు ఉందని ట్రంప్? నొక్కి చెప్పారు. అయితే, నాయకత్వంలోని కొందరి వల్ల ఇరాన్ సైన్యాన్ని పూర్తిగా నిర్వీర్యం చేయలేదని తెలిపారు. ఇరాన్‌లోని తీవ్రవాద శక్తులను, కీలక నాయకత్వాన్ని అమెరికా లక్ష్యంగా చేసుకుందని ట్రంప్ చెప్పారు.అయితే యుద్ధాన్ని కొనసాగించడం కంటే ఒప్పందం కుదుర్చుకోవడమే ఉత్తమమైన మార్గమని ట్రంప్ చెప్పుకొచ్చారు. ఒకసారి ఒప్పందం కుదిరితే ప్రపంచ వాణిజ్యానికి అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధిని వెంటనే తెరవవచ్చని అభిప్రాయపడ్డారు. అయితే అమెరికా తన లక్ష్యాలను సాధించలేకపోతే ప్రత్యామ్నాయ చర్యలు తప్పవని ట్రంప్? హెచ్చరించారు. 'వాషింగ్టన్ కావాల్సింది లభించకపోతే, దాన్ని వేరేవిధంగా ముగిస్తాం' అని స్పష్టం చేశారు.శాంతి ఒప్పంద ముసాయిదాలో మార్పును కోరిన ట్రంప్ఇదిలా ఉండగా, అమెరికా మీడియా సంస్థ వెల్లడించిన సమాచారం ప్రకారం, ఇరాన్‌తో అమెరికా ప్రతినిధులు ఇటీవల కుదుర్చుకున్న శాంతి ఒప్పంద ముసాయిదాలో కొన్ని మార్పులు చేయాలని ట్రంప్ కోరినట్లు తెలుస్తోంది. వైట్‌హౌస్‌లోని సిట్యుయేషన్ రూమ్ సమావేశంలో ఆయన ఈ సూచనలు చేసినట్లు సమాచారం. ప్రత్యేకంగా ఇరాన్ అణు నిల్వలు, యురేనియం అంశాలకు సంబంధించిన నిబంధనలను మరింత బలంగా రూపొందించాలని ట్రంప్ కోరినట్లు అమెరికా అధికారులు వెల్లడించారు. దీంతో రెండు దేశాల మధ్య మరోసారి చర్చలు ప్రారంభమైనట్లు సమాచారం. ఈ ప్రక్రియ మరికొన్ని రోజులు కొనసాగే ఉందని నివేదికలు చెబుతున్నాయి.

# ముగ్గురమ్మల స్వరూపం- త్రికూట పర్వత గుహలో వెలసిన వైష్ణోదేవి చరిత్ర ఇదే

వైష్ణోదేవి ఆలయం ప్రసిద్ధి చెందిన అమ్మవారి పుణ్యక్షేత్రం. ఈ పుణ్యక్షేత్రం వైష్ణవ దేవి కొండలపై నెలకొని ఉంది. హిందువులు వైష్ణవ దేవినే మాతా రాణి అని, వైష్ణవి అని కూడా సంభోదిస్తారు. వైష్ణోదేవి యాత్ర చాలామంది చేసి ఉంటారు కానీ అందరికీ అమ్మవారి చరిత్ర గురించి తెలిసి ఉండకపోవచ్చు. ఈ కథనంలో వైష్ణో దేవి ఆలయంలో కొలువైన అమ్మవారి చరిత్ర గురించిన తెలుసుకుందాం.

**ముగ్గురమ్మలు మూర్తీభవించిన దేవిగా!**

తనను దర్శించిన భక్తులకు ధర్మార్ధ కామ మోక్షాలు ప్రసాదించే జగజ్జననిగా వైష్ణో దేవి మాత పూజలందుకుంటోంది. ఈ చల్లని తల్లి దర్శనార్ధం భక్తులు ఎక్కడెక్కడి నుంచో సంవత్సరం పొడుగునా అశేష సంఖ్యలో తరలి రావడం ఈ తల్లి మహిమకి నిదర్శనం. ఆ దేవిని దర్శించినవరెవరూ రిక్త హస్తాలతో వెను తిరగరని భక్తుల ప్రగాఢ విశ్వాసం.

**వైష్ణోదేవి ఆలయం ఎక్కడుంది?**

వైష్ణోదేవి ఆలయం జమ్ము కశ్మీర్?లోని కాట్రా అనే ప్రదేశంలో పర్వత శిఖరాల్లో సముద్రమట్టానికి 5200 అడుగుల ఎత్తులో వెలసి ఉంది. త్రికూట పర్వత గుహలో వెలసిన వైష్ణోదేవి తన భక్తుల కోర్కెలు తీర్చే చల్లని తల్లి. అత్యంత పురాతనమైన ఈ ఆలయం ఏ యుగానికి చెందినదో ఆధారాలు లేవు. శాస్త్రవేత్తలు తమ పరిశోధనలో ఈ ఆలయం వున్న గుహ ఒక మిలియన్ సంవత్సరాల ప్రాచీనమైనదని కనుగొన్నారు.

**ఉత్తరాది వారి కొంగు బంగారమై విలసిల్లే ఈ దేవి**

వైష్ణోదేవి ప్రాశస్త్యం దక్షిణాదిలో అంత ఎక్కువగా కనబడదు. అందుకే అక్కడివారు ఈ దేవిని లక్ష్మీ స్వరూపమని కొందరు, పార్వతీ స్వరూపమని కొందరు చెబుతారు. నిజానికి మహాలక్ష్మి, మహాకాళీ, మహా సరస్వతి ఈ ముగ్గురి తేజోమయ స్వరూపమే ఈ తల్లి.

**వైష్ణోదేవి పవిత్ర గాథ**

పూర్వం జగన్మాత తాను అసుర సంహారంలో నిమగ్నమై ఉన్న సమయంలో భూలోకంలో ధర్మాన్ని రక్షించి, ప్రజలని కాపాడేందుకు మహాలక్ష్మి, మహాకాళి, మహా సరస్వతుల తేజస్సుతో ఒక శక్తిని ఆవిర్భవింప చేసింది. సంకల్పమాత్రం చేత అక్కడ అందమైన యువతి ప్రత్యక్షమైంది. వారు ఆ యువతిని భూలోకంలో ధర్మ సంరక్షణార్ధం రత్నాకర సాగర్ అనే ఆయనకి పుత్రికగా విష్ణు అంశతో జన్మించి ధర్మ హిత కార్యాలు చేయమని, ఆధ్యాత్మికంగా ఉన్నత స్థాయికి చేరుకున్న తర్వాత శ్రీ మహా విష్ణువు లో ఐక్యం చెందుతావని చెబుతారు. ఆ మహాశక్తుల ఆదేశానుసారం రత్మాకరసాగర్ ఇంట జన్మించిన ఆ బాలిక వైష్ణవిగా పెరగసాగింది.

**చిరుప్రాయంలోనే తపస్సు**

వైష్ణవి చిన్నతనం నుంచి జ్ఞాన సముపార్జనలో లీనమైంది. తపస్సుతో తన జీవన ధ్యేయం సాధ్యమని తలచి అడవుల్లోకి వెళ్లి తపస్సు చేయసాగింది. అదే సమయంలో 14 సంవత్సరాలు అరణ్యవాసంలో వున్న శ్రీరామచంద్రుడు అక్కడికి వచ్చాడు. వైష్ణవి



శ్రీరామచంద్రుణ్ణి ఆ శ్రీమహావిష్ణువుగా గుర్తించి, తనని ఆయనలో లీనం చేసుకోమని కోరింది. శ్రీరామచంద్రుడు దానికి తగిన సమయం కాదని, తన అరణ్యవాసం తర్వాత తిరిగి వైష్ణవి దగ్గరకు వస్తానని , ఆ సమయంలో ఆమె తనని గుర్తిస్తే తప్పక తనలో ఐక్యం చేసుకుంటానని తెలిపాడు.

**శ్రీరాముని గుర్తించని వైష్ణవి**

ఆ ప్రకారమే శ్రీరామచంద్రుడు అరణ్యవాసం, రావణవధానంతరం అయోధ్యకు తిరిగి వెళ్తూ ఆమె దగ్గరకు ఒక వృద్ధుడి రూపంలో వచ్చాడు. కానీ ఆ సమయంలో వైష్ణవి ఆయనని గుర్తించలేకపోతుంది. అందుకని భగవంతునిలో ఐక్యమయ్యే ఆవిడ కోరిక తీరలేదు. అప్పుడు బాధపడుతున్న వైష్ణవిని శ్రీరామచంద్రుడు ఓదార్చి, ఆమె తనలో ఐక్యమవటానికి తగిన సమయమింకా రాలేదని, కలియుగంలో తాను కల్కి అవతారం ధరిస్తానని, అప్పుడు ఆమె కోరిక నెరవేరుతుందని ధైర్యం చెప్పాడు. త్రికూట పర్వత సానువుల్లో ఆశ్రమం నెలకొల్పుకుని తపస్సు కొనసాగిస్తూ, ఆధ్యాత్మికంగా ఉన్నత శిఖరాలు అవరోహించమని, ప్రజల మనోభీష్టాలు నెరవేర్చి, ప్రజల కష్టాలు తీర్చమని ఆదేశించాడు. శ్రీరామచంద్రుని ఆజ్ఞానుసారం వైష్ణవి త్రికూట పర్వతసానువుల్లో ఆశ్రమాన్ని నెలకొల్పుకుని తన తపస్సు కొనసాగించింది. అనతికాలంలోనే ఆవిడ శక్తిని గ్రహించిన ప్రజలు అమ్మవారి దర్శనం కోసంఆవిడ కోరిక తీరలేదు. అప్పుడు బాధపడుతున్న వైష్ణవిని శ్రీరామచంద్రుడు ఓదార్చి, ఆమె తనలో ఐక్యమవటానికి తగిన సమయమింకా రాలేదని, కలియుగంలో తాను కల్కి అవతారం ధరిస్తానని, అప్పుడు ఆమె కోరిక నెరవేరుతుందని ధైర్యం చెప్పాడు. త్రికూట పర్వత సానువుల్లో ఆశ్రమం నెలకొల్పుకుని తపస్సు కొనసాగిస్తూ, ఆధ్యాత్మికంగా ఉన్నత శిఖరాలు అవరోహించమని, ప్రజల మనోభీష్టాలు నెరవేర్చి, ప్రజల కష్టాలు తీర్చమని ఆదేశించాడు. శ్రీరామచంద్రుని ఆజ్ఞానుసారం వైష్ణవి త్రికూట త్రికూట పర్వతానికి రావడం మొదలు పెట్టారు.

**భైరవ నాథుని ఆగడాలు**

కొంతకాలం తర్వాత గోరఖ్ నాథ్ అనే తాంత్రికుడు వైష్ణవి గురించి, ఆమె దీక్ష గురించి తెలుసుకుని, శ్రీరామచంద్రుడు ఆదేశించిన ప్రకారం ఆమె ఆధ్యాత్మికంగా ఉన్నత శిఖరాలను అధిరోహించిందో లేదో తెలుసుకోవాలనే కుతూహలంతో, వివరాలు తెలుసుకోవడానికి అత్యంత సమర్ధుడైన తన శిష్యుడు భైరవనాధుణ్ణి పంపాడు. భైరవ నాధుడు చాటుగా వైష్ణనిని గమనించాడు. తపస్విని అయినా వైష్ణవి ఎల్లప్పుడు ధనుర్బాణాలు ధరించి వుండటం, ఆవిడకి రక్షగా లంగూర్, ఒక భయంకర సింహం వుండటం గమనించాడు. భైరవ నాధుడు వైష్ణవి అందానికి ముగ్ధుడై తనని వివాహం చేసుకోమని ఆమెని వేదించసాగాడు.

**భైరవ సంహారం**

ఒకానొక సమయంలో భైరవుడు వైష్ణవిపట్ల అమర్యాదగా ప్రవర్తించాడు. అయితే ఈ వివాదం పెద్దది చేసి భైరవుని శిక్షించటం ఇష్టంలేని వైష్ణవి తన తపస్సును కొనసాగించటానికి వాయురూపంలో పర్వతాల్లోకి వెళ్తుంది. కానీ భైరవుడు ఆమెని వదలకుండా వెంటాడుతాడు. ఆ సమయంలో త్రికూట పర్వతంలోని ఈ పవిత్ర గుహ బయట దగ్గర తనను వెంటాడుతున్న భైరవుడి తలని ఒక్క వేటుతో నరుకుతుంది. తెగిన భైరవుడి తల కొంచెం దూరంలో ఒక పర్వత శిఖరం మీద పడింది. అప్పుడు తన తప్పుతెలుసుకున్న భైరవుడు వైష్ణవీదేవిని క్షమించమని ప్రార్ధిస్తాడు. మాత దయతలచి తన భక్తులంతా తన దర్శనం తర్వాత భైరవుణ్ణి దర్శిస్తారని, అప్పుడే వారి యాత్ర సంపూర్ణమవుతుందని వరమిస్తుంది.

**ముగ్గురమ్మల స్వరూపం**

తదనంతరం వైష్ణవి తన ధ్యేయం నెరవేర్చుకోవడానికి, శ్రీ మహావిష్ణువు లో లీనమయ్యే అర్హత సంపాదించుకోవడానికి, త్రికూట పర్వతం పైన గుహలో లక్ష్మి, సరస్వతి, పార్వతి స్వరూపాలైన 3 తలలతో 5.5 అడుగుల ఎత్తయిన రాతి రూపం ధరించింది. వైష్ణోదేవి గుహాలయం లో మనకి కనిపించే మూడు రాతి రూపాలను స్థానిక ప్రజలు పిండి అంటారు. వాటినే మహాకాళీ, వైష్ణో దేవి, మహా సరస్వతి గా అక్కడి పండితులు చెప్పారు ఇదే వైష్ణో దేవి కథ. వైష్ణోదేవి యాత్ర చేయాలనుకునే వారు కాలినడకన, డోలీల్లో, గుర్రాలపై కొండమీదకు చేరుకోవచ్చు. ఎత్తైన కొండల మీద నుంచి కనిపించే అందమైన ప్రకృతి దృశ్యాలు ప్రయాణం బడలికను తెలియనీయదు. యాత్ర మొత్తం భక్తులు 'జై మాతాకీ' అంటూ లయ బద్ధంగా చేసే యాత్రికుల్లో ఎనలేని ఉత్సాహాన్ని కలిగిస్తాయి.

# దైవ దర్శనం తర్వాత శఠగోపం తలపై పెడతారు- ఎందుకో తెలుసా?

సాధారణంగా మనం దేవాలయాలకు వెళ్లినప్పుడు దైవ దర్శనం తరువాత తీర్థ ప్రసాదాలు స్వీకరించాక ఆలయ అర్చకులు శఠారి మన శిరసుపై ఉంచి ఆశీర్వదిస్తారు. ఒక్కోసారి కొందరు ఈ శఠారి తీసుకోకుండానే వెళ్లిపోతుంటారు. కానీ దైవ దర్శనం తరువాత తప్పకుండా తీసుకోవాలని శాస్త్రం చెబుతోంది.



**శఠగోపం అంటే?**

దేవాలయాల్లో దైవ దర్శనం అనంతరం పూజారి మన శిరసుపై ఉంచి ఆశీర్వదించే లోహపు కిరీటాన్ని శఠారి అంటారు. ఈ శఠారి రాగితో కానీ, వెండితో కానీ తయారుచేసినదై ఉంటుంది. శఠారి పైభాగంలో భగవంతుని పాద ముద్రలు ఉంటాయి. అందుకే శఠారి తీసుకునే సమయంలో సాక్షాత్తు భగవంతుని పాదాలు శిరస్సున ధరిస్తున్నామన్న పవిత్ర భావనతో శిరసు వంచి శఠారి స్వీకరించడం ఆలయ మర్యాద, ప్రతి ఒక్కరు తప్పకుండా పాటించాల్సిన సంప్రదాయం.

**శఠారికి ఎందుకంత పవిత్రత**

శఠగోపం సాధారణం వెండి లేదా రాగి వంటి ఉత్తమమైన లోహాలతో తయారు చేస్తారు. ఈ శఠారిని ఎల్లవేళలా భగవంతుని పాదాల వద్ద ఉంచడం వలన దైవశక్తిని నిక్షిప్తం చేసుకుంటుంది. అంతేకాదు గర్భాలయంలో అర్చకులు పఠించే వేద మంత్రోచ్చారణల వలన ఏర్పడే శక్తి తరంగాల ప్రకంపనలు కూడా తనలో నిక్షిప్తం చేసుకుని మరింత శక్తివంతంగా మారుతుంది. ఈ శఠగోపాన్ని పూజారి మన శిరసుపై ఉంచగానే అందులోని దివ్య శక్తులు మన శిరసులోని సహస్రార చక్రం ద్వారా శరీరంలోకి ప్రసరించి మానసిక ప్రశాంతత చేకూరుతుంది. అందుకే ఆలయాలకు వెళ్లినప్పుడు శఠారి తీసుకోవడం తప్పనిసరి అని పురాణాలు చెబుతున్నాయి.

**దివ్యానుభూతితో కంపించే శరీరం**

చాలా మంది దేవుని దర్శనం చేసుకుని వచ్చిన పని అయిపోయిందని చక చకా వెళ్ళి ఏదో ఏకాంత నిర్మల ప్రదేశం చూసుకొని కూర్చుంటారు. కొద్దిమంది మాత్రమే ఆగి, శఠగోపం పెట్టించుకుంటారు. శఠగోపం మన నెత్తిన పెట్టగానే ఏదో తెలియని దివ్యానుభూతితో శరీరం కంపించి, మానసిక ఉల్లాసం కలుగుతుంది.

**శఠగోపం కాదు 'శఠగోప్యం'**

శఠగోపం అసలు పేరు శఠగోపం అంటే 'అత్యంత గోప్యమైనది' లేదా రహస్యమైనది అని అర్థం. శఠగోపాన్ని తలమీద ఉంచినపుడు శరీరంలో ఉన్న విద్యుత్, దాని సహజత్వం ప్రకారం శరీరానికి లోహం తగిలినపుడు విద్యుదావేశం జరిగి, మనలోని అధిక విద్యుత్ బయటికెళుతుంది. తద్వారా శరీరంలో ఆందోళన, ఆవేశమూ తగ్గుతాయి. అందుకే శఠగోపాన్ని శఠగోప్యం అని కూడా అంటారు.

**శఠగోపం దేవుని దీవెన**

ఆలయ పూజారి శఠగోపాన్ని మన శిరసుపై ఉంచినప్పుడు మన మనసులో ఉన్న కోరికను భగవంతునికి మానసికంగానే తెలపాలి. భగవంతుని పాదాలను నేరుగా తాకలేని భక్తులకు, ఈ శఠగోపం ద్వారా భగవంతుని పాద స్పర్శను లభించడం వలన ఆ దేవదేవుని అనుగ్రహం తో మన అభీష్టాలు సిద్ధిస్తాయని శాస్త్రం చెబుతోంది.

**శఠగోపం స్వీకరించేటప్పుడు పాటించాల్సిన నియమాలు**

ఆలయ పూజారి శఠగోపాన్ని మన శిరసుపై ఉంచేటప్పుడు మనసులోని కోరికను భగవంతునికి విన్నవిస్తూ, చేతులు కట్టుకొని, శిరసు వంచి, ఏకాగ్రతతో భగవన్నామం స్మరిస్తూ పవిత్రమైన భావనతో శఠగోపాన్ని పెట్టించుకోవాలి. తీర్థ ప్రసాదాలు స్వీకరించిన తర్వాత మాత్రమే శఠగోపాన్ని పెట్టించుకోవాలి. మానవునికి సహజ శత్రువులైన కామ, క్రోధ, లోభ, మోహ, మదమత్సర్యాలకు ఇక నుంచి దూరంగా ఉంటామని భగవంతునికి ఎదుట ప్రమాణం చేయడమే శిరసు వచ్చి శఠగోపం తీసుకోవడం లోని అంతరార్థం.

**శఠగోపం ఒక అద్భుత సాధనం**

శఠగోపం ఒక సంప్రదాయం మాత్రమే కాదు మానవుడు తరించడానికి మన వేద పురాణాలు ఏర్పాటు చేసిన ఒక అద్భుత సాధనం. శఠగోపం వలన మానసిక ప్రశాంతత లభించడంతో పాటు, ఒత్తిడి తగ్గి ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. అందుకే ఆలయానికి వెళ్లినప్పుడు ఏకాగ్రతతో, భక్తితో శఠగోపాన్ని స్వీకరిస్తే జీవితంలో సానుకూల మార్పులు సంభవిస్తాయని విశ్వాసం. ఆ సమయంలో భగవంతుడిని నిస్వార్థంగా కోరికలు కోరితే నెరవేరుతాయని పండితులు చెబుతున్నారు. మనం కూడా ఆలయానికి వెళ్లినప్పుడు పరమ పవిత్రమైన శఠగోపాన్ని స్వీకరించి భగవంతుని అనుగ్రహాన్ని పొందుదాం.ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం

# టయోటా తొలి ఎలక్ట్రిక్ కారు వచ్చేసిందోచ్- ధర, ఫీచర్ల వివరాలు ఇవే!

టయోటా కిర్లోస్కర్ మోటార్ ఎట్టకేలకూ ఇప్పుడు తన 'టయోటా అర్బన్ క్రూయిజర్ ఎబెల్లా'ను భారత మార్కెట్లో అధికారికంగా విడుదల చేసింది. కంపెనీ ఈ ఏడాది ప్రారంభంలో దీన్ని ఆవిష్కరించగా సుదీర్ఘ నిరీక్షణ తర్వాత ఇప్పుడు ప్రారంభించింది. ఇది కంపెనీ నుంచి వచ్చిన తొలి ఎలక్ట్రిక్ కారు. ఈ కారును టాప్-స్పెక్ జు3 వేరియంట్‌లో రూ. 23.60 లక్షల (ఎక్స్-షోరూమ్) ధరకు పరిచయం చేసింది.ఇందులో గమనించదగ్గ విషయం ఏంటంటే, కంపెనీ ప్రస్తుతం కేవలం టాప్-స్పెక్ మోడల్ ధరను మాత్రమే ప్రకటించింది. దీని దిగువ శ్రేణి వేరియంట్లైన జు2 ధరలను మాత్రం ఇంకా వెల్లడించలేదు. దీంతో టయోటా ఇతర వేరియంట్లను దశల వారీగా విడుదల చేయాలని యోచిస్తున్నట్లుగా టెక్ నిపుణులు భావిస్తున్నారు.ఈ మిడ్-సైజ్ టయోటా భాగస్వామ్య సంస్థ అయిన మారుతి సుజుకి ఇ-విటారా రీబ్యాడ్జ్ వెర్షన్. సుజుకి ఇ-విటారా మోడల్ ఇప్పటికే భారతదేశంలో గత కొంతకాలంగా విక్రయానికి అందుబాటులో ఉంది. అయితే ఆసక్తికరంగా, టయోటా ఎబెల్లా జు3 గ్రేడ్‌తో పోలిస్తే ఇ-విటారా ఆల్ఫా వేరియంట్ ధర సుమారు రూ. 3.6 లక్షలు తక్కువతో రూ. 20.1 లక్షలు (ఎక్స్-షోరూమ్) గా ఉంది.స్పెసిఫికేషన్లు, ఫీచర్ల పరంగా ఈ రెండు మోడళ్లు దాదాపు ఒకేలా ఉండటంతో పాటు ఒకే అసెంబ్లీ లైన్‌పై తయారవుతున్నప్పటికీ టయోటా ఎబెల్లా ధర అధికంగా ఉండటం కాస్త విస్తు కలిగిస్తుంది.టయోటా అర్బన్ క్రూయిజర్ ఎబెల్లా పవర్‌ట్రెయిన్: కంపెనీ ఈ కొత్త ఎబెల్లా మోడల్?ను రెండు



బ్యాటరీ ఆప్షన్లతో పరిచయం చేసింది. ఒకటి 49 నెయూనిట్ కాగా, మరొకటి 61 సామర్థ్యం గల పెద్ద బ్యాటరీ ప్యాక్. ఎబెల్లా జు3 వేరియంట్ కేవలం ఈ పెద్ద బ్యాటరీ ప్యాక్‌తో మాత్రమే లభిస్తుంది. ఇది ఒకే ఎలక్ట్రిక్ మోటారుకు శక్తిని అందిస్తుంది. ఈ ఎలక్ట్రిక్ మోటారు 172 ఎహ్ప్రజూ పవర్, 193 చీఎ పీక్ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది.మైలేజీ విషయానికి వస్తే, ఈ సెటప్‌తో టయోటా ఎబెల్లాను ఒక్కసారి ఛార్జ్ చేస్తే గరిష్ఠంగా 543 కిలోమీటర్ల దూరం ప్రయాణించగలదు. ప్రస్తుతం గ్లోబల్ మార్కెట్లో ఈ ాఖఎ డ్యూయల్-మోటార్ సెటప్, ఆల్-వీల్ డ్రైవ్ ఆప్షన్‌తో కూడా అందుబాటులో ఉంది. కానీ, భారతీయ వినియోగదారులు ఈ వెర్షన్ కోసం మరికొంత కాలం వేచి చూడక తప్పదు. ప్రస్తుతానికైతే ఇది భారత మార్కెట్లోకి అందుబాటులోకి రావడం లేదు.టయోటా అర్బన్ క్రూయిజర్ ఎబెల్లా భద్రతా ఫీచర్లు: ఇది ఏడు ఎయిర్‌బ్యాగ్‌లు, , బ్రేక్ అసిస్ట్, 360-డిగ్రీల కెమెరా సహా అనేక ఇతర ఫీచర్లతో వస్తుంది. కంపెనీ ఈ వాహనానికి 8 ఏళ్ల బ్యాటరీ వారంటీ, అష్యూర్డ్ బైబ్యాక్ ఆప్షన్, బ్యాటరీ-యాజ్-ఎ-సర్వీస్ (దీఋఋా) ఆప్షన్, ఆకర్షణీయమైన ఫైనాన్స్ స్కీమ్‌లను కూడా అందిస్తోంది.

# "షుగర్, బీపీ" కంట్రోల్లో ఉండాలా? - నిపుణులు ఏం చెప్తున్నారంటే!

సంపూర్ణ ఆరోగ్యం సొంతమవ్వాలంటే ఆహారంతో పాటు వ్యాయామమూ అవసరమే. శారీరక శ్రమ దీర్ఘకాలిక వ్యాధులను దూరంగా ఉంచడంలో సహాయపడుతుంది. కొన్ని సాధారణ వ్యాయామాలు రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను నియంత్రణలో ఉంచడానికి, రక్త ప్రసరణను మెరుగుపరచడానికి, గుండెను బలోపేతం చేయడానికి సహాయపడతాయి. ఈ క్రమంలో ఆరోగ్యంగా ఉండటానికి చాలామంది ఒకే రకమైన వ్యాయామంపై దృష్టి పెట్టితే సరిపోతుందని భావిస్తారు. కానీ, ఏరోబిక్, స్ట్రెంత్, బ్యాలెన్స్ శిక్షణ కలయిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందని పలు అధ్యయనాల్లో వెల్లడైంది. మరి, అదెలాగో ఇప్పుడు తెలుసుకుందాం!బ్రిస్క్ వాకింగ్ : చాలామంది నడక వల్ల కలిగే ప్రయోజనాలను తక్కువగా అంచనా వేస్తారు. కానీ, రోజుకు కనీసం 30 నిమిషాల పాటు వేగంగా నడవడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయంటున్నారు నిపుణులు. ఇలా నడిస్తే బీపీ అదుపులో ఉండటంతో పాటు చెడు కొలెస్ట్రాల్ తగ్గిపోతుందని చెబుతున్నారు. అలాగే, ఇన్సులిన్ నిరోధకతను తగ్గిస్తుందట. రోజు గంటసేపు నడవడం వల్ల డయాబెటిస్ వచ్చే ప్రమాదం తగ్గడమే కాకుండా, శరీరంలోని బెల్లీ ఫ్యాట్ తగ్గించుకోవడానికి కూడా సహాయపడుతుంది. ఈ క్రమంలో భోజనం చేసిన తర్వాత 10 నిమిషాలు పాటు నడవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు స్థిరంగా ఉండటానికి తోడ్పడుతుంది. ఇది హృదయ స్పందన రేటును పెంచుతుందని, రక్త సరఫరాను మెరుగుపరుస్తుందని, రక్తపోటును తగ్గిస్తుందని పేర్కొంది.మీకు నిత్యం 'అజీర్తిగా' అనిపిస్తోందా? - అయితే మీలో 'ఆ సమస్య' ఉండొచ్చట!స్ట్రెంత్ ట్రైనింగ్ : చాలామంది స్ట్రెంత్ ట్రైనింగ్ అంటే కేవలం కండరాలను, బలాన్ని పెంచుకోవడానికి బరువులు ఎత్తడం మాత్రమే అనిపిస్తుంది. కానీ, ఇది రక్తప్రవాహంలో చేరే గ్లూకోజ్?ను శరీరం సమర్థవంతంగా ఉపయోగించుకోవడానికి సహాయపడుతుందని నిపుణులు చెబుతున్నారు. తద్వారా రక్తంలో అధిక చక్కెర స్థాయిలు వల్ల



గుండెపై పడే ఒత్తిడి తగ్గుతుందని వివరిస్తున్నారు. ఈ క్రమంలో టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారిలో క్రమం తప్పకుండా చేసే స్ట్రెంత్ ట్రైనింగ్ వల్ల ూా1జ స్థాయిలు మెరుగుపడతాయని, చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. ఇది బరువు తగ్గడానికి కూడా ఎంతో ప్రభావవంతంగా పనిచేస్తుంది.యోగా : యోగ వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ఇది తక్కువ తీవ్రత కలిగిన శారీరక కదలికలు, ధ్యానం, శ్వాస నియంత్రణను సమన్వయం చేస్తుంది. తద్వారా మనసుకి, శరీరానికి మధ్య అనుసంధానాన్ని మెరుగుపరుస్తుంది. క్రమం తప్పకుండా యోగా సాధన చేయడం వల్ల ఒత్తిడి తగ్గుతుంది. రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. ముఖ్యంగా, బీపీ మందులు వాడే వారికి ఇది ఎంతో సహాయపడుతుంది.హై-ఇంటెన్సిటీ ఇంటర్వెల్ ట్రైనింగ్ : ఇందులో కొద్దిసేపు అత్యంత తీవ్రమైన వ్యాయామాలు, ఆ తర్వాత ఎక్కువసేపు తక్కువ తీవ్రత కలిగిన ఎక్సర్?సైజ్?లను మార్చి మార్చి చేస్తారు. ఇలా చేయడం వల్ల మధుమేహం వచ్చే ప్రమాదం 40 శాతం తగ్గుతుందని చెబుతారు. ఈ క్రమంలో మధుమేహం ఉన్నవారిలో ఈ రకమైన శిక్షణ వల్ల మంచి ఫలితం ఉంటుందంటున్నారు నిపుణులు. ఇది గుండె ఆరోగ్యానికి కూడా గణనీయమైన ప్రయోజనాలను చేకూరుస్తుందని చెబుతున్నారు. అలాగే, రక్తనాళాల పనితీరును మెరుగుపరుస్తుంది. వచ్చే ప్రమాదం చాలా తక్కువగా ఉంటుంది.నీటి వ్యాయామాలు : నీటిలో చేసే వ్యాయామాలు కేవలం వినోదం లేదా విశ్రాంతి కోసం మాత్రమే కాదు. అవి మొత్తం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయంటున్నారు. ఎలాగంటే, 45 నిమిషాల పాటు ఈత కొట్టడం వల్ల రక్తంలో గ్లూకోజ్ స్థాయి, రక్తపోటును తగ్గించుకోవచ్చు. మధుమేహం ఉన్నవారికి లేదా మధుమేహం వచ్చే ప్రమాదం ఉన్నవారికి, ఇది కొలెస్ట్రాల్ స్థాయిలను మెరుగుపరుస్తుందని, కేలరీలను కరిగిస్తుందని, ఒత్తిడి స్థాయిలను తగ్గిస్తుందని పేర్కొంది.: ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి పట్టు కొమ్మలు

- బూతు గ్రామ కమిటీల్లో మండలాల అధ్యక్షులే క్రియాశీలక బాధ్యత
- : కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శివసేన రెడ్డి



**వనపర్తి జిల్లా ప్రతినిధి, 31 :**సంస్థాగత బలోపేతానికి, నాయకత్వ సామర్థ్యాల పెంపు, బూతు స్థాయి నుండి పార్టీని ప్రతిష్ట చేయడమే మండలాల కమిటీ ఎజెండా అని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శివసేన రెడ్డి అన్నారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా ఎగ్జిక్యూటివ్ రివ్యూ కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఏర్పాటు చేసిన సమావేశానికి స్థానిక ఎమ్మెల్యే మేఘా రెడ్డి తో కలిసి శివసేన రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు శివసేన రెడ్డి మాట్లాడుతూ పార్టీ పటిష్టత కోసం ఐక్యతగా పనిచేద్దాం అని పిలుపునిచ్చారు. గతంలో ఉన్న మండల కమిటీలకు , ప్రస్తుత నూతనంగా ఎన్నుకున్న మండల కమిటీలకు వ్యత్యాసాలు చాలా ఉంటా యని, ఉండేలా పనిచేయాలని కాంగ్రెస్ శ్రేణులకు సూచించారు. గ్రామాలలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో తీసుకెళ్లాలని, సంస్థాగత , గ్రామ కమిటీలు, బూత్ కమిటీల్లో కీలకంగా వ్యవహరించాల్సి ఉంటుందన్నారు. పార్టీకి నిబద్ధతగా పనిచేసే వారికే మొదటి ప్రాధాన్యత ఉంటుందని, కొత్తగా ఎన్నుకున్న మండల అధ్యక్షులు బాధ్యతగా పనిచేయాల్సి ఉంటుందన్నారు. నూతనంగా ఎన్నుకున్న పట్టణ మండల కమిటీ సభ్యులను సన్మానించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తిరుపతయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రహ్మచారి, కొత్తగా ఎన్నికైన పట్టణ, వివిధ మండల అధ్యక్షులు పాల్గొన్నారు.

# ఆజాద్ డిఫెన్స్ అకాడమీ గజ్వేల్ నుంచి ఆర్మీ సోల్జర్‌గా ఎంపికైన శ్రీశాంత్..



**రాయపోల్ , మే 31 :**సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల పరిధిలోని చిన్న మాసాన్‌పల్లి గ్రామానికి చెందిన శ్రీశాంత్ ముదిరాజ్ భారత ఆర్మీలో సోల్జర్‌గా ఎంపిక కావడం పట్ల గ్రామస్థులు, కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఆజాద్ డిఫెన్స్ అకాడమీ గజ్వేల్ లో శిక్షణ పొందిన శ్రీశాంత్ తన కృషి, పట్టుదలతో ఈ విజయాన్ని సాధించాడు. రాయపోల్ మండలంలో ఇప్పటివరకు మొత్తం 9 మంది యువకులు ఆర్మీ సోల్జర్లుగా ఎంపిక కాగా, వారిలో 8 మంది ఆజాద్ డిఫెన్స్ అకాడమీ గజ్వేల్ నుంచే ఎంపిక కావడం విశేషంగా నిలిచింది. ఈ సందర్భంగా అకాడమీ నిర్వాహకులు చైర్మన్ నీల చంద్రం (రిటైర్డ్ ఆర్మీ )మాట్లాడుతూ గ్రామీణ యువతకు నాణ్యమైన శిక్షణ అందించడం ద్వారా దేశ సేవకు అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు. శ్రీశాంత్ ముదిరాజ్ సాధించిన విజయానికి గ్రామ పెద్దలు, యువకులు, స్నేహితులు అభినందనలు తెలియజేస్తూ, ఆయన మరెంతో మంది యువతకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు...

# జూన్ 2 ఉద్యమకారుల ర్యాలీని విజయవంతం చేయాలి...

**– హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ పిలుపు!**




**హుస్నాబాద్ మే 31 :** రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీని ఏర్పాటు చేయడాన్ని హుస్నాబాద్ నియోజకవర్గ ఉద్యమకారులు స్వాగతించినప్పటికీ, ఆ కమిటీ సమగ్రంగా లేదని జేఏసీ నాయకులు అభిప్రాయపడ్డారు. కమిటీలో ఉద్యమ సంస్థల ప్రతినిధులు, మేధావులు, రిటైర్డ్ న్యాయమూర్తులు, మాజీ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను సభ్యులుగా చేర్చి విస్తరించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హుస్నాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతిపత్రం అందజేయనున్నట్లు జేఏసీ హుస్నాబాద్ నియోజకవర్గ కన్వీనర్ కవ్వ లక్ష్మారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ఉద్యమకారులు, ఉద్యమ సంస్థలు, ఉద్యోగ, ఉపాధ్యాయ, రిటైర్డ్ ఉద్యోగుల సంఘాలు, విద్యార్థి, యువజన, రైతు, కార్మిక, జర్నలిస్టు, వివిధ వృత్తి సంఘాల ప్రతినిధులు రాజకీయాలకు అతీతంగా పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. జేఏసీ కో–కన్వీనర్ మేకల వీరన్న యాదవ్ మాట్లాడుతూ, కేసులతో సంబంధం లేకుండా నిజమైన తెలంగాణ ఉద్యమకారులను గుర్తించాలని కోరారు. ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, నెలకు రూ.25 వేల పెన్షన్, ఉచిత విద్య, వైద్యం, ఉచిత ఆర్టీసీ ప్రయాణ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే ఉద్యమం కారణంగా ఉద్యోగ అవకాశాలు కోల్పోయిన వారికి వయస్సుతో సంబంధం లేకుండా ఉపాధి అవకాశాలు కల్పించాలని, ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. జూన్ 2న ఉదయం 9 గంటలకు హుస్నాబాద్ అంబేద్కర్ చౌరస్తా నుంచి ర్యాలీ ప్రారంభమై ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వరకు కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేకల వీరన్న యాదవ్, మడప ప్రభాకర్ రెడ్డి, కోయడ కొమురయ్య, బసిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, ఐలేని మల్లికార్జునరెడ్డి, ఉప్పుల వెంకటరమణారెడ్డి, ఎడబోయిన తిరుపతి రెడ్డి, ఎంఏ. అన్వర్, గడిపె మల్లేష్, లావుడ్య కిషన్ నాయక్, ఇల్లందుల లక్ష్మణ్, భుక్య రమేశ్ నాయక్, పి.రాజ్ కుమార్, బండి పుష్ప, బత్తుల చంద్రమౌళి, మెతుకు కొమురయ్య, ఎం. ప్రభాకర్ రెడ్డి, ఎన్. అజయ్ కుమార్, చింతల రామచంద్రం, జె. యాదగిరి, వినీత్ తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 2 న యమునా పుషరాలు



**హైదరాబాదు, మే 31 : :**12 ఏళకు ఒక పరాయ పతి నదికి పుషరాలు జరుగుతాయి. సరసతీ నది అత పుషరాలు ఈ నెల 21 నుడి పారభమై జూన్ 1 వ తేదీ వరకు కొనసాగుతునాయి. వెటనే అనగా 2 వ తేదీ నుడి యమునా పుషరాలు పారభమై జూన్ 13 వరకు జరుగుతాయి. గురుగహ కరాటక రాశిలో పవేశిచినపుడు ఈ పవిత నదికి ఉతవాలు జరుగుతాయి. సూర భగవానుని కుమారె అయిన యమునా నదిలో పుషర సానాలు చేయడ వల సకల పాపాలు హరిసాయని భకులు విశాస. యమునోతి (,ఉదవ సాన, ఢిలీ, యమునా నగర్, మధుర బదావన్ తదితర పాతాలో యమునా పుషరాలు జరగనునాయి.

# సరస్వతీ ఘాట్ నందు పుష్కర స్నానం ఆచరించిన పాత్రికాధిపతులు



**కాళేశ్వరం, మే 31 : :**రేపటితో సరస్వతీ నది అంత్య పుష్కరాలు ముగింపు జరుగుతుండగా ఈరోజు ఆదివారం వేకువ జాము నుండి భక్తుల రద్దీ గణనీయంగా పెరిగింది. వేలాది మంది భక్తులు సరస్వతీ ఘాట్ లో పుష్కర స్నానాలు చేశారు. పితృదేవతలకు పిండ ప్రధానాలు చేశారు. ఈ రోజు ఉదయం 9 గంటలకు శ్రీ మాధవానంద సరస్వతి స్వామి త్రివేణీ సంగమం పుష్కర ఘాటుకు వచ్చారు. స్నానం ఆచరించారు. పండితులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. సరస్వతీ నది అంత్య పుష్కరాల రోజు స్నానాలు చేసినా ఎంతో పుణ్యం దక్కుతుందని ఆయన చెప్పారు. పెద్దఎత్తున పండితులు పుష్కర ఘాట్ల వద్ద వుండి భక్తులకు పితృదేవతలకు పిండ ప్రదానాలు చేయించారు. కానుక దినపత్రిక ఎడిటర్ సత్తిరాజు మల్లికార్జున రావు, సీనియర్ పాత్రికేయులు, ఆధ్యాత్మిక సేవకులు ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు, జానకీ లక్ష్మీ దంపతులు ఈరోజు ఉదయం సరస్వతీ ఘాట్ లో ఉదయం 5.15 గంటలకు త్రివేణీ సంగమం వద్ద పుష్కర స్నానం ఆచరించారు. మహిళలకు దీపాలను వెలిగించి వాటిని నదిలో వదిలిపెట్టారు. పుష్కరఘాట్ వద్ద ఏర్పాట్లు బాగున్నాయి.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం!




**హుస్నాబాద్ మే 31 :**హుస్నాబాద్ పట్టణంలోని తిరుమల గార్డెన్‌లో 1996 నుంచి 2016 వరకు చదివిన హుస్నాబాద్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఉత్సాహభరితంగా, ఘనంగా నిర్వహించారు. 20 బ్యాచ్‌లకు చెందిన విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొని ఆటపాటలు, జ్ఞాపకాలతో సందడి చేశారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను విద్యార్థులు కరతాళధ్వనులతో, పూల వర్షంతో ఘనంగా స్వాగతిం చారు. ఈ కార్యక్రమంలో దాదాపు 70 మంది ఉపాధ్యా యులు, 600 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.గురుకుల విద్యాలయాలు జీవితాల్లో వెలుగులు నింపాయి : సీఐ కన్నం మధు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గచ్చిబౌలి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కన్నం మధు మాట్లాడుతూ, సంక్షేమ గురుకుల పాఠశాలలు బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపాయని అన్నారు. గురుకులాల్లో అందించిన విద్య, క్రమశిక్షణ వల్లే తాను సమాజంలో ఉన్నత స్థాయికి ఎదగగలిగానని పేర్కొన్నారు. విద్యార్థులు తమకు లభించిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు.చిన్ననాటి స్నేహితులను కలవడం ఆనందంగా ఉంది : న్యాయవాది కిరణ్ కుమార్

న్యాయవాది జే. కిరణ్ కుమార్ మాట్లాడుతూ, దాదాపు రెండు దశాబ్దాల తర్వాత చిన్ననాటి స్నేహితులను కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా గురుకుల పాఠశాలల్లో చదివిన విద్యార్థులు నేడు వివిధ రంగాల్లో ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, వృత్తి నిపుణులుగా ఎదగడం గర్వకారణమని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఐ ఎన్. రమేష్, ఎస్సైలు అంజయ్య, రాజు, కార్యక్రమ నిర్వాహకులు వేల్పుల కుమార్, ఈ. నరేష్, ఉపాధ్యాయులు పి.డి. శ్రీనివాస్, లక్ష్మీకాంతరావు, శివప్రసాద్, సత్తయ్య, జిన్న సత్యనారాయణ రెడ్డి, పూర్వ విద్యార్థులు మంద శ్రీనివాస్, వేల్పుల మహేందర్, లంబ లక్ష్మణ్, కన్నూరి సురేందర్, చిరంజీవి,
పొన్నాల వినోద్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 1 నుండి 30 వరకు మెదక్ జిల్లాలో సెక్షన్ 30, 30(ఎ) అమలు

- అనుమతి లేకుండా ధర్నాలు, ర్యాలీలు, సభలు నిషేధం
- శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు
- పోలీసు శాఖకు ప్రజలు సహకరించాలి
- జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు




**మెదక్ జిల్లా:**
శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా 2026 జూన్ 1వ తేదీ నుండి 30వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా పోలీస్ యాక్ట్--1861లోని సెక్షన్ 30, 30(ఎ) అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు, తెలిపారు.
ఈ కాలంలో పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేకుండా ఎటువంటి ధర్నాలు, రాస్తారోకోలు, నిరసన కార్యక్రమాలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్స్, సభలు, సమావేశాలు నిర్వహించడం నిషేధమని పేర్కొన్నారు.ప్రజల లేదా ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించే చట్టవ్యతిరేక చర్యలు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నాలు ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. శాంతిభద్రతల నిర్వహణకు భంగం కలిగించే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పోలీసు శాఖ చేపడుతున్న శాంతిభద్రతల చర్యలకు సహకరించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# నాగారం గ్రామంలో కుటుంబం కుల బహిష్కరణ..!

- కులం నుండి బహిష్కరించారు న్యాయం చేయండి..!!
- మా కుటుంబానికి ప్రాణహాని ఉంది!
- బాధిత కుటుంబం విలేకరుల ముందు వేడుకోలు!



**హుస్నాబాద్ :**నేటి సమాజంలోమారుతున్న శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో ముందుకెళ్తున్న ఈ కాలంలో ఇంకా కులపిచ్చి గ్రామాలలో ముదిరే ఉంది. కుల పిచ్చితో పెద్దమనుషులు తీసుకున్న నిర్ణయంతో ఓ కుటుంబం గ్రామం నుంచి బహిష్కరణకు గురైంది.గ్రామ పెద్దలు తీసుకున్న నిర్ణయంతో ఆ కుటుంబం గ్రామంలో తిరగలేని పరిస్థితి ఏర్పడడంతో దిక్కుతోచక పోలీసులను ఆశ్రయించారు. అక్కడ సరియైన న్యాయం లభించడం లేదని విలేకరుల ముందు బోరున విలపించారు. వివరాల్లోకి వెళ్తే హుస్నాబాద్ మండలం నాగారం గ్రామానికి చెందిన ఆకుల బాలయ్య అనే ముదిరాజ్ కుటుంబాన్ని అదే గ్రామానికి చెందిన కుల పెద్దలు కుల బహిష్కరణ చేసిన సంఘటన మండలంలో స్థానికంగా కలకలం రేపుతుంది.ఆకుల బాలయ్య కుటుంబంతో అదే కులానికి చెందిన కొంతమంది వృత్తిపరంగా చేపల చెరువు విషయంలో ఏడు సంవత్సరాల నుంచి గొడవలు జరుగుతున్నాయి. ఈ గొడవలలో భాగంగా అప్పుడు నమోదైన కేసులను దృష్టిలో పెట్టుకొని పెద్దమనుషులు లోక్ అదాలతో సమస్యను పరిష్కారం చేసుకొని రాజీ కుదుర్చుకొని ఎప్పటిలాగే అందరు కలిసి ఉండాలని అనుకున్నారు. అయినప్పటికీ గ్రామంలో పెళ్లిళ్లు జరిగిన చావులు జరిగిన ఎక్కడికి వెళ్లినా ఈ కుటుంబం రావద్దు వస్తే బాగుండదు కుటుంబాన్ని కుల బహిష్కరణ చేశామని పెద్ద మనుషులు చెప్పడంతో మనస్థాపంతో ఆ కుటుంబం దిక్కుతోచగా పోలీసులను ఆశ్రయించడంతో కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.అయినప్పటికీ మా కుటుంబానికి పెద్దమనుషుల నుండి ప్రాణహాని ఉందని మమ్మల్ని గ్రామంలో కుల బహిష్కరణ చేసిన మనుషులుగా చూస్తున్నారని గ్రామంలో తిరగలేని పరిస్థితి ఉందని తల ఎత్తుకొని తిరగలేని పరిస్థితి ఉందని ఏం చేయాలో అర్థం కాక విలేకరుల ముందు మా బాధను వెళ్ళబోసుకుంటున్నామని బాధితుడు బాలయ్య తెలిపారు..మాకు న్యాయం చేసి మాకు కుల బహిష్కరణ చేసిన పెద్ద మనుషులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని బాధితుడు బాలయ్య విలేకరులతో అన్నారు.ఎప్పటినుండో మా కుటుంబం పై కక్ష పెంచుకొని మమ్మల్ని మానసికంగా వేధిస్తున్నారని వాపోయారు.మారుతున్న సమాజంలో ఇలాంటి కుల పిచ్చి పట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాల నేతలు కోరుతున్నారు.


# ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పోస్టర్ ఆవిష్కరణ




**హైదరాబాద్, మే 31 :** పొగాకు త్రాగడం, పొగాకు ఉత్పత్తులను సేవించడం వల్ల ఆరోగ్య, ఆర్థిక, సామాజిక సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర నాయక్ అన్నారు. తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్(టీసీసీ) అధ్యక్షులు డా.రాజ్ నారాయణ ముదిరాజ్ ఆధ్వర్యంలో కోటీలోని డైరెక్టర్ ఆఫ్ హెల్త్ కార్యాలయంలో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా రూపొందించిన వాల్ పోస్టర్ ను లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సమర్పన్ డిస్ట్రిక్ట్ చైర్మన్ లయన్ ప్రేమ్ చంద్ జైన్ తోకలసి ఆయన ఆవిష్కరించారు. గత 40 ఏళ్లుగా పొగాకు వాడటం వల్ల వచ్చే కార్యక్రమాలు నిర్వహించి ఇటీవల రిటైర్డ్ అయిన కమిటీ హెల్త్ ఆఫీసర్ కె.రవీందర్ ను డా.రవీందర్ నాయక్ ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఎం.ఎన్.జే ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆంకాలజీ రిటైర్డ్ రేడియో గ్రాఫర్ వి.విద్యాసాగర్, కోఆర్డినేటర్లు బిచుకారి సూర్య, జి.వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# సేకరించిన ధాన్యం ఎప్పటికప్పుడు మిల్లులకు తరలింపు

- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్
- ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు సరిపడా వాహనాలు అందుబాటులో ఉంచాలి
- 65,116 మంది రైతుల నుండి3,11,238.640 ధాన్యం కొనుగోలుచేశాం
- 47,463 మంది రైతులకు 512.87 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో జమ
- 40 కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు పూర్తిచేసి ముగించడం జరిగింది
- మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



**మెదక్ :** రైతుల నుంచి సేకరించిన ధాన్యం ఎప్పటికప్పుడు మిల్లులు, గోదాములకు తరలించేలా చర్యలు తీసుకోవాలని, సంబంధిత ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు ధాన్యం తరలించేందుకు సరిపడా వాహనాలు తమకూర్చాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.
జిల్లాలోని ధాన్యం కొనుగోలు నిర్వహణపై కలెక్టర్ ఆదివారం ఒక ప్రకటనలో మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈరోజు వరకు 65,116 మంది రైతుల నుండి3,11,238.640 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని 47,463 మంది రైతులకు 512.87 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందన్నారు. ఇప్పటివరకు 40 కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు పూర్తిచేసి ముగించడం జరిగిందని వివరించారు.కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుంచి సేకరించిన ధాన్యానికి సంబంధించి ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ ఎప్పటికప్పుడు పూర్తి చేస్తున్నట్లు కొనుగోలు కేంద్రాల్లో రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని త్వరగా తూకం వేసి మిల్లులకు తరలించేలాపటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు రైతులకు క్షేత్ర స్థాయిలో ఇబ్బందులు తలెత్తకుండా సమగ్ర కార్యాచరణ ద్వారా ముందుకు పోతున్నామన్నారు... రైతులు ఆందోళన చెందకుండా ధైర్యంగా ఉండాలనీ స్పష్టం చేశారు. తూకం వేసిన ధాన్యం లోడింగ్ చేయడం కోసం హమాలీల సంఖ్య పెంచుకుని కొనుగోళ్ల ప్రక్రియ త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు చేపట్టామన్నారు.

# నూతన డివిజన్ కాంగ్రెస్ కమిటీలు ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి -డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల

**– కొత్వాల ఆధ్వర్యంలో మంత్రి పొంగులేటి చిత్రపటానికి పాలాభిషేకం**



భద్రాద్రి కొత్తగూడెం 31:కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్ లకు నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ కమి టీలు విధిగా ప్రభుత్వ పథకాలను ఇంటింటా ప్రజల్లోకి తీసు కువె ళ్లాలని రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.
కొత్తగూడెం కార్పొరేషన్ డివిజన్ కమిటీల సమావేశంలో భాగంగా ఆదివారం 6వ డివిజన్ (ఇందిరా కాలనీ), 46వ డివిజన్ (పాత పాల్వంచ) లలో జరిగిన సమావేశాల్లో కొత్వాలమాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నదని, కాంగ్రెస్ శ్రేణులు ఈ పథకాలను ప్రజలకు వివరించాలని అన్నారు. మంత్రి పొంగులేటి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కొత్వాల
పాల్వంచ పట్టణానికి చెందిన నాలుగు సర్వే నెంబర్లు 817, 999, 444, 727 సర్వే నెంబర్లలో క్రమబద్ధీకరణ లేక రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయని ప్రజలు అన్ని విధాలా ఇబ్బందులు పడుతున్నారని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకుపోగా, ఆయన వెంటనే స్పందించి, ఉన్నతాధికారులతో మాట్లాడి సర్వే నెంబర్లు సర్వే ప్రక్రియ మొదలుపెట్టడాన్ని హర్షిస్తూ కొత్వాల ఆధ్వర్యంలో పలువురు కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు కొత్వాల స్వగృహంలో మంత్రి పొంగులేటి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళి, కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారి, కార్పొరేటర్లు కొత్వాల విమలాదేవి, సీరపు సుగుణ, మాలంపాటి భవిత, డాక్టర్ బీ ఎస్ రావు, రైల్వే బోర్డు మెంబెర్ వై శ్రీనివాసరెడ్డి, మాజీ జడ్పీటీసి సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శులు నూకల రంగారావు, నరహరి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న గౌడ్, కాంగ్రెస్ నాయకులు వై వెంకటేశ్వర్లు, మహీపతి రామలింగం, చింతా నాగరాజు, వాసుమల్ల సుందర్ రావు, నరిగె సుజాత, పైడిపల్లి మహేష్, కందుకూరి రాము, పులి సత్యనారాయణ, దారా చిరంజీవి, ముత్యాల కోటేశ్వరరావు, షేక్ ఖాజామియా, సయ్యద్ వజీర్, పాశం నాసరయ్య, చిన్న పండు, బూసి శ్రీను, మసనం శరత్, ధర్మరాజుల రమేష్, దేశబోయిన వెంకటేశ్వర్లు, బర్ల పాపారావు, మంగ్యా, అగ్నిమండలం భాస్కర్, కరుకుల సతీష్, నిమ్మల పురుషోత్తమ్, గడదాసి వెంకట్, నాగరాజు, బండారి తేజ, బొందిలా బాలు, తిరుమలరావు, అక్కల రాంబాబు, యాటా నాని, ముదిగొండ వెంకన్న,ఎస్ కె యాకుబ్, అస్మత్ అలీ, యాకుబ్, నజీర్, లక్ష్మణ్, కట్టా శ్రీను, పాశం నర్సింహారావు, చిన్నంశెట్టి హరి, చిన్నంశెట్టి మోహన్, ముత్యాల సతీష్, లోగాని రామారావు, లోగాని రామకృష్ణ, చింతలచెర్వు రమేష్, అజిత్, సైదులు, నాగ, రావూరి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 2 జనగర్జన ఫలం



యాదాద్రి భువనగిరి జిల్లా:
మంజుల పత్తిపాటికేసీఆర్ పిలుపు ప్రతి గుండెల్లో మంటలు రేపింది..!తెలంగాణ సాధన పల్లె పల్లెకి విస్తరించింది..!ఒక్కో అమరవీరుని కల ప్రజల జెండా అయి నిలిచింది..!జై తెలంగాణ నినాదంతో ఢిల్లీ గద్దె కంపించింది..!మిలియన్ మార్చ్ అడుగులతో ఢిల్లీ గోడలు కంపించాయి..!ట్యాంక్‌బండ్ మీద కురిసిన త్యాగాల తుఫానుఅణచివేత గోడలను కూల్చివేశాయి..!అమరవీరుల దీవెనలు ఈ రాష్ట్రానికి దీపం..!ప్రతి శ్వాసలో వినిపిస్తుంది వారి గీతం।ఉస్మానియా వీధుల్లో ఉరిమిన తెలంగాణ గర్జన నిద్రించిన నేలపై నిప్పుల వర్షం కురిసింది..!విద్యార్థి అరుపుల్లో విప్లవ నినాదం వినిఢిల్లీ పీఠం కదలి వచ్చింది..!పోరాటపు పొలిమేరల్లో పుట్టిన వెలుగుమా తెలంగాణ..!అణచివేత రాత్రిని చీల్చిన ఉదయంమా తెలంగాణ..!త్యాగధనుల ఆశయాలకు తలవంచి సాగుదాంబంగారు తెలంగాణ నిర్మాణానికి చేతులు కలుపుదాంతెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా అందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు. జై తెలంగాణ రచన: మంజుల పత్తిపాటి
మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్
యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ రాష్ట్రం చరవాణి 9347042218

# పొగాకు ఉత్పత్తులతో ఎముకలు డొల్లే.. పూర్తిగా బలహీనంగా మారే ప్రమాదం..



ధూమపానం వల్ల ఊపిరితిత్తులు, గుండె ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం ఉంటుందని అందరికీ తెలిసిందే. అయితే పొగాకు వినియోగం ఎముకలు, వెన్నెముక ఆరోగ్యాన్ని కూడా దెబ్బతీస్తుందనే విషయం చాలా మందికి తెలియదు. సిగరెట్లు, గుట్కా వంటి పొగాకు ఉత్పత్తుల్లో ఉండే హానికర రసాయనాలు శరీరంలోని ఎముకల బలాన్ని తగ్గించి, గాయాలు లేదా విరిగిన ఎముకలు మానుకునే ప్రక్రియను నెమ్మదింపజేస్తాయి. ఎముకలు నిరంతరం పునరుద్ధరణ చెందుతూ ఉండే జీవ కణజాలం. అయితే పొగాకు వినియోగం ఈ సహజ ప్రక్రియకు ఆటంకం కలిగిస్తుంది. ముఖ్యంగా నికోటిన్, ఇతర రసాయనాలు ఎముకలు, వాటికి మద్దతు ఇచ్చే కణజాలాలకు రక్తప్రసరణను తగ్గిస్తాయి. గాయాల తర్వాత లేదా శస్త్రచికిత్స అనంతరం ఎముకలు త్వరగా కోలుకోవడానికి అవసరమైన ఆక్సిజన్, పోషకాలు సరైన మోతాదులో అందకపోవ డంతో సమస్యలు తలెత్తుతాయి. అతుక్కునే ందుకు ఎక్కువ సమయం..ధూమపానం చేసే వారిలో ఎముక విరిగిన తరువాత అతుక్కునేందుకు ఎక్కువ సమయం పడుతుంది. కొన్నిసార్లు విరిగిన ఎముకలు పూర్తిగా అతుక్కోకపోవడం కూడా జరుగుతుంది. దీనిని వైద్యపరంగా నాన్-యూనియన్ అని పిలుస్తారు. శస్త్రచికిత్సలు ఎంత విజయవంతంగా జరిగినా, పొగాకు వినియోగం కొనసాగితే ఎముకల పునరుద్ధరణ ప్రక్రియ మందగించే అవకాశం ఉంటుంది. పొగాకు ప్రభావం ఎముకలకే పరిమితం కాదు. వెన్నెముక ఆరోగ్యంపైనా ఇది ప్రతికూల ప్రభావం చూపిస్తుంది. వెన్నెముక ఎముకల మధ్య ఉండే డిస్కులు శరీరానికి కుదుపులను తట్టుకునే సామర్థ్యాన్ని ఇస్తాయి. అయితే ధూమపానం వల్ల ఈ డిస్కులకు సరైన పోషణ, తేమ అందకపోవడంతో అవి త్వరగా దెబ్బతింటాయి. దీని ఫలితంగా వెన్నునొప్పి, డిస్క్ ప్రోలాప్స్, నరాలపై ఒత్తిడి వంటి సమస్యలు ఏర్పడుతాయి. ముఖ్యంగా యువతలో కనిపించే నడుము నొప్పికి కూడా పొగాకు వినియోగం ఒక కారణంగా ఉంటుందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.ఆస్టియోపోరోసిస్ రిస్క్..పొగాకు వల్ల వచ్చే మరో ప్రధాన సమస్య ఆస్టియోపోరోసిస్. ఈ పరిస్థితిలో ఎముకల సాంద్రత తగ్గి అవి పెళుసుగా మారుతాయి. కాల్షియం శోషణ సామర్థ్యం తగ్గిపోవడం వల్ల ఎముకలు బలహీనపడతాయి. ముఖ్యంగా మెనోపాజ్ తర్వాత మహిళల్లో ఈ ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. అయితే ఎక్కువకాలం పొగాకు వినియోగించే పురుషుల్లో కూడా ఇదే ప్రమాదం ఉంటుంది. ఆస్టియోపోరోసిస్ కారణంగా చిన్నపాటి ప్రమాదాలకే తుంటి, వెన్నెముక, మణికట్టు ఎముకలు విరిగే అవకాశం పెరుగుతుంది. సిగరెట్‌లకు బదులుగా గుట్కా లేదా నమిలే పొగాకు ఉత్పత్తులు వాడటం సురక్షితం కాదని నిపుణులు చెబుతున్నారు.నికోటిన్ ఎలా చేరినా ప్రమాదకరమే..పొగను పీల్చకపోవడం వల్ల హాని తక్కువగా ఉంటుందని చాలామంది భావించినప్పటికీ, నికోటిన్ శరీరంలోకి ఏ రూపంలో చేరినా ఎముకల జీవక్రియపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. అయితే పొగాకు వినియోగాన్ని పూర్తిగా మానేస్తే శరీరం మళ్లీ కోలుకునే ప్రక్రియ ప్రారంభమవుతుంది. ముఖ్యంగా ఎముకల శస్త్రచికిత్సలకు ముందు లేదా విరిగిన తరువాత చేసే చికిత్స కనిపించాయి.

# గోర్రెగుట్ట పెద్దమ్మ తల్లి జాతర మహోత్సవం లో పాల్గొన్నా భా.ర.స జిల్లా నాయకులు సోయం వీరభద్రం



దమ్మపేట మే 31 :అన్నప్రాశన మరియు ఓణీల అలంకరణ మరియు పంచల వేడుక కార్యక్రమంకి హాజరు అయి ఆశీర్వధించిన,సోయం వీరభద్రం 1) దమ్మపేట (మండలం) గోర్రెగుట్ట (గ్రామం) లో గ్రామస్థులు ఆహ్వానం మేరకు పెద్దమ్మ తల్లి జాతర మహోత్సవం లో పాల్గొని పెద్దమ్మ తల్లి అమ్మవారిని ధర్శిశీచుకున్న అనంతరం సోయం వీరభద్రం మట్లాడుతు పెద్దమ్మ తల్లి అమ్మ వారి దివ్య ఆశీర్వాదలు అంధరి పైన ఉండాలి అని అన్నారు. 2)దమ్మపేట (మండలం) చిన్న గొల్లగూడెం (గ్రామం) లో మచ్చల సాయి వెంకటరమణ దంపతుల కుమారుడు తేజశ్రీప్రణవ్ అన్నప్రాసన కార్యక్రమం కి హాజరు అయ్యి చిన్నారినీ ఆశీర్వధిశీచారు 3)అశ్వరావుపేట (మండలం) కొత్త నారంవారిగూడెం( గ్రామం) లో గోపిన వెంకటేశ్వరరావు-లక్ష్మీదేవి దంపతుల కుమార్తె మరియు కుమారుడు మాధురి మరియు భానుప్రసాద్ లకు ఓణీల అలంకరణ అందు పంచకట్టు వేడుక కార్యక్రమంకి హాజరు అయి చిన్నారులను ఆశీర్వధిశీచారు ఈ కార్యక్రమం లో పెద్ద గొల్లగూడెం సర్పంచ్ యాట్ల రామ్‌దాస్ ముత్తినా రామకృష్ణ వైస్ సర్పంచ్ మచ్చల వెంకటేష్ శ్రీను,గుల్ల రాంబాబు,రావుల అప్పారావు కనకరాజు,వాసం పోలయ్య,కీసరి మల్లికార్జునరావు బచ్చల.సురేష్ కుమార్,వూకే నరసింహ రావు,వగ్గెల చంద్ర శేఖర్,సోయం వెంకన్నబాబు,సోయం రామారావు, అశ్వరావుపేట నియోజకవర్గ యువనేత వాడే వీరస్వామి పాల్గొన్నారు

# ఆదివారం భక్తుల ఆనందోత్సాహాల మధ్య దివ్యంగా గోదావరి హారతి



భద్రాద్రి కొత్తగూడెం, మే 31: అధిక జేష్ట మాసం పౌర్ణమి ఆదివారం దివ్య క్షేత్రం భద్రాద్రిలో పుణ్య గోదావరినదీహారతి పురోహితుల మంత్రోచ్చారణలతో అంగం ంగ వైభవంగా జరిగిందని పురోహిత సంఘం అధ్యక్షులు రామ వఝల. రవికుమార్ అన్నారు. ఆదివారం నాడు సీతారామ ంద్రస్వామి దివ్య క్షేత్రం భద్రాచలంలో గోదావరి స్నాన ఘట్టాల వద్ద జరిగిన నదీహారతి కార్యక్రమములో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీతారామచంద్రస్వామి కొలువై ఉన్న భద్రాద్రిలో గోదావరి తీరంలో ప్రతి ఆదివారం గోదావరి నదికి భక్తుల సహాయ సహకారాలతో భద్రాద్రి బ్రాహ్మణ పురోహిత సంఘం ఆధ్వర్యంలో గోదావరి హారతి నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని, దేశ విదేశాల నుండి వచ్చే భక్తులు నదిహారతి కార్యక్రమంలో పాల్గొని పునీతులు అవుతున్నారని అన్నారు. పరాభవ నామ సంవత్సర అధిక జ్యేష్టపౌర్ణమి ఆదివారం రోజు నిర్వహించే నదిహారతి కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు పురోహితులు గోదావరి హారతి విశేషాలను విశిష్టతను ముందుగా వినిపించి, గణపతి పూజ, జైశ్రీరామ్ అలంకారంలో 108 ప్రమిదలతో దీపోత్సవం భక్తుల సృసింప చేసిన పూజా ద్రవ్యాలతో శ్రీరామునికి గోదావరి నదికి అష్టోత్తర శతనామార్చన చేశారని, పురోహితులుశ్రీరామ అష్టోత్తరం పటిస్తుండగా ఓం శ్రీ రామాయ నమః అంటూ108 సార్లు భక్తులచే శ్రీ రామ నామ భజన అనంతరం ముందుగా సీతారామచంద్రస్వామి వారికి12 సార్లు హారతి ఇచ్చిన అనంతరం గోదావరి నదికి 21 సార్లు హారతిఇవ్వడం జరిగిందని, లోక కళ్యాణార్థం ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న ఈ మహాత్కార్యంలో గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, రామానుగ్రహంతో గోదావరి మాత ఆశీస్సులు పొందాలని ఆయన అన్నారు. అనంతరం శాంతి మంత్ర పఠనం జరిపి, రామాచారి అండ్ సన్స్ ఆధ్వర్యంలో సమర్పించిన ప్రసాదం భక్తులకు పంపిణీ చేయడం జరిగిందని, పూజా ద్రవ్యాలు భద్రాచలం రెడీమేడ్ షాప్ సంఘం ఆధ్వర్యంలో అందజేయడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పురోహితులు సత్య ప్రసాద్ శర్మ, రామాచార్యులు, కారంబరి .కృష్ణ శర్మ, తేజ శర్మ, సాయి లు మరియు స్వచ్ఛంద సంస్థలు, అధిక సంఖ్యలో భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# భారతమాత ముద్దు బిడ్డ, వీర వనిత, సంఘ సంస్కర్త, ఉత్తమ పాలకురాలు అహల్యాబాయి హోల్కర్ జయంతి...

- **విదేశీ ముష్కరుల దండయాత్రలో శిథిలమై, దోపిడీకి గురైన పుణ్యక్షేత్రాలను జీర్ణోద్ధరణ గావించిన పరమ భక్తురాలు...**
- **సంఘ సంస్కర్త, రాజ్యాన్ని సర్వతోముఖాభివృద్ధి గావించిన దార్శనికురాలు...**
- **నూతన హిందూ ఆలయాలు నిర్మించి హైందవ ధర్మం వ్యాపింపజేసిన సనాతన సారధి...**

శ్రీకాకుళం:పుణ్యశ్లోక్, లోకమాతలుగా పేరుగా ంచిన భారతమాత ముద్దుబిడ్డ , యోధురాలు దార్శనికురాలు, విదేశీయుల దండయాత్రలో శిథిలమైన అనేక దేవాలయాలను పునరుద్ధరించి జీర్ణోద్ధరణ గావించిన మహారాణి అహల్య భాయ్ హోల్కర్ . ఈరోజు 301 సంవత్సరాల క్రితం మహారాష్ట్రలోని అహమ్మద్ నగర్ జిల్లా చౌండీ గ్రామంలో మంకోజి షిండే, సుశీల షిండే పుణ్య దంపతులకు 1725 మే 31న జన్మించారు. గ్రామ పాలకునిగానున్న తండ్రి మంకోజీ షిండే కుమార్తె అహల్యాబాయికి ఇంటివద్దనే అన్ని విద్యల్లో ప్రావీణ్యం కలిగించడమే కాక దైవభక్తిని నూరిపోసారు. సౌందర్యవతి, విద్యావంతురాలు, దైవభక్తితో పాటు వినయ విధేయతలు తోడైన అహల్యాబాయి మంచి బాలికగా పేరుగాంచింది. మాల్వరాజు మల్హర్రావు హోల్కర్ కాశీ వెలుతూ సకల గుణవంతురాలైన పదమూడేళ్ల అహల్యాబాయిని చూసి ముగ్ధుడై ఆమెను తన కుమారుడు యువరాజు ఖండే రావుతో వివాహం చేయాలని కోరగా , ఆమె తల్లిదండ్రులు అంగీకరించడంతో అహల్యాబాయి , ఖండే రావుల వివాహం జరిగింది.
కొంతకాలం తర్వాత ఆమె జీవితంలో వరుసగా విషాద సంఘటనలు చోటు చేసుకున్నాయి.
1754లో భర్త ఖండే రావు కుంభార్ యుద్ధంలో శత్రువులతో జరిగిన పోరులో మరణించడంతో నాటి సాంప్రదాయం ప్రకారం సతీసహగమనం చేసుకుందామని నిర్ణయించుకొని అందుకు సిద్ధమైంది .తన రాజ్యానికి భవిష్యత్తు రాణి కావాలని, ప్రజల్ని సుఖశాంతులతో పరిపాలన చేయాలని కోరుకున్న మామ మల్హరరావు ఆమెను నివారించారు. అయితే మల్హర రావు 1766లో , కుమారుడు మాలేరావు హోల్కర్ 1767లో మరణించడంతో ఆమెకు రాజ్యపాలన చేయక తప్పలేదు . అహల్యా బాయ్ పరదా విధానాన్ని వీడి రాజ్యపాలన చేశారు. తుకోజీ రావు హోల్కర్ ని సేనా నాయకునిగా నియమించి తాను ముందుండి శత్రువులను తరిమికొట్టి రాజ్యాన్ని విస్తరించి సుస్థిర పరిచారు. రాజధానిని ఇండోర్ నుండి నర్మదా నదీ తీరంలో మహేశ్వర్ కి మార్చారు. మహేశ్వర్ ని మహానగరంగా తీర్చిదిద్దారు .శివ భక్తురాలైన అహల్యబాయి విదేశీయులు దండయాత్రలో ముష్కరులు ధ్వంసం చేసిన 12 జ్యోతిర్లింగాలని, ఇతర ఆలయాల్ని జీర్ణోద్ధరణ చేశారు , అంతేకాక భారతీయ సంస్కృతి ధర్మ పరిరక్షణకు విశేష కృషి చేశారు. రైతుల కోసం బావులు చెరువులు తవ్వించి సాగునీటి సదుపాయం కల్పించి వ్యవసాయాన్ని విస్తరించారు. ప్రజల కోసం సత్రాలు, రోడ్లు నిర్మించారు . మహేశ్వర్ చీరల పేరుతో కొత్తగా చీరలను కూడా ఆమె రూపకల్పన చేయించి నేత పనివారికి పని కల్పించారు. ఈమె గొప్ప సంస్కరణ వాది.వితంతు మహిళలకు భర్త ఆస్తిలో భాగం కల్పించారు. మహిళల ఆత్మరక్షణ కోసం యుద్ధ విద్యలు నేర్పించి అక్కడితో ఆగకుండా మహిళా సైనిక్ విభాగాన్ని కూడా ఏర్పాటు చేశారు. భారతీయ సంస్కృతికి సాంప్రదాయాలకు అత్యంత విలువ ఇచ్చినటువంటి ఆమె చేతిలో ఎప్పుడూ శివలింగం ఉండడం విశేషం . సుమారు మూడు దశాబ్దాల పాటు ఏక చక్రాధిపత్యంగా పరిపాలించి భారతదేశ చరిత్రలో ధర్మ మార్గంలో పాలించిన వీర వనితగా చరిత్రకెక్కారు. రాణి అహల్యాబాయి భారతీయులందరికీ ఆదర్శ మహిళగా , వీర వనితగా, హిందూ మత పరిరక్షకురాలిగా, ఉత్తమ పాలకురాలిగా, సంఘ సంస్కర్త గా చిరస్మరణీయురాలు.

**అహల్యాబాయి హోల్కర్**



2025 భారత స్టాంపుపై అహల్యాబాయి హోల్కర్




లోక్ మాత రాణి అహల్యాబాయి హోల్కర్ భారతీయ సాంస్కృతిక, ఆధ్యాత్మిక రంగాలలో, సుపరిపాలన, చేపట్టిన సంఘ సంస్కరణలు, దూరదృష్టితో త్రాగునీరు, సాగునీటి రంగాల్లో విప్లవాత్మక మార్పులు, మహిళలాభివృద్ధికి కృషి వంటి సేవలకు గుర్తింపుగా ఆమె 300 వ జయంతి సందర్భంగా 2025 మే 31న భారతప్రభుత్వం సాంస్కృతిక శాఖ, మధ్య ప్రదేశ్ ప్రభుత్వం సంయుక్తంగా భోపాల్లోని జంబూరీ మైదానంలో పండుగ వాతావరణంలో సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె సుందరమైన ముఖ చిత్రంతో ఐదు రూపాయల తపాలా బిళ్ళ, 300 రూపాయల ప్రత్యేక స్మారక నాణాన్ని భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆవిష్కరించి ఆమె సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఆమె జీవితంలోని ముఖ్య ఘట్టాలు తెలిపే ఫోటో ప్రదర్శనను ఏర్పాటు చేసారు. ఆమె 1795 ఆగస్టు 13న తనువు చాలించారు. భారతమాత ఔన్నత్యాన్ని, హిందూమత గొప్పదనాన్ని విశ్వవ్యాప్తం చేసిన మహారాణి అహల్యాబాయి హోల్కర్.వ్యాసకర్త :చౌధరి రాధాకృష్ణ,జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత శ్రీకాకుళం

# వడదెబ్బతో వ్యక్తి మృతి.. కేసు నమోదు..!




**నారాయణపేట** రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ వ్యక్తి వడదెబ్బ కారణంగా మృతి చెందాడు. అప్పక్‌పల్లి గ్రామ శివారులో అపస్మారక స్థితిలో కనిపించిన వ్యక్తిని ధన్వాడ మండలానికి చెందిన నీరటి చంద్రయ్య (48)గా గుర్తించారు. ప్రాథమిక విచారణలో అతడు వడదెబ్బతో మరణించాడని, విచారణ కొనసాగుతుందని రూరల్ ఎస్సై సతీష్ రెడ్డి తెలిపారు. అప్పక్‌పల్లి గ్రామ శివారులో ఆదివారం నీరటి చంద్రయ్య (తండ్రి పేరు నీరటి ఎర్ర సాయప్ప) అపస్మారక స్థితిలో ఉండగా స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని చంద్రయ్యను పరిశీలించారు. ప్రాథమిక విచారణలో తీవ్ర ఎండల ప్రభావంతో వడదెబ్బ తగిలి అతడు మృతి చెందినట్లు గుర్తించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై సతీష్ రెడ్డి తెలిపారు. మృతుడి వివరాలను గుర్తించిన అనంతరం కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చామని ఆయన వెల్లడించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించనున్నట్లు ఎస్సై పేర్కొన్నారు. ప్రస్తుతం కేసు దర్యాప్తు కొనసాగుతోందని రూరల్ ఎస్సై సతీష్ రెడ్డి తెలిపారు.

## జైసల్మేర్‌ను ముంచెత్తిన భారీ ఇసుక తుపాన్.. ఆకాశాన్ని కమ్మేసిన ఇసుక.. స్థానికులకు ఇబ్బంది



**రాజస్థాన్** మరోసారి ఇసుకు తుపాన్ ముంచెత్తింది. జైసల్మేర్ పరిధిలో భారీ ఇసుక తుపాన్ రావడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. తీవ్ర ఇబ్బందులు పడ్డారు. జైసల్మేర్ జిల్లాలోని రామ్‌గఢ్, మోహన్‌గఢ్, పీటీఎం టౌన్, నచ్నా సహా అనేక సరిహద్దు ప్రాంతాల్లో ఆదివారం ఇసుకు తుపాన్ ముంచెత్తింది. ఇండియా–పాకిస్తాన్ సరిహద్దులో ఈ ఇసుకు తుపాన్ కారణంగా ఆకాశం మొత్తం ఇసుకతో నిండింది. ఎదురుగా ఏముందో కూడా కనిపించనంతగా ఇసుక కమ్మేసింది. చాలా ఎత్తున ఇసుక ఎగసిపడింది. పగటి వేళలో ఇలా ఇసుక ఎగసి, ఆ ప్రాంతాల్ని మొత్తం చీకటిమయంగా చేసేసింది. కొన్ని కిలోమీటర్ల మేర ఈ ఇసుక తుపాన్ వ్యాపించింది. ఇసుక తుపాన్ కారణంగా స్థానికులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. ఇండ్లలోకి ఇసుక వచ్చి చేరింది. అనేక చోట్ల విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. రోడ్లపై ఏమీ కనిపించకపోవడంతో పగటిపూటే హెడ్ లైట్ల వెలుగుల మధ్య వాహనాలు నెమ్మదిగా ప్రయాణించాల్సి వచ్చింది. అయితే, ఉన్నట్లుండి వాతావరణం మారిపోవడంతో ఒక్క మేలు జరిగిందని స్థానికులు అంటున్నారు. ఎండ ప్రభావం నుంచి ఈ ఇసుకు తుపాన్ కాస్త తెరపి ఇచ్చిందని స్తానికులు చెప్పారు. రాజస్తాన్‌లో ఇసుక తుపాన్ రావడం వరుసగా ఇది రెండోసారి. శనివారం కూడా పలు ప్రాంతాల్లో ఇసుకు తుపాన్ వచ్చింది. మరోవైపు ఈ ప్రాంతంలో గంటకు 70 నుంచి 80 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. అలాగే, కొన్ని చోట్ల వర్షాలు కూడా పడుతాయని తెలిపింది. బికనేర్, జైపూర్, అజ్మేర్, భరత్‌పూర్, కోట, జోధ్‌పూర్, ఉదయ్ పూర్ ప్రాంతాల్లో వర్షాలు పడతాయని వాతావరణ శాఖ హెచ్చరించింది.

## సరిహద్దు దాటి ప్రియురాలిని కలిసిన పీవోకే వ్యక్తి.. తర్వాత ఏం జరిగిందంటే?



**శ్రీనగర్:** పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే)కు చెందిన ఒక వ్యక్తి సరిహద్దులోని నియంత్రణ రేఖ దాటాడు. జమ్ముకశ్మీర్‌లోని ఊరి సెక్టార్‌లోకి ప్రవేశించి ప్రియురాలిని కలుసుకున్నాడు. ఇది తెలుసుకున్న ఆర్మీ సిబ్బంది ఆ జంటను అదుపులోకి తీసుకున్నారు. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ముజఫరాబాద్ జిల్లా పైన్‌కాడి గ్రామానికి చెందిన జీషన్ అహ్మద్ మీర్ ఆదివారం ఉదయం 9.30 గంటల సమయంలో సరిహద్దులోని నియంత్రణ రేఖను దాటాడు. జమ్ముకశ్మీర్‌లోని ఊరి సెక్టార్‌లోకి అతడు ప్రవేశించాడు. టిలై గ్రామానికి చెందిన ప్రియురాలు ఇరం బానును కలుసుకున్నాడు కాగా, ఈ సమాచారం తెలుసుకున్న సిలికోట్ ప్రాంతంలోని భారత ఆర్మీకి చెందిన '12 గ్రెనేడియర్స్' యూనిట్ సిబ్బంది ఆ జంటను అదుపులోకి తీసుకుని ప్రశ్నించారు. వారిద్దరి మధ్య ఉన్న వ్యక్తిగత ప్రేమ సంబంధం వల్ల పీవోకే యువకుడు అక్రమంగా జమ్ముకశ్మీర్‌లోకి ప్రవేశించినట్లు ఆర్మీ అధికారులు తెలుసుకున్నారు. ఉగ్రవాదం లేదా గూఢచర్య సంబంధిత కుట్ర లేదని నిర్ధారించారు. మరోవైపు కట్టుదిట్టమైన భద్రత ఉండే నియంత్రణ రేఖ వెంబడి సరిహద్దును పీవోకే వ్యక్తి ఎలా దాటి జమ్ముకశ్మీర్‌లోకి ప్రవేశించాడో అన్నది ఆర్మీ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.

జమ్ముకశ్మీర్‌లోని ప్రియురాలిని కలిసేందుకు సరిహద్దు దాటడానికి అతడికి ఎవరైనా సహాయం చేశారా? అన్నది ఆరా తీస్తు న్నారు. అయితే ఆ జంట కలుసుకున్న వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.



పెద్దపల్లి జిల్లాలో గాలివాన బీభత్సం సృష్టించింది. ఆదివారం సాయంత్రం ఈదురుగాలులకు తోడు వర్షం కురవడంతో పలుచోట్లు రహదారిపై చెట్లు కూలిపోవడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ధర్మారం మండల కేంద్రంలో ఇంటి రేకులు ఎగిరిపోయాయి. విద్యుత్ స్తంభాలు విరిగిపోయాయి. కొన్ని గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ధర్మారం మండల కేంద్రంలో గాలివాన జనజీవనాన్ని స్తంభింపజేసింది. ఓదెల మండలంలో గాలివాన అందుకోవడం.. పలు గ్రామాల్లో కరెంటు నిలిచిపోయింది. గాలివాన కారణంగా ఎర్రగుంటపల్లి గ్రామం వద్ద కరీంనగర్ రాయపట్నం రహదారిపై మర్రి చెట్టు కూలిపోయింది. దాంతో, వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది. ధర్మారం మండల కేంద్రంలో గాలి తీవ్రతకు బీఆర్ఎస్ నాయకుడు గాజుల రాజు ఇంటి రేకులు లేచి కింద పడ్డాయి. సమీపంలోని రెండు విద్యుత్ స్తంభాలు విరిగిపడగా.. తీగలు తెగిపడ్డాయి. దాంతో, ధర్మారంలో విద్యుత్ సరఫరా నిలిచిపోయి చీకటి అలుముకుంది.

## తల్లిని పెళ్లి చేసుకునేందుకు కొడుకును చంపిన కిరాతకుడు.. ఎన్‌కౌంటర్‌లో గాయాలు



ఉత్తర ప్రదేశ్‌లో దారుణం జరిగింది. తల్లిని పెళ్లి చేసుకోవాలని ఆశించిన వ్యక్తి.. ఆమె చిన్నారి కొడుకును అతి దారుణంగా చంపేశాడు. ఈ ఘటన ఫిరోజాబాద్ నగరంలో జరిగింది. ఫిరోజాబాద్‌కు చెందిన జితేంద్ర పాఠక్ అలియాస్ విరాజ్ అనే వ్యక్తి తన ఇంటి సమీపంలో ఉండే రాఠి అనే ఒక మహిళపై కన్నేశాడు. అయితే, ఆమెకు అప్పటికే ఆరవ్ అనే ఏడాదిన్నర వయసున్న ఒక కొడుకు ఉన్నాడు. తను రాఠిని పెళ్లి చేసుకోవాలి అనుకుంటున్న విషయాన్ని ఆమెకు చెప్పాడు. కానీ, తనకు పెళ్లై, కొడుకు కూడా ఉన్నాడని, అందువల్ల మళ్లీ పెళ్లి చేసుకోలేనని విరాజ్‌కు చెప్పింది. దీంతో తన పెళ్లికి ఆమె కొడుకు ఆరవ్ అడ్డుగా ఉన్నాడని భావించిన విరాజ్.. శనివారం ఆమె ఇంటికి వెళ్లాడు. బాలుడికి చాక్లెట్లు కొనిస్తానని చెప్పి, ఇంటి నుంచి బయటకు తీసుకొచ్చాడు. చిన్నారి బాలుడిని నేలకేసి దారుణంగా కొట్టాడు. కింద పడ్డ బాలుడిని మళ్లీ నేలకేసి కొట్టాడు. ఇది గమనించిన బాలుడి కుటుంబ సభ్యులు పరుగెత్తుకుంటూ వచ్చి, బాలుడిని తీసుకుని ఆస్పత్రికి వెళ్లారు. కానీ, అప్పటికే బాలుడు మరణించినట్లు వైద్యులు చెప్పారు. దీనిపై మహిళ కుటుంబం పోలీసులకు ఫిర్యాదు చేసింది. అయితే, ఈ ఘటన జరిగిన వెంటనే విరాజ్ అక్కడ్నుంచి పారిపోయాడు. ఫిర్యాదు అందుకున్న పోలీసులు అతడి కోసం వెతికారు. ఈ క్రమంలో విరాజ్ మణిపూర్ రోడ్ వద్ద ఉన్నట్లు పోలీసులకు సమాచారం అందింది. వెంటనే నలుగురు పోలీసుల బృందం అక్కడికి చేరుకుంది. తను అక్కడి చెట్లు, పొదల్లో దాక్కుని పోలీసులపై కాల్పులు జరిపారు. ఈ క్రమంలో పోలీసులు కూడా ఎదురుకాల్పులు జరిపాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో విరాజ్ కాలికి గాయమైంది. దీంతో అక్కడే కుప్పకూలిపోయాడు. అనంతరం అతడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుడి దగ్గరినుంచి కొన్ని ఆయుధాల్ని కూడా స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల విచారణలో నిందితుడు నేరాన్ని అంగీకరించాడు. విరాజ్‌కు కఠిన శిక్ష పడేలా చేస్తామని పోలీసులు తెలిపారు.

## భారత సైనికుడిగా ఎంపికైన చిన్న మాసన్‌పల్లి యువకుడు..!



**రాయపోల్, మే 31 :** సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల పరిధిలోని చిన్న మాసాన్ పల్లి గ్రామానికి చెందిన శ్రీ శాంత్ ముదిరాజ్ భారత సైన్యానికి ఎంపికయ్యాడు. గజ్వేల్ లోని ఆజాద్ డిఫెన్స్ అకాడమీలో శిక్షణ పొందిన శ్రీశాంత్ కృషి, పట్టుదలతో ఆర్మీలో చేరాలనే తన కలను నిజం చేసుకున్నాడు. రాయపోల్ మండలంలో ఇప్పటి వరకు మొత్తం 9 మంది యువకులు భారత సైన్యానికి ఎంపికవ్వగా. . వారిలో 8 మంది ఆజాద్ డిఫెన్స్ అకాడమీలో శిక్షణ పొందడం విశేషం. భారత సైన్యంలో సోల్జర్‌గా శ్రీశాంత్ ముది రాజ్ ఎంపికవ్వడం పట్ల ఆజాద్ డిఫెన్స్ అకాడ మీ కావడం పట్ల నిర్వాహకులు చైర్మన్ నీల చంద్రం (రిటైర్డ్ ఆర్మీ ) సంతోషం వ్యక్తం చేశారు. తమ అకాడమీలో గ్రామీణ యువతకు నాణ్యమైన శిక్షణ అందించడం ద్వారా దేశ సేవకు అవకాశం కల్పిస్తున్నామని ఆయన తెలిపారు. శ్రీకాంత్ సైన్యంలో ఉద్యోగం సాధించడంతో కుటుంబ సభ్యులు, చిన్న మాసన్‌పల్లి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. శ్రీశాంత్ ముదిరాజ్ సాధించిన విజయం పట్ల గ్రామ పెద్దలు, యువకులు, స్నేహితులు అభినందనలు తెలియజేశారు. సైన్యంలో చేరనున్న శ్రీకాంత్ మరెంతో మంది యువతకు ఆదర్శంగా నిలవాలని వారంతా ఆకాంక్షించారు.

# తెలంగాణ రాష్ట్ర సాధనలో జర్నలిస్టుల పాత్ర మరువలేనిది



- టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్)అధ్యక్ష కార్యదర్శులు కల్లోజి శ్రీనివాసరావు, ఎండి షఫీ
- జర్నలిస్టుల సంక్షేమం కొరకు అల్లం నారాయణ సేవలు అభినందనీయం
- టెంజు అధ్యక్షులు వట్టి కొండ రవి
- ఘనంగా రజతోత్సవ ముగింపు వేడుకలు
- బస్టాండ్ చౌరస్తా వద్ద అమరవీరులకు నివాళులు

**భద్రాద్రి కొత్తగూడెం:** తెలంగాణ రాష్ట్ర సాధనలో జర్నలిస్టుల పాత్ర మరువలేనిదని టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు కల్లోజి శ్రీనివాసరావు, టెంజు అధ్యక్షులు వట్టికొండ రవిలు అన్నారు. టీజేఎఫ్ సంగం ఏర్పడి 25 సంవత్సరాల పూర్తయిన సందర్భంగా రజోత్సవ ముగింపు కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా బస్టాండ్ చౌరస్తాలో ఉన్న అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించడం జరిగింది. కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో టీజేఎఫ్ నాయకులు కల్లోజి శ్రీనివాసరావు వట్టి కొండ రవి, జిల్లా కార్యదర్శి ఎండి షఫీలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కొరకు అల్లం నారాయణ టీజేఎఫ్ సంఘాన్ని స్థాపించి రాష్ట్ర సాధనలో జర్నలిస్టులందరిని భాగస్వాములను చేయడం జరిగిందన్నారు. సంఘం వ్యవస్థాపకుడు, మాజీ ప్రెస్ అకాడమీ చైర్మన్గా ఉన్న అల్లం నారాయణ ఆధ్వర్యంలో జర్నలిస్టుల సంక్షేమం కొరకు ప్రత్యేక నిధిని ఏర్పాటు చేసుకున్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కాగితపు వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి, కృష్ణంరాజు, కృష్ణారావు, దుర్గ, పాపారావు, వీరు నాయక్, తారక్, అశోక్, శ్యామ్, రాందాస్, ఫయిం, నరేష్, కంచు శ్రీను, రామకృష్ణ, ధర్మ, కాకటి బాబు, క్రాంతి, యోహాన్, రత్నాకర్, రమణ, రామారావు, హుస్సేన్, రవీందర్, నరసింహారావు, సురేష్, మొగిలి, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులకు తెలంగాణ సమాజం అండగా నిలవాలి




- తెలంగాణ ఉద్యమకారుల ఐక్య కార్యాచరణ కమిటీ కన్వీనర్ గోధుమల కుమారస్వామి
- ఉద్యమకారులకు ఇచ్చిన హామీని ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన అమలు చేయాలని డిమాండ్
- హనుమకొండలో తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీని స్వాగతిస్తూ సంఘీభావ ర్యాలీ

**హనుమకొండ, :** తెలంగాణ రాష్ట్ర సా ధన కోసం ప్రాణత్యాగాలు చేసిన కుటుంబాల తో పాటు ఎన్నో పోరాటాల్లో భాగమైన తెలంగాణ ఉద్యమకారులను గత బిఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసింది. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే, ఉద్యమకారులను గుర్తించి అందరికి 250 గజాల ఇంటి స్థలాన్ని ఇస్తామని హామీ ఇచ్చి రెండున్నర సంవత్సరాలు దాటిన తర్వాత ఇప్పుడు గుర్తింపుకోసం కమిటీని వేసింది అందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నం. ప్రభుత్వం మొదలుపెట్టిన కార్యక్రమాన్ని అమలు చేయించుకోవడం కోసం తెలంగాణ ఉద్యమకారులు ఐక్య పోరాటాల ద్వారా వారి హక్కులను సాధించుకోవాలని, రాష్ట్ర సాధన కోసం త్యాగపూరిత పోరాటాలు చేసిన ఉద్యమకారులకు తెలంగాణ సమాజం అండగా నిలవాలని తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక రాష్ట్ర కన్వీనర్ గోధుమల కుమారస్వామి అన్నారు. ఉద్యకారుల హక్కుల సాధన కోసం హనుమకొండ జిల్లా కేంద్రం ఏకశిల పార్క్ టానూ నాయక్ విగ్రహం నుండి అమరవీరుల స్థూపం,అంబేద్కర్ సెంటర్ వరకు జరిగిన ర్యాలీలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సబ్బండ వర్గాల వారు త్యాగపూరిత ఉద్యమాలు చేసినారని, రాష్ట్ర సాధన వల్ల తెలంగాణలోని అన్ని రాజకీయ పార్టీల బడా నాయకులు, ఉద్యోగస్తులు,పెద్ద వ్యాపారస్తులు బాగుపడ్డారని, తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యమాలు చేసి వారి విలువైన ప్రాణాలను, సమయాన్ని పోగొట్టుకొని త్యాగపూరిత ఉద్యమాలు చేసిన ఉద్యమకారులు మాత్రం కనీస గుర్తింపుకు నోచుకోక అన్యాయానికి గురయ్యారని అన్నారు. బిఆర్ఎస్ పాలనలో నిర్లక్ష్యానికి గురైన ఉద్యమకారులకు కాంగ్రెస్ పార్టీ న్యాయం చేస్తానని,తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి వారికి 250 గజాల ఇంటి స్థలాలను ఇస్తామని ఎన్నికల వేళ ప్రకటించి అధికారంలోకి వచ్చి రెండున్నర ఏండ్లు గడిచిన తర్వాతనైనా కమిటీని వేయడం అభినందనీయం యుద్ధ ప్రాతిపదికన పునరావాసం కల్పన కార్యక్రమాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నం అని అన్నారు. ఈ ర్యాలీలో వివిధ సంఘాల నాయకులు జైసింగ్ రాథోడ్, భట్టు రాజేందర్, నవరత్న ఆనంద్, సయ్యద్ గౌస్, చాపర్తి కుమార్ గాడ్గే, జన్ను పద్మ, ఎదునూరి రాజమౌళి, కూకట్ల విజయ, జల్లెల కృష్ణమూర్తి, కొడపాక దేవి, డోలక్ యాదగిరి, రామగిరి బిక్షపతి, సమ్మయ్య రాథోడ్, రజనీ కాంత్, సురాసి విక్రమ్, తాడిశెట్టి క్రాంతి కుమార్, శోభ, జుబేర్, నయీం, ఠాకూర్ మోతీ సింగ్, దొమ్మాటి రవీందర్, గంధం శోభ, పూలక్క, చెరుకు ప్రవీణ్ కుమార్, అయిషా నస్రీన్, షేక్ అక్రమ్, ఎం ఎన్ అహ్మద్, రహమాన్, కక్కెర్ల ప్రభాకర్ కేడెల ప్రసాద్, మంద వీరస్వామి, పొడేటి ప్రశాంత్, చిలువేరు రామచంద్రం, సుధమల్ల అశోక్, గడ్డం శరత్, గురిమిల్ల రాజు, కట్టన్న, రుద్రోజు నవీన్, ముకుందాచారి తదితరులు పాల్గొన్నారు.

# సూర్యప్రతాప్ హత్య కేసు.. గుణపాఠం చెప్పాలంటూ అసద్‌ను రెచ్చగొట్టిన తండ్రి




**ఉత్తర ప్రదేశ్** ఘజియాబాద్‌లో సూర్యప్రతాప్ చౌహాన్ అనే యువకుడు బక్రీద్ సందర్భంగా హత్యకు గురైన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో ప్రధాన నిందితుడు అసద్ ఎన్‌కౌంటర్‌లో హతమయ్యాడు. ఈ హత్యలో ప్రధాన నిందితులుగా ఉన్న మరో ఇద్దరు నిందితులు ఫర్హాన్, అతీఫ్‌లను పోలీసులు అరెస్టు చేశారు. అలాగే అసద్ తండ్రి నవాబ్‌ను కూడా అరెస్ట్ చేశారు. నిందితులు పోలీసుల విచారణలో కీలక విషయాలు వెల్లడించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నిందితులు అసద్, ఫర్హాన్, అతీఫ్, మృతుడు సూర్యప్రతాప్ చాలాకాలంగా స్నేహితులు. వీరికి ఒక బైక్ రైడింగ్ విషయంలో గొడవ జరిగింది. ఈ విషయం ప్రధాన నిందితుడైన అసద్ తన తండ్రి నవాబ్‌కు, స్నేహితులకు చెప్పాడు. దీంతో నవాబ్.. ఎలాగైనా సూర్యప్రతాప్‌కు గుణపాఠం చెప్పాలని తన కొడుకుకు చెప్పాడు. దీంతో అసద్ తన స్నేహితులతో కలిసి ఒక ప్రణాళిక రచించాడు. అసద్‌కు ఫర్హాన్ ఒక కత్తిని అందించాడు. అనంతరం వాడిని ఈరోజు అంతం చెయ్యి అంటూ తండ్రి నవాబ్ కూడా రెచ్చగొట్టాడు. దీంతో వారంత కలిసి సూర్యప్రతాప్‌ను చుట్టుముట్టారు. సూర్యను అసద్ కత్తితో పొడిచాడు. తను తప్పించుకోవడానికి ప్రయత్నించినా అసద్ అతడిని పొడిచి చంపాడు. తండ్రి రెచ్చగొట్టడం వల్లే ఆగ్రహంతో ఉన్న అసద్, తన స్నేహితులతో కలిసి సూర్యప్రతాప్‌ను హత్య చేశాడు. అసద్ ఎన్‌కౌంటర్‌లో మరణించాడు. హత్య అనంతరం తప్పించుకుపోయిన అతడి కోసం పోలీసులు గాలిస్తుండగా, శనివారం రాత్రి అతడి ఆచూకీ లభించింది. ఈ క్రమంలో పోలీసులు అసద్‌ను లొంగిపోవాలిన కోరినప్పటికీ వినిపించుకోకుండా పోలీసులపై కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో అసద్ గాయపడగా, ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మరణించాడు. అసద్ అంత్యక్రియలు ఆదివారం నిర్వహించినట్లు తెలుస్తోంది.

# టీమిండియాలోకి వైభవ్ సూర్యవంశీ ఎంట్రీ




ఈ ఏడాది జరగబోయే ప్రతిష్ఠాత్మక ఆసియా క్రీడల కోసం భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) భారీ వ్యూహాన్నే సిద్ధం చేసింది. ఐపీఎల్‌లో తన మెరుపు బ్యాటింగ్‌తో యావత్ క్రికెట్ ప్రపంచాన్ని ఆకర్షించిన యువ సంచలనం వైభవ్ సూర్యవంశీకి ఈ టోర్నీలో చోటు దక్కింది. అయితే, అందరినీ ఆశ్చర్యపరుస్తూ సీనియర్ ఆటగాళ్లు సూర్యకుమార్ యాదవ్, శుభ్‌మన్ గిల్ పేర్లు ఈ జాబితాలో కనిపించకపోవడం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది.యువ సంచలనానికి బంపర్ ఆఫర్.. ఐపీఎల్ జోరుతో జాతీయ జట్టులోకి..!ఇటీవల ముగిసిన ఐపీఎల్ సీజన్లలో తన అసాధారణమైన బ్యాటింగ్ శైలితో అభిమానులను అలరించిన వైభవ్ సూర్యవంశీకి బీసీసీఐ పెద్ద పీట వేసింది. మైదానంలో దిగితే చాలు బౌండరీల వర్షం కురిపించే ఈ యువ లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్, సెలక్టర్ల దృష్టిని బలంగా ఆకర్షించాడు. జపాన్ వేదికగా సెప్టెంబరు 19 నుంచి అక్టోబరు 4 వరకు జరగనున్న ఆసియా గేమ్స్ కోసం ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్‌కు బీసీసీఐ పంపిన 30 మంది ప్రాబబుల్స్ జాబితాలో వైభవ్ చోటు దక్కించుకున్నాడు. ఈ మెగా టోర్నీ ద్వారా అంతర్జాతీయ వేదికపై తన ముద్ర వేసేందుకు ఈ యువ ఆటగాడికి సువర్ణావకాశం లభించింది.సూర్య, గిల్ ఎందుకు దూరం? అసలు కారణం ఇదే..!భారత టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, వన్డే సారథి శుభ్‌మన్ గిల్ ఈ టోర్నీకి దూరం కావడం వెనుక బీసీసీఐ పక్కా ప్రణాళిక ఉంది. సరిగ్గా ఆసియా క్రీడలు జరిగే సమయంలోనే భారత్ స్వదేశంలో వెస్టిండీస్‌తో మూడు వన్డేలు, ఐదు టీ20ల సిరీస్ ఆడనుంది. సెప్టెంబర్ 27 నుంచి అక్టోబర్ 19 వరకు ఈ సిరీస్ జరగనుంది.

ఒకే సమయంలో రెండు కీలక టోర్నీలు ఉండటంతో బీసీసీఐ రెండు వేర్వేరు జట్లను బరిలోకి దించాలని నిర్ణయించింది. 2028 ఒలింపిక్స్, రాబోయే టీ20 ప్రపంచకప్‌ను దృష్టిలో ఉంచుకుని, వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగానే సూర్యకుమార్‌కు విశ్రాంతిని

# ఔట్ చేయడం చేతకాక అలాంటి బౌలింగ్ చేస్తారా..




ఐపీఎల్ రెండో క్వాలిఫయర్ మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ యువ సంచలనం వైభవ్ సూర్యవంశీని అవుట్ చేయడానికి గుజరాత్ టైటాన్స్ బౌలర్లు అనుసరించిన బాడీ లైన్ బౌలింగ్ వ్యూహంపై భారత మాజీ ఆల్‌రౌండర్ ఇర్ఫాన్ పఠాన్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశాడు. కేవలం 15 ఏళ్ల కుర్రాడిపై అంతగా విరుచుకు పడటం తన మనసును గాయపరిచిందంటూ పఠాన్ భావోద్వేగానికి లోనయ్యాడు.

ఐపీఎల్ 19వ సీజన్ ముగింపు దశకు చేరుకుంది. నిన్న జరిగిన రెండో క్వాలిఫయర్ మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్‌పై గుజరాత్ టైటాన్స్ ఏడు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించి ఫైనల్లోకి దూసుకెళ్లింది. ఈ నెల 31న జరగబోయే మహా సంగ్రామంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) జట్టుతో గుజరాత్ తలపడనుంది. అయితే, ఈ మ్యాచ్ ఫలితం కంటే కూడా రాజస్థాన్ రాయల్స్ యువ ఓపెనర్ వైభవ్ సూర్యవంశి బ్యాటింగ్, అతనిపై గుజరాత్ బౌలర్లు ప్రయోగించిన అస్త్రాలే ఇప్పుడు క్రికెట్ ప్రపంచంలో హాట్ టాపిక్‌గా మారాయి.కుర్రాడిపై బాడీ లైన్ బౌలింగ్ అటాక్..ఈ కీలక మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ బ్యాటింగ్ చేస్తున్న సమయంలో, 15 ఏళ్ల వయసున్న వైభవ్ సూర్యవంశీని ఒత్తిడిలోకి నెట్టేందుకు గుజరాత్ టైటాన్స్ బౌలర్లు వ్యూహాత్మకంగా వ్యవహరించారు. నిరంతరం షార్ట్ పిచ్ బంతులు వేస్తూ, నేరుగా అతని శరీరాన్ని లక్ష్యంగా చేసుకుని (బాడీ లైన్ బౌలింగ్) బౌలింగ్ చేశారు. బంతులు వరుసగా ఒంటికి తగులుతున్నా, ఆ వయసులోనే వైభవ్ చూపిన అసాధారణ ధైర్యం అందరినీ ఆశ్చర్యపరిచింది. గుజరాత్ బౌలర్ల వ్యూహాలను చిత్తు చేస్తూ కేవలం 47 బంతుల్లోనే 96 పరుగుల సునామీ ఇన్నింగ్స్ ఆడి రాజస్థాన్‌కు భారీ స్కోరు అందించాడు.ఒక తండ్రిగా నా మనసు అంగీకరించడం లేదు: ఇర్ఫాన్ పఠాన్.. మ్యాచ్ అనంతరం ఈ బాడీ లైన్ బౌలింగ్ వ్యూహంపై ఇర్ఫాన్ పఠాన్ స్పందిస్తూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడు. అత్యున్నత స్థాయి క్రికెట్‌లో సీనియర్ ఆటగాళ్లతో పోటీ పడుతున్నప్పుడు ఇలాంటి కఠినమైన వ్యూహాలు సహజమేనని తనకు తెలుసని పఠాన్ పేర్కొన్నాడు. అయితే, ఒక తండ్రి స్థానంలో ఉండి ఆలోచిస్తే మాత్రం ఆ చిన్న వయసు కుర్రాడి శరీరాన్ని టార్గెట్ చేస్తూ బౌలింగ్ చేయడం తన మనసుకు అస్సలు నచ్చలేదని స్పష్టం చేశాడు. కేవలం 15 ఏళ్ల వయసున్న ఆటగాడిపై అంతటి ఒత్తిడి తీసుకురావడం బాధాకరమంటూ ఇర్ఫాన్ పఠాన్ సోషల్ మీడియా వేదికగా వ్యాఖ్యానించాడు.

కురుస్తున్న ప్రశంసల జల్లు..

గుజరాత్ బౌలర్లు ఎంతగా భయపెట్టాలని చూసినా వెనక్కి తగ్గకుండా, శరీరంపై దెబ్బలు తింటూనే వైభవ్ సూర్యవంశి ఆడిన ఇన్నింగ్స్‌పై మాజీ క్రికెటర్లు, క్రీడా విశ్లేషకులు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. ఇంత చిన్న వయసులో అంతటి పరిపక్వత, మానసిక దృఢత్వం ప్రదర్శించడం నిజంగా అద్భుతమని కొనియాడుతున్నారు. గుజరాత్ మ్యాచ్ గెలిచి ఫైనల్ చేరినప్పటికీ, నిన్నటి మ్యాచ్‌లో అసలైన హీరో మాత్రం వైభవ్ సూర్యవంశి అంటూ అభిమానులు సోషల్ మీడియాను హోరెత్తిస్తున్నారు.

# ఈ మైదానంలో ఇప్పటివరకు జరిగిన 45 ఐపీఎల్ మ్యాచ్‌లు




ఐపీఎల్ 2026 తుది సమరానికి సమయం ఆసన్నమైంది. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, గుజరాత్ టైటాన్స్ మధ్య ఆదివారం రాత్రి 7:30 గంటలకు ఈ మహా ఘట్టం జరగనుంది. రెండో ఐపీఎల్ ట్రోఫీని ముద్దాడడమే లక్ష్యంగా ఇరు జట్లు సర్వశక్తులూ ఒడ్డడానికి సిద్ధమయ్యాయి.టైటాన్లతో బెంగళూరు ఢీ.. రెండో ట్రోఫీపై ఇరు జట్ల కన్ను..!క్రికెట్ పండుగ ఐపీఎల్ 2026 చివరి అంకానికి చేరుకుంది. లీగ్ దశలో అగ్రస్థానంలో నిలిచిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ), క్వాలిఫయర్-1 లో అదే బెంగళూరు చేతిలో ఓడినా.. ఆ తర్వాత క్వాలిఫయర్-2 లో రాజస్థాన్ రాయల్స్‌ను మట్టికరిపించి ఫైనల్‌కు దూసుకొచ్చిన గుజరాత్ టైటాన్స్ ఇప్పుడు అహ్మదాబాద్ వేదికగా అమీతుమీ తేల్చుకోనున్నాయి. ఈ సీజన్‌లో ఇరు జట్లు తలపడటం ఇది నాలుగోసారి. గత మూడు మ్యాచ్‌లలో ఆర్సీబీ రెండు సార్లు గెలవగా, గుజరాత్ ఒక మ్యాచ్‌లో విజయం సాధించింది. చరిత్ర సృష్టించి తమ రెండో ఐపీఎల్ కప్‌ను సొంతం తహతహలాడుతున్నాయి.అహ్మదాబాద్ పిచ్ అహ్మదాబాద్ నరేంద్ర మోదీ స్టేడియం పిచ్ సాంప్రదాయి ఁకంగా బ్యాటింగ్‌కు బాగా అనుకూలిస్తుంది. ఈ సీజన్‌లో ఇక్కడ భారీ స్కోర్లు నమోదయ్యాయి. ఇటీవల చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ ఇక్కడే 229 పరుగుల భారీ స్కోరు సాధించింది. అయితే, ఇక్కడి పిచ్ పరిస్థితుల ప్రకారం పేస్ బౌలర్లు (సుమారు 76 శాతం) కీలక పాత్ర పోషించే అవకాశం ఉంది.ప్రస్తుత ఫామ్, హెడ్-టు-హెడ్ రికార్డులను పరిశీలిస్తే రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు స్పష్టమైన ఆధిక్యంలో కనిపిస్తోంది. ఇప్పటివరకు ఇరు జట్ల మధ్య జరిగిన 9 మ్యాచ్‌లలో ఆర్సీబీ 5 సార్లు, గుజరాత్ 4 సార్లు విజయం సాధించాయి. ఆర్సీబీ తన చివరి ఐదు మ్యాచ్‌లలో నాలుగింటిలో గెలిచి మంచి జోష్‌లో ఉండగా, గుజరాత్ హెచ్చుతగ్గులతో మూడు విజయాలను నమోదు చేసింది. క్వాలిఫయర్-1 లో ఆర్సీబీ ఏకంగా 92 పరుగుల భారీ తేడాతో గుజరాత్‌ను ఓడించడం ఆ జట్టు ఆత్మవిశ్వాసాన్ని రెట్టింపు చేసింది.

# బంగారం కొనాలనుకుంటున్న వారికి గుడ్ న్యూస్.. ధరలు మరింత తగ్గుతాయా..?




బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు పరుగులు పెడుతున్నాయి. ఇటీవల రేట్లు రికార్డు స్థాయికి చేరుకున్న ధరలు.. ఆ తర్వాత దిగివచ్చినట్లే వచ్చి.. మళ్లీ షాకిస్తున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న పరిణామాలు, ఇరాన్, అమెరికా యుద్ధం, డిమాండ్ నేపథ్యంలో బంగారం, వెండి ధరలు పెరుగుతున్నట్లు బులియన్ మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. ఈ తరుణంలో గత ఐదు రోజుల్లో ధరల్లో హెచ్చుతగ్గులు ఉన్నప్పటికీ.. బంగారం వెండి ధరలు కొంతమేర ఊరటనిచ్చాయి.. ఐదు రోజుల్లో 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ.3,040 తగ్గగా.. వెండి ధర కిలోపై రూ.4,500 మేర తగ్గింది. శనివారం బంగారంపై రూ.600మేర ధర తగ్గింది. ఈ క్రమంలోనే.. ముమ్మందు ధరలు తగ్గే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అయితే.. పలు వెబ్‌సైట్ల ఆధారంగా.. ఆదివారం (మే 31, 2026 ) ఉదయం ఆరు గంటల వరకు నమోదైన ధరల ప్రకారం.. దేశీయంగా బంగారం, వెండి ధరలు స్థిరంగా కొనసాగుతున్నాయి.24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములు రూ.1,57,040 గా ఉంది.22 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాములు రూ.1,43,950 గా ఉంది.వెండి కిలోపై రూ.100 మేర పెరిగి.. రూ.2,80,000 గా ఉంది.అయితే.. ప్రాంతాల వారీగా బంగారం, వెండి ధరల్లో వ్యాత్యాసం ఉంటుంది.ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఇలా..హైదరాబాద్‌లో గోల్డ్ 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,57,040, 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.1,43,950 గా ఉంది. వెండి కిలో ధర రూ.2,90,000 ఉంది.విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల పసిడి 10 గ్రాముల ధర రూ.1,57,040, 22 క్యారెట్ల గోల్డ్ 10గ్రాముల ధర రూ.1,43,950 ఉంది. వెండి కిలో ధర రూ.2,90,000 ఉంది.ఢిల్లీలో 24 క్యారెట్ల గోల్డ్ 10 గ్రాముల ధర రూ.1,57,190, 22 క్యారెట్ల ధర రూ.1,44,100 గా ఉంది. వెండి కిలో ధర రూ.2,80,000 ఉంది.ముంబైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,57,040, 22 క్యారెట్ల ధర రూ.1,43,950 గా ఉంది. వెండి కిలో ధర రూ.2,80,000 లుగా ఉంది.చెన్నైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,59,600, 22 క్యారెట్ల ధర రూ.1,43,630 ఉంది. వెండి కిలో ధర రూ.2,90,000 ఉంది.బెంగళూరులో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.1,57,040, 22 క్యారెట్ల ధర రూ.1,43,950 ఉంది. వెండి కిలో ధర రూ.2,80,000 లుగా ఉంది.

# క్రెడిట్ కార్డు క్యాష్‌బ్యాక్, రివార్డులపై ట్యాక్స్ ఉంటుందా..?




ఈ రోజుల్లో క్రెడిట్ కార్డులు దాదాపు ప్రతి ఒక్కరు వాడుతున్నారు. కానీ నెలవారీ బిల్లు జనరేట్ అయిన వెంటనే, ఒక పెద్ద ప్రశ్న తలెత్తుతుంది. స్టేట్‌మెంట్ అందిన వెంటనే బిల్లు చెల్లించాలా, లేదా గడువు తేదీ వరకు వేచి ఉండటం మంచిదా? బిల్లు చెల్లింపు సమయం మీ క్రెడిట్ స్కోర్‌ను నేరుగా ప్రభావితం చేస్తుంది కాబట్టి ఈ గందరగోళం తరచుగా వినియోగదారులలో కొనసాగుతుంది. ఈ విషయంలో సరైన దశలను, అది మీ ఆర్థిక జీవితాన్ని ఎలా ప్రభావితం చేస్తుందో చూద్దాం..మీ ఇమెయిల్ లేదా ఫోన్‌లో క్రెడిట్ కార్డ్ స్టేట్‌మెంట్ సందేశం వచ్చినప్పుడు, చాలా మంది గడువు తేదీ వరకు వేచి ఉంటే వారి జ×దీ×యా స్కోరు పడిపోతుందేమో అని ఆందోళన చెందుతారు. వాస్తవం ఏమిటంటే మీరు స్టేట్‌మెంట్ వచ్చిన వెంటనే చెల్లించాలా లేదా గడువు తేదీలోపు మీ బిల్లును చెల్లించడానికి గ్రేస్ పీరియడ్‌ని ఉపయోగించాలా అనేది మీ క్రెడిట్ స్కోరుకు పట్టింపు లేదు. మీ చెల్లింపు బ్యాంకు నిర్దేశించిన గడువులోపు జరిగితే, మీ ఆర్థిక రికార్డు పూర్తిగా సురక్షితంగా ఉంటుంది. మీ ఆర్థిక సౌలభ్యం, నగదు లభ్యతను బట్టి మీరు ఏదైనా ఎంపికను ఎంచుకోవచ్చుగడువు తేదీ వరకు వేచి ఉండటంలో తప్పు లేదు, కానీ నిర్లక్ష్యం కారణంగా ఈ గడువు దాటితే, మీకు నిజమైన ఇబ్బంది మొదలవుతుంది. బ్యాంకు గడువు తర్వాత చెల్లింపు చేయడం ఆలస్య చెల్లింపుగా పరిగణించబడుతుంది. ఇది మీ మొత్తం క్రెడిట్ చరిత్రను తీవ్రంగా దెబ్బతీసే తీవ్రమైన తప్పు. మీ జ×దీ×యా స్కోరు దెబ్బతిన్న తర్వాత, భవిష్యత్తులో గృహ రుణం, కారు రుణం లేదా కొత్త కార్డు పొందడం చాలా కష్టం అవుతుంది. అందువల్ల, బిల్లులను సకాలంలో చెల్లించడం ఆర్థిక ప్రాధాన్యతగా చేసుకోవడం చాలా ముఖ్యం.క్రెడిట్ కార్డ్ బిల్లింగ్ స్టేట్‌మెంట్‌లలో ఎల్లప్పుడూ రెండు రకాల మొత్తాలు కనిపిస్తాయి. మొత్తం బకాయి, కనీస బకాయి. కనీస మొత్తాన్ని లేదా కనీస బకాయిని చెల్లించడం వల్ల బ్యాంకు జరిమానాలను నివారించవచ్చని, వారి శ్రేయస్సును నిర్ధారిస్తుందని ప్రజలు తరచుగా అనుకుంటారు. అయితే ఆర్థిక దృక్కోణం నుండి, ఇది ఒక పెద్ద ఉచ్చు అని నిరూపించబడింది. మిగిలిన మొత్తం అంటే కనీస మొత్తం, వచ్చే నెలకు ముందుకు తీసుకెళ్లబడుతుంది. బ్యాంకులు దానిపై గణనీయమైన వడ్డీని వసూలు చేస్తాయి. ఈ అలవాటు క్రమంగా గణనీయమైన అప్పుకు దారితీస్తుంది. మీ క్రెడిట్ స్కోర్‌పై దాని ప్రతికూల ప్రభావం స్పష్టంగా కనిపిస్తుంది. ఎల్లప్పుడూ పూర్తి బిల్లును చెల్లించండి.

# పెద్ద నోట్ల రద్దు తర్వాత 10 ఏళ్లకు ఆర్బీఐ మరో కీలక మార్పుకు సన్నాహాలు




భారతదేశంలో పెద్ద నోట్ల రద్దు తర్వాత కరెన్సీ నోట్లలో మరోసారి భారీ మార్పులు చోటుచేసుకోవచ్చు. నగదుకు పెరుగుతున్న డిమాండ్, నోట్ల ముద్రణ ఖర్చు పెరుగుతున్న దృష్ట్యా, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) ప్లాస్టిక్ లేదా పాలిమర్ ఆధారిత కరెన్సీ నోట్లను ప్రవేశపెట్టాలని యోచిస్తోంది. వర్గాల సమాచారం ప్రకారం.. ఇటీవల జరిగిన ఆర్‌బిఐ బోర్డు సమావేశాల్లో ప్లాస్టిక్ లేదా పాలిమర్ నోట్ల అంశంపై చర్చ జరిగింది. ఈ నోట్లు కాగితపు నోట్ల కంటే ఎక్కువ మన్నిక కలిగి ఉంటాయని, ఎక్కువ కాలం పాటు క్షీణతను నిరోధిస్తాయని భావిస్తున్నారు. దీనివల్ల ముద్రణ చలామణి ఖర్చులు తగ్గే అవకాశం ఉంది.ప్లాస్టిక్ లేదా పాలిమర్ కరెన్సీ నోట్లు అంటే ఏమిటి?పాలిమర్ కరెన్సీ నోట్లను ఒక ప్రత్యేక రకమైన ప్లాస్టిక్‌తో తయారు చేస్తారు. ఈ రకమైన నోట్లను ప్లాస్టిక్ మనీ లేదా ప్లాస్టిక్ నోట్లు అని పిలుస్తారు. వీటిలో ప్రధానంగా బైయాక్సియల్లీ ఓరియంటెడ్ పాలిప్రొపైలిన్ (దీ×ూ×ా) అనే సింథటిక్ ప్లాస్టిక్‌ను ఉపయోగిస్తారు. ఈ నోట్లు పలుచగా, సరళంగా, బలంగా ఉంటాయి. ఇంకా సాధారణ కాగితపు నోట్ల వలె అంత సులభంగా చిరగవు లేదా పాడైపోవు. ఈ నోట్లలో మెరుగైన భద్రతా ఫీచర్లు కూడా ఉండవచ్చు. ప్రస్తుతం ఉన్న ఏటీఎంలు కూడా పాలిమర్ ఆధారిత కరెన్సీ నోట్లను జారీ చేయగలవు.ప్లాస్టిక్ నోట్లపై ప్రాధాన్యత ఎందుకు పెరుగుతోంది?


ఆర్‌బిఐ గణాంకాల ప్రకారం.. 2024-25 ఆర్థిక సంవత్సరంలో కాగితపు కరెన్సీ నోట్ల ముద్రణపై రూ.6,372.8 కోట్లకు పైగా ఖర్చు చేశారు. అంతకు ముందు సంవత్సరం ఈ ఖర్చు రూ.5,101.4 కోట్లుగా ఉంది. పెరుగుతున్న నగదు డిమాండ్ కారణంగా నోట్ల ముద్రణ వ్యయం క్రమంగా పెరుగుతోందని 2025 రిజర్వ్ బ్యాంక్ నివేదిక పేర్కొంది. అంతేకాకుండా చాలా కాగితపు నోట్లు త్వరగా పాడైపోతాయి. 2025 నాటికి లక్షలాది పాడైన కాగితపు నోట్లను రద్దు చేయాల్సి ఉండగా, వాటిలో అత్యధిక సంఖ్యలో 500, 100 రూపాయల నోట్లు ఉన్నాయి. అందువల్ల ఎక్కువ కాలం మన్నిక ఉండే పాలిమర్ నోట్లను ఒక మంచి ప్రత్యామ్నాయంగా పరిగణిస్తున్నారు. పాలిమర్ నోట్లు ఇప్పటికే అనేక దేశాల్లో చెలామణిలో ఉన్నాయి.భారతదేశంలో ప్లాస్టిక్ లేదా పాలిమర్ నోట్లను ప్రవేశపెట్టాలనే ఆలోచన కొత్తది కాదు. 2012లో అప్పటి యూపీఏ ప్రభుత్వం ప్రయోగాత్మకంగా అటువంటి నోట్లను ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. కానీ సాంకేతిక కారణాల వల్ల దానిని అమలు చేయలేకపోయారు.ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా 60కి పైగా దేశాలలో పాలిమర్ కరెన్సీ నోట్లను ఉపయోగిస్తున్నారు. 1988లో ఆస్ట్రేలియా వీటిని మొట్టమొదట ప్రవేశపెట్టింది. అప్పటి నుండి కెనడా, సింగపూర్, ఇండోనేషియా, థాయ్‌లాండ్, మలేషియా, రొమేనియా వంటి దేశాలు వీటిని స్వీకరించాయి. ఇప్పుడు భారతదేశం కూడా ఇదే బాటలో నడవాలని యోచిస్తోంది



## స్టార్ డమ్ వదిలి ప్రజాసేవలోకి.. దళపతి విజయ్ పై రామ్ చరణ్ ప్రశంసలు..

టాలీవుడ్ మోస్ట్ అవైటెడ్ మూవీ పెద్ది. పాన్ ఇండియా స్టార్ రామ్ చరణ్ ప్రధాన పాత్రలో డైరెక్టర్ బుచ్చి బాబు సన తెరకెక్కిస్తున్న ఈ ప్రాజెక్ట్ పై ఇప్పటికే భారీ హైప్ నెలకొంది. ఇదివరకు విడుదలైన టీజర్, ట్రైలర్ సినిమాపై హైప్ క్రియేట్ చేయగా.. మరోవైపు యూట్యూబ్, సోషల్ మీడియాలో పెద్ది సాంగ్స్ దుమ్మురేపుతున్నాయి. పక్కా స్పోర్ట్స్ డ్రామాగా రాబోతున్న ఈ ప్రాజెక్టులో చరణ్ రగ్గడ్ లుక్ లో అలరించనున్నారు. దీంతో ఈ సినిమాను చూసేందుకు జనాలు తెగ ఆసక్తి చూపిస్తున్నారు. జూన్ 4న ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నారు. ఈ క్రమంలోనే ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగా కొద్ది రోజులుగా దేశంలోని ప్రధాన నగరాల్లో ఈవెంట్స్ నిర్వహిస్తుంది పెద్ది టీమ్. శనివారం చెన్నైలో గ్రాండ్ ఈవెంట్ నిర్వహించారు మేకర్స్. ఈ వేడుకలో పాల్గొన్న చరణ్ తమిళనాడు సీఎం దళపతి విజయ్ పై ప్రశంసలు కురిపించారు.కెరీర్ పీక్స్ లో ఉండగానే ప్రజా సేవ కోసం రాజకీయాల్లోకి అడుగుపెట్టి విజయం సాధించిన విజయ్ దళపతిపై ప్రశంసలు కురిపించారు. ఈ సందర్భంగా విజయ్ కు అభినందనలు తెలిపారు. సినీ పరిశ్రమకు చెందిన వ్యక్తిగా ఆయన సీఎం కావడం పట్ల గర్వంగా ఉందన్నారు చరణ్. అలాగే తమిళనాడు ప్రజలకు శుభాకాంక్షలు చెప్పుకొచ్చారు.చరణ్ మాట్లాడుతూ.. "ఈ సినిమా కోసం మేమంతా దాదాపు రెండున్నరేళ్లు కష్టపడ్డాం. మా దర్శకుడు బుచ్చిబాబు ఐదారేళ్లు కష్టపడ్డారు. ఈ చిత్రం కోసం మూడు ఆటలు ఆడడమే కాదు.. అందుకు తగ్గట్టు మారడం కూడా కష్టమే. కానీ బుచ్చి స్క్రిప్ట్ డిమాండ్ అలాంటిది మరీ. ఈ సినిమా చిత్ర పరిశ్రమ గర్వపడేలా చేస్తుంది. దీనిని తెలుగు వాళ్లలాగే తమిళ ప్రజలు ఆదరించాలని కోరుకుంటున్నా" అని అన్నారు. పెద్ది చిత్రానికి ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండగా.. దివ్యేందు శర్మ, జగపతి బాబు, కన్నడ నటుడు శివరాజ్ కుమార్ కీలకపాత్రలు పోషిస్తున్నారు.

## చిన్నప్పుడే అమ్మ చనిపోయింది.. నాన్న తాగుడుకు అలవాటు.



సినీరంగుల ప్రపంచంలో ప్రతి ఒక్కరి జీవితం అంత అందంగా ఉండదు. వెండితెరపై తమ నటనతో అలరించిన తారలు రియల్ లైఫ్ లో మాత్రం ఎన్నో చీకటి రోజులను గడుపుతుంటారు. ఇటీవల పలు ఇంటర్వ్యూలో తమ చిన్ననాటి చేదు జ్ఞాపకాలను పంచుకుంటూ ఎమోషనల్ అవుతున్నారు పలువురు హీరోయిన్స్. తాజాగా ఓ నటి తన లైఫ్ గురించి చెప్తూ బావోద్వేగానికి గురైంది.సినీరంగంలో అందం, అభినయంతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న తారలు చాలా మంది ఉన్నారు. అందులో తేజస్వి మాదివాడ ఒకరు. హీరోయిన్ గా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా పలు సినిమాలలో నటించి ఇండస్ట్రీలో తనదైన ముద్ర వేసింది. సినిమాల కంటే ఎక్కువగా ఆమె రియాల్టీ షోలు, టీవీ ప్రోగ్రామ్స్, వెబ్ సిరీస్ ద్వారానే పాపులర్ అయ్యింది. ముఖ్యంగా బిగ్ బాస్ సీజన్ 2లో పాల్గొని తన ఆట తీరు, చలాకీతనంతో ఫేమ్ తెచ్చుకుంది. తెలుగులోనే కాకుండా హిందీలో పలు షోలలో పాల్గొని అక్కడ సైతం మరింత ఫేమస్ అయ్యింది. మరోవైపు సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటూ నిత్యం ఏదోక పోస్ట్ చేస్తుంటుంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె తన లైఫ్ గురించి చెబుతూ ఎమోషనల్ అయ్యింది.తేజస్వి మాట్లాడుతూ.. "నాన్న సింగరేణిలో పనిచేసేవాళలు. నాకు నాలుగేళ్లు ఉన్నప్పుడే మా నాన్నకు హైదరాబాద్ ట్రాన్ఫర్ అయ్యింది. దీంతో ఫ్యామిలీ మొత్తం ఇక్కడకు షిఫ్ట్ అయ్యాం. నాకు ఏడేళ్ల వయసులో మా అమ్మకు బ్రెస్ట్ క్యాన్సర్ వచ్చింది. కొన్నాళ్లు చికిత్స తీసుకుంది. నాకు 11 సంవత్సరాలు ఉన్నప్పుడు మా అమ్మ చనిపోయింది. అమ్మ చనిపోయాక నాన్న మందుకు అలవాటు పడ్డారు. అప్పుడు మా నాన్నను చూడాలంటే భయమేసేది. నాన్న తాగి ఎప్పుడూ తిడుతుండేవాడు. ఆయన టార్చర్ భరించలేక 18 సంవత్సరాలు రాగానే ఇంట్లో నుంచి పారిపోయాను. కొన్నాళ్లు అనాథశ్రమంలో ఉన్నాను. నాకు నేనే సోలోగా బతకడం నేర్చుకున్నాను" అని చెబుతూ ఎమోషనల్ అయ్యింది.ఎప్పుడు సరదాగా, సంతోషంగా కనిపించే తేజస్వి జీవితంలో ఇన్ని కష్టాలు ఉన్నాయని తెలిసి ఆశ్చర్యపోతున్నారు నెటిజన్స్. ఇంట్లో నుంచి పారిపోయిన తర్వాత తినడానికి తిండి లేక ఎంతో కష్టాలు పడ్డానని.. ఒక ఫ్రెండ్ ఫ్యామిలీ సపోర్ట్ ఇవ్వడంతో చిన్న చిన్న ఉద్యోగాలు చేసుకుంటూ సినీరంగంలో అవకాశాల కోసం ప్రయత్నించానని చెప్పుకొచ్చింది.



## నేను ఎన్ని సినిమాలు చేసినా ఆ మూవీ అంటే చాలా ఇష్టం

తెలుగు చిత్ర పరిశ్రమలో 'క్రియేటివ్ డైరెక్టర్' అనగానే అందరికీ గుర్తొచ్చే పేరు సుకుమార్. తన విలక్షణమైన కథనాలతో, విభిన్నమైన క్యారెక్టరైజేషన్లతో టాలీవుడ్‌లో సరికొత్త ట్రెండ్‌ను సృష్టించారు. గతంలో ఓ ఇంటర్వ్యూలో ఆయన పంచుకున్న పలు ఆసక్తికరమైన విషయాలు నెటిజన్లను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఒకప్పుడు మ్యాథ్స్ లెక్చరర్‌గా పనిచేసిన సుకుమార్, వెండితెరపై సినిమాల లెక్కలను కూడా మార్చేశారు. తన తొలి చిత్రం 'ఆర్య' తోనే ఇండస్ట్రీలో ఒక సరికొత్త ట్రెండ్‌కు శ్రీకారం చుట్టారు. అప్పటివరకు వన్-సైడ్ లవ్ అంటే కేవలం హీరో మాత్రమే ప్రేమించడం అనే కాన్సెప్ట్‌ను కాదని, "ఫీల్ మై లవ్" అంటూ తన ప్రేమను వ్యక్తపరిచే సరికొత్త సైకాలజీని చూపించారు. సినిమాలో కేవలం హింస మాత్రమే కాకుండా, కథనంలో ఉండే ఎమోషన్ ఎంతో ముఖ్యమని ఆయన నమ్ముతారు.ఈ ఇంటర్వ్యూలో సుకుమార్ సినిమా విషయాలతో పాటు తన వ్యక్తిగత ఆలోచనలను, ఫిలాసఫీని కూడా పంచుకున్నారు. మనిషి శారీరక స్థితి చాలా కీలకమైనదని ఆయన పేర్కొన్నారు. మనం తీసుకునే ఆహారం, మన ఆలోచనలు మన శరీరాన్ని పనితీరును ఎలా ప్రభావితం చేస్తాయనే విషయాన్ని సుకుమార్ వివరించారు. ముఖ్యంగా లో-ఫ్యాట్, లో-క్యాలరీ ఉండే ఆరోగ్యకరమైన ఆహార నియమాలను పాటిస్తూనే, అది రుచిగా కూడా ఉండేలా చూసుకోవడం తన లైఫ్‌స్టైల్‌లో ఒక భాగమని సరదాగా పంచుకున్నారు.'ఆర్య' నుంచి నిన్నటి 'పుష్ప' వరకు సుకుమార్ సినిమాల్లో ప్రతి పాత్రకు ఒక లోతైన మనస్తత్వం ఉంటుంది. ఒక సినిమా ఫ్లాప్ అయినా కూడా (ఉదాహరణకు జగడం సినిమా తర్వాత) పరిశ్రమలోని తోటి దర్శకులు, రాజమౌళి వంటి వారు తనకు ఎలా మద్దతుగా నిలిచారో ఆయన గుర్తుచేసుకున్నారు. ఏ సినిమా చేసినా దాని వెనుక వంద శాతం కష్టాన్ని పెట్టడమే ఒక దర్శకుడిగా తన బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. కమర్షియల్ సక్సెస్‌తో పాటు కథలో ఉండే లాజిక్, క్రియేటివిటీలను సమపాళ్లలో మిక్స్ చేయడమే సుకుమార్ ప్రత్యేకత.

## దడపుట్టించే సైకో క్రైమ్ థ్రిల్లర్ ఇది.. చూడటం మొదలు పెడితే కళ్ళు తిప్పరంతే

:




ప్రస్తుతం ఓటీటీలో సస్పెన్స్, క్రైమ్ థ్రిల్లర్ సినిమాలదే హవా. భాషతో సంబంధం లేకుండా ఈ జానర్ సినిమాలు, సిరీస్ లను చూసేస్తున్నారు ఆడియెన్స్. ప్రేక్షకుల అభిరుచికి తగ్గట్టుగానే ఓటీటీ సంస్థలు కూడా ఇంట్రెస్టింగ్ క్రైమ్ థ్రిల్లర్ సినిమాలు, వెబ్ సిరీస్ లను ఆయా భాషల్లోకి అనువాదం చేసి మరీ స్ట్రీమింగ్ కు తీసుకొస్తున్నాయి. అలా కొన్ని రోజుల క్రితం ఓటీటీలోకి వచ్చిన ఓ వెబ్ సిరీస్ టాప్ ట్రెండింగ్ లో కొనసాగుతోంది. సాధారణంగా ఇలాంటి క్రైమ్ థ్రిల్లర్ల మూవీస్, వెబ్ సిరీస్ లలో కిల్లర్ లేదా క్రిమినల్ ఎవరన్నది చివరి దాకా రివీల్ చేయరు. కానీ ఈ సిరీస్ లో మాత్రం రెండో ఎపిసోడ్ లోనే సీరియల్ కిల్లర్ ను రివీల్ చేస్తారు. అతను హత్యలు ఎలా చేస్తున్నాడో చూపిస్తారు. అయినా ఈ సిరీస్ ఆసక్తిని కోల్పోదు. ఈ సిరీస్ కథ మొత్తం ఓ సీరియల్ కిల్లర్ కేసు చుట్టూనే తిరుగుతుంది. అతి చిన్న వయస్సులో ముంబై నగరానికి డీసిపి అయిన రీటా ఫెరారియా ఈ కేసును ఒక ఛాలెంజింగ్ గా తీసుకుంటుంది. ఉన్నట్లుండి నగరంలో వరుసగా హత్యలు జరుగుతూ ఉంటాయి. ఆ హత్యలు కూడా ఒకే పంథాలో జరుగుతుంటాయి. ఓ సీరియల్ కిల్లర్ పోలీసులకు ఒక చిన్న క్లూ కూడా వదలకుండా చాలా పకడ్బందీగా ఈ మర్డర్లు చేస్తుంటాడు.

## చూపులతో కుర్రకారుకు పిచ్చెక్కిస్తోన్న టాలీవుడ్ హీరోయిన్.



తెలుగు సినీ పరిశ్రమలో తనదైన ముద్ర వేయడానికి ప్రయత్నిస్తున్న యువ నటీమణులలో యామిని భాస్కర్ ఒకరు. సాంప్రదాయబద్ధమైన పాత్రలతో పాటు, అవసరమైనప్పుడు గ్లామరస్ పాత్రలలోనూ మెప్పించగల నైపుణ్యం ఆమె సొంతం. ఇటీవల సోషల్ మీడియాలో ఆమెకు సంబంధించిన సరికొత్త ఫోటోలు తెగ వైరల్ అవుతున్నాయి. ఈ ఫోటో గ్యాలరీలలో యామిని సరికొత్త మోడరన్ దుస్తులలో, అత్యంత ఆకర్షణీయంగా కనిపిస్తూ అభిమానుల మనసులను దోచుకుంటోంది.యామిని భాస్కర్ ఆంధ్రప్రదేశ్ లోని విజయవాడలో జన్మించింది. ఆమె అసలు పేరు యామిని వెంకట్ నాగలక్ష్మి. చదువు పూర్తయిన తర్వాత మోడలింగ్ రంగంపై ఉన్న ఆసక్తితో సినీ పరిశ్రమ వైపు అడుగులు వేసింది. 2014లో జూనియర్ ఎన్టీఆర్ కథానాయకుడిగా వచ్చిన 'రభస' చిత్రం ద్వారా ఆమె వెండితెరకు పరిచయమైంది. ఆ తర్వాత ఆమె వైవిధ్యమైన కథాంశాలను ఎంచుకుంటూ ముందుకు సాగింది.యామిని భాస్కర్ ఆంధ్రప్రదేశ్ లోని విజయవాడలో జన్మించింది. ఆమె అసలు పేరు యామిని వెంకట్ నాగలక్ష్మి. చదువు పూర్తయిన తర్వాత మోడలింగ్ రంగంపై ఉన్న ఆసక్తితో సినీ పరిశ్రమ వైపు అడుగులు వేసింది. 2014లో జూనియర్ ఎన్టీఆర్ కథానాయకుడిగా వచ్చిన 'రభస' చిత్రం ద్వారా ఆమె వెండితెరకు పరిచయమైంది. ఆ తర్వాత ఆమె వైవిధ్యమైన కథాంశాలను ఎంచుకుంటూ ముందుకు సాగింది.రభస సినిమా తర్వాత యామిని నటించిన 'కీచక' (2015) చిత్రం ఆమెలోని నటనను నిరూపించుకోవడానికి మంచి అవకాశాన్ని ఇచ్చింది. ఇందులో ఆమె నటనకు విమర్శకుల నుంచి ప్రశంసలు దక్కాయి. అనంతరం 'టైటానిక్', పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన 'కాటమరాయుడు' వంటి చిత్రాలలో చిన్న పాత్రలు చేసినప్పటికీ మంచి గుర్తింపు తెచ్చుకుంది. 2017లో 'మున్నోడి' అనే సినిమా ద్వారా తమిళ పరిశ్రమలోకి కూడా అడుగుపెట్టింది.రభస సినిమా తర్వాత యామిని నటించిన 'కీచక' (2015) చిత్రం ఆమెలోని నటనను నిరూపించుకోవడానికి మంచి అవకాశాన్ని ఇచ్చింది. ఇందులో ఆమె నటనకు విమర్శకుల నుంచి ప్రశంసలు దక్కాయి. అనంతరం 'టైటానిక్', పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన 'కాటమరాయుడు' వంటి చిత్రాలలో చిన్న పాత్రలు చేసినప్పటికీ మంచి గుర్తింపు తెచ్చుకుంది. 2017లో 'మున్నోడి' అనే సినిమా ద్వారా తమిళ పరిశ్రమలోకి కూడా అడుగుపెట్టింది.


Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,

Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com